రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు)
స్థాపితం 1920
గోపాలపురం తూ గో జిల్లా
కుష్ఠు బాధ్రి మేసుపొడ
వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ - ఆయుర్వేద ఔషధములు లభించును
కేటలాగు సలహా ఉచితము.

మా బ్రాంచీలు
1. నెల్లూరు - కావుపేటి 2. విజయవాడ-గాంధి నగరము. (బాలూకా ఆఫీసు వీధిలో) 3. నిడదవోలు - 3560 కిం గ్రుపే. 4. వాలేరు - ఆర్. ఎస్. పోస్టు, 5. బదటపురం సిటి పైప్లు బోర్డు. 6. రాజమండ్రి-మెయిన్ రోడ్డు, (విజయటాకీసు ప్రక్కన) 7. ఖర్దూర్-ఖరీదా - బజారుగేటు ఎదుట.

ఆంధ్రపత్రిక

Regd No M 1118
FOUNDER DESODHARAKA K NAGESWARA RAO
సంపుటం 48 సంచిక 136

ఉత్తమ వస్త్రములకు
పెంటెజ్ మాల్
(బెల్లోనా లేకుండా)
1. తీవ్రతను త్వరగా తగ్గించును.
2. వాడినతర్వాత గుండెలో మంట, పోటు వుండదు.
3. క్రమంగా వాడినకొద్దీ జబ్బు తిరిగిరాదు
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కంపెనీ (ఆంధ్ర)
పోస్టు బాక్సు నెం: 131
విజయవాడ - 1.

మంగళవారం 15-8-1961 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 12 పుటలు 13 నయాపైసలు

క్రమశిక్షణ, నైతికవర్తన లేనిదే జాతీయ సమైక్యత అసంభవం

కుల మత భాషాది పురాతన బంధాలు త్రెంచుకుని ముందుకు

సాగాలని ఉపరాష్ట్రపతి ఉద్బోధ

భారత ప్రజకు స్వాతంత్ర్యోత్సవ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 15:

"ఒక సమానజాతీయతత్వం, జాతీయ క్రమశిక్షణ లేనంతవరకూ, జాతీయ సమైక్యత అసంభవమవుతుంది. ప్రజాజీవితంలో కొన్ని మర్యాదలు కట్టుబాట్లను పాటించాలి. పౌరులందరూ ఆత్మార్పణబుద్ధితో కృషి చేయాలి. కులమత భాషాది పురాతన బంధాలన్నింటినీ విచ్ఛేదనచేసి ప్రజాస్వామిక సురాజ్యాన్ని నిర్మించడానికి సర్వాత్మనా పాటుబడగలరని ఆశిస్తున్నాను" అని ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారత స్వాతంత్ర్య వార్షికోత్సవ సందర్భాన స్వదేశీయులకు, విదేశాలలో ఉన్న భారతీయులకు ఇచ్చిన సందేశంలో ఉద్బోధించారు.

ఉపరాష్ట్రపతి సందేశం ఇలాఉంది:

ఈ 14 వ స్వాతంత్ర్య వార్షికోత్సవ సందర్భంగా, మన స్వదేశీయులను, విదేశాలలో నివసిస్తున్న భారతజాతీయులను అభినందించ కోరుతున్నాను.

మన రాష్ట్రపతికి ఆకస్మికంగా వచ్చిన జబ్బును గురించి గడచినకొలది రోజులూ మనం చాలా ఆందోళన పడుతూ వచ్చాము. ఆయన త్వరితంగా కోలుకున్నందుకు మనకు ఒకబరువు తీరినట్లయింది. ఈ సంతోషంలో మీరంతా పాల్గొంటున్నారనే విషయంలో నా కెలాంటి సందేహమూ లేదు. అయితే ఆయన తన మామూలు స్వస్థతను పూర్తిగా కోలుకోడానికి ఇంకా కొంతకాలం పట్టవచ్చును. ఆయనకు మనమంతా శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

గత సంవత్సరంలో దేశాన్ని ఆధునికీకరించడంలో మనం గొప్ప విజయాలు సాధించాము. అయితే సాధించవలసింద ఇంకా ఎంతో ఉంది. మూడవ పంచవర్ష ప్రణాళిక ఇప్పుడే ప్రచురించడమయింది. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, గృహనిర్మాణంవంటి వేర్వేరు రంగాలలో గత 10 ఏళ్లలో మనం సాధించిన విజయాలను ఎదుర్కొన్న వైఫల్యాలను దృష్టిలో పెట్టుకుని ఇతోధిక ఉద్యోగావకాశాలూ అందరికీ పదవకాశాలూ కల్పించడం అనే మన సాంఘిక ఆర్థిక లక్ష్యాలను సిద్ధింపచేసుకోవడానికి ఏమి చర్యలు తీసుకోవాలో యీ ప్రణాళికలో నిర్దేశించడం జరిగింది.

అనేక విధాలుగా మనదేశం అభ్యుదయం చెందుతోంది. దేశంలో లక్షలాది ప్రజలు తమ పాత గూళ్లలోంచి బయటపడుతున్నారు.

అనాదలయొక్క దరిద్రులయొక్క జీవనాన్ని మెరుగుపరచాలనే తపనతీవ్ర అంతటాను వ్యక్తం అవుతోంది. దేశంలోని ప్రజలలో ఇతోధిక సామరస్య సమాధానాలకోసం ఆరాటం బయలుదేరింది. అయినా ఒక ఆశాభంగం ఒక నిస్పృహ మనను వెన్నాడుతున్నాయి. పాతకాలంనాటి భయాలూ, తృణీకార భావం, కులమత విభేదాలు మనను ఇంకా వేరుపరుస్తూనే ఉన్నాయి. జాతీయ సమైక్యత, సాంఘికన్యాయం, లౌకికతల అనగా అన్నిమతాలపట్ల సమానాదరం, శాంతియుత సామాజిక పరిణామం అనే నాలుగు సూత్రాలపై ఆధారపడివున్న మన ప్రజాస్వామిక వ్యవస్థను అవి ఇంకా భగ్నపరుస్తూనే ఉన్నాయి. ఇప్పుడు దేశంలో సాగుతున్న సామాజిక విప్లవం కొన్ని విధ్వంసక శక్తులను దేశంమీదికి పంపింది. ఇలా జరగడంలో బహుశా వింత ఏమీలేదు. నూతన వ్యవస్థ అవతరణ సందర్భంలో దేశం పడే ప్రసవవేదనవంటిది ఇది. రాజ్యాంగంలో నిర్దేశించిన ఆదేశాలను నెరవేర్చడంవల్లనే సుస్థిరత సాధ్యం

(6 వ పేజీ చూడుడు)

పోచంపాడు ప్రాజెక్టుకు త్వరలో కేంద్రం మంజూరు

ముఖ్యమంత్రి సంజీవయ్య ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 14:

పోచంపాడు, శ్రీశైలం ప్రాజక్టులకు త్వరలోనే కేంద్ర ప్రభుత్వమునుంచి మంజూరు లభించగలదనే విశ్వాసాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇవాళ ఉదయం బేగంపేటలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు. ముఖ్యమంత్రుల సమావేశము సందర్భమున ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, కేంద్ర నీటిపారుదల శాఖమంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, శ్రీ సి. యం. త్రివేదిలను కలుసుకున్నారు. ముఖ్యమంత్రితో పాటు పబ్లిక్ వర్కు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణగూడా ఇవాళ ఢిల్లీనుండి తిరిగివచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పోచంపాడు ప్రాజక్టుగూర్చి పత్రికా ప్రతినిధుల ప్రశ్నకు సమాధానము చెపుతూ ఈ ప్రాజక్టుకు శంకుస్థాపన జరుపవలసిందిగా ప్రధానమంత్రిని ఇదివరకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అడిగివున్నదని, వారు అందుకు అంగీకరించివున్నారని, కొద్దికాలములో ఈ శంకుస్థాపన వుత్సవము సంభవమని అన్నారు. పోచంపాడు ప్రాజక్టునుగూర్చి రాష్ట్రప్రభుత్వము పంపిన కొత్త నివేదిక కేంద్ర జలవిద్యుత్ మండలివారి పరిశీలనలో వున్నదని, వారి పరిశీలన ముగిశాక ప్రణాళికా సంఘమువారిచే నియమితమైన శ్రీ హాథీ అధ్యక్షులుగావున్న సాంకేతిక ప్రవీణుల సంఘమువారి పరిశీలనకు వెళ్ళగలదన్నారు. అనంతరము ప్రణాళికా సంఘమువారి పరిశీలన ముగిశాక దానికి మంజూరు రాగలదన్నారు.

శ్రీశైలం ప్రాజక్టు సంగతి ఏమి అనగా దానికి మంజూరు రాగలదనే ఆశిస్తున్నామన్నారు. అయితే పోచంపాడు ఇదివరకే గోదావరి ఉత్తర కాలవ ప్రాజక్టుగా పరిగణించబడుతోందనేమాట మరువరాదని అన్నారు. నాగార్జునసాగర్ డాము ఎత్తు పెరిగిన కొద్దీ శ్రీశైలంప్రాజక్టు పుహాదుల వ్యవహారము క్లిష్టము కాగలదని అందువల్ల దీనినిగూడా శీఘ్రముగా మంజూరు చేయాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం పదేపదే హెచ్చరిస్తూనే వున్నదన్నారు.

మరి వంశధార ప్రాజక్టు నిర్మాణము నీరడిదగ్గర శంకుస్థాపన జరిగినా ఆపమన్నామని కేంద్రమంత్రి శ్రీ హాథీ లోక్ సభలో చెప్పిన దానినిగూర్చి ఏమి చెపుతారనగా ముఖ్యమంత్రి సంజీవయ్య, శ్రీ హాథీ ఆంధ్ర ఒరిస్సా ముఖ్యమంత్రుల మధ్య ఈమధ్య జరిగిన వప్పందాన్ని గమనించివుంటే కథ పొవచ్చని అన్నారు. 105 యూకెరాలకన్న అక్కడ ఒరిస్సాకు చెందిన ప్రాంతము మునగదనీ, ఈ ప్రదేశాన్ని వచ్చేసెలలో ఆంధ్ర ఒరిస్సా ముఖ్యమంత్రులు ఇతర ఉద్యోగులు పరిశీలించనున్నారని, పని ఆగబోదనీ అన్నారు.

నాగార్జునసాగర్ కు కుడికాలవ 57 మైలు దిగువన పని జరుగకూడదని కేంద్రము ఇచ్చిన ఉత్తర్వుపై ఏమిదర్యాప్తీసుకున్నారని అడుగగా ముఖ్యమంత్రి అవార్డును ఢిల్లీలో ఆంధ్రపత్రికద్వారా చదివామని, పని ఏమీ ఆగలేదన్నమాట కూడా గమనార్హమని అన్నారు.

వంశధార, శ్రీశైలం, పోచంపాడు, నాగార్జునసాగర్ కుడికాలవ అన్నీ ఆపు చేయాలనేదే కేంద్రము ఆదేశముగావుండి వారినుంచి - నాప్తి - శబ్దమే ప్రతివిషయములో వినిపిస్తున్నందున రాష్ట్రప్రభుత్వము ఏమి చేస్తున్నదన్న మాటకు ముఖ్యమంత్రి అన్నిప్రాజక్టులు రాగలవని దీనిగూర్చి అందోళన పడరాదని అన్నారు.

ఏ ప్రాజెక్టుపనీ ఆగదు

'నాగార్జున సాగర్, వంశధార, పోచంపాడు, శ్రీశైలం- వీటిలో ఏ ప్రాజెక్టుపనీ ఆగదు. దేశంయొక్క పురోభివృద్ధిని ఎవరు అడ్డగలరు' అని పబ్లిక్ వర్క్సుమంత్రి అల్లూరి సత్యనారాయణరాజు అన్నారు.

నాగార్జునసాగర్ కుడికాలవ పనిని 57 వ మైలు తర్వాత జరిపించరాదని ఉత్తరువు చేయటంలో ఆంధ్రప్రభుత్వపు మాటకంటే మైసూరు ప్రభుత్వపు మాటకే ఎక్కువ విలువఇచ్చినట్లు కనిపిస్తోందనుకొంటే తప్పేమిటిఅనిఅడగ్గా ఇక్కడఇహూడా ప్రశ్నలు కానవస్థలేవలేనే అడిగితే ఎట్లాగని మంత్రి అన్నారు.

మైసూరువారి వాదానికీ, కేంద్ర ప్రభుత్వ ఆదేశానికీ ముడి పెట్టరాదని అంటూ, శ్రీ అల్లూరి, ఇంకా ఇట్లా చెప్పారు: "కుడికాలవమార్గం కొన్ని కారణాలవల్ల మార్చబడింది. ఆ పరిశీలన అంతా ముగిశాక పని యథాప్రకారంగా జరిగిపోతుంది. ఇప్పటికైనా పని ఆగలేదు. శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టుల విషయంలోకూడా పనులు జరుగుతూనే వున్నాయి. అభ్యంతరాలేవీ వాటికి అడ్డురావు.

సుప్రీం సంఘం నివేదిక వచ్చేవరకూ ఈ రెండు ప్రాజెక్టులకు మంజూరు లభించనందుకదా అని అడుగగా, ఆ సంఘానికీ ఈ ప్రాజెక్టులకూ సంబంధం ఏమీలేదనీ, వారి విచారణాంశాలను చూసే నాటికి ఇవి లేవని తెలియగలదనీ ముఖ్యమంత్రి అన్నారు.

పశ్చిమబెర్లిన్ ప్రజలపై బాష్పవాయువు

బెర్లిన్, ఆగస్టు 14:

అడల్ బెర్ట్రాసేలో సరిహద్దువద్ద గుమిగూడిన దాదాపు 2000 మంది పశ్చిమబెర్లిన్ వాసులపై గత రాత్రి తూర్పుబెర్లిన్ పోలీసులు బాష్పవాయుబాంబులు విసిరివేశారు.

యువకుల గుంపు ఒకటి రెచ్చగొట్టే నినాదాలు చేస్తూ సరిహద్దుకు అతి సమీపానికి చేరేసరికి తూర్పు బెర్లిన్ పోలీసులు వారిపై బెత్తాలు ప్రయోగించినట్లు పశ్చిమ బెర్లిన్ పోలీసు ప్రతినిధి ఒకరన్నారు.

"మామూలు చర్యలే"

సోవియెట్ వార్తాసంస్థ వ్యాఖ్య

మాస్కో, ఆగస్టు 14: తూర్పు జర్మనీ విధించిన నిర్బంధాలు సర్వసత్తాక ప్రతిపత్తిగల ఏరాజ్యమైనా తన సరిహద్దులపై సాధారణంగా విధించే కట్టుదిట్టాలను పోలిన కేవలం సోవియెట్ వార్తాసంస్థ "టాస్" గతిరాత్రి బెర్లిన్ నుంచి ప్రకటించింది.

పశ్చిమజర్మనీ, పశ్చిమబెర్లిన్ సైనిక శక్తుల ప్రతీకారంనుంచి తూర్పుజర్మనీ కార్మికులను రక్షించడం నిమిత్తమే ఈ చర్యలు తీసుకోబడినట్లుకూడా "టాస్" తెలియజేసింది.

అడెనోవర్ హెచ్చరిక

బాన్, ఆగస్టు 14: తూర్పు జర్మనీ, తూర్పు బెర్లిన్ సరిహద్దులను మూసివేయడంపై పశ్చిమజర్మనీ ఛాన్సలర్ డా॥ అడెనోవర్ గతిరాత్రి ఒకప్రకటనచేస్తూ మిత్రరాజ్యాలతో కలసి అవసర ప్రతీకారచర్యలు తీసుకోగలమన్నారు.

15-వ భారత స్వాతంత్ర్య మహోత్సవదినమున మా శుభాకాంక్షలు
★
అచ్చమైన నేతిమిఠాయిలు తయారుచేయుటలో ప్రత్యేకత గడించినవారు
జి. పుల్లారెడ్డి
నేతిమిఠాయి వ్యాపారము
★
కర్నూల్ ... హైదరాబాద్
ఫోన్ : 25

స్వాతంత్ర్య దినోత్సవ శుభసమయాన
మీకుమా శుభాకాంక్షలు
విజయవంతమైన
100 వరోజు
శ్రీకాంత నా.
సతీసులోచన
(ఇంద్రజిత్)
త్వరలో రాబోవు చిత్రాలు
భాస్కర్ ప్రొడక్షన్సు వారి
మోహినీరుక్మాంగద
(ఏకాదశి మహాత్మ్యం)
దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు.
హైదరాబాద్ మూవీస్ వారి-
ప్రొడక్షన్ నెం.2
డైరెక్షన్: పి.ఎస్.రావు.
ప్రకాష్ వారి
పురూరవ (జయప్రద)
దర్శకత్వం: కె.యస్.ప్రకాశరావు
ప్రీమియర్ ఫిలిమ్సు ప్రై.లి.
విజయవాడ.3.

వ్యవసాయదారులకు గొప్ప అవకాశం!
మీ వ్యవసాయమును వృద్ధిచేయండి - అధిక ఫలసాయం పొందండి
ఆంధ్రదేశమంతటా మేము సఫలీకృతమైన
సుమారు 400 పైగా
జెటార్
25 A
డీజిల్ ట్రాక్టర్లు



వ్యవసాయదారులకు గుక్కి గున్నుటలోను, దున్ను చేయుటలోను, కుప్పలు నూర్చుటలోను, బరువు లాగుటలోను, నీరు తోడుటలోను, మొదలగు అన్ని పనులకు జయప్రదముగా పనిచేయుచున్నవి.
మా అన్ని ఆఫీసులలో రెడీ స్టాకులో లభించును.
26 H.P. హైడ్రాలిక్ లిఫ్ట్ తోసహా ధర రు 8,500/-
(తెలివరి ఛార్జీలు, పన్నులు అదనం)
సర్వీసు మా ప్రత్యేకత: స్పేరుపార్టులు ఎల్లప్పుడు దొరకును.
Distributors for Andhra (Excluding East Godavari, Vizag & Chicacole Dt.)
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
ఫోన్ నెం.: 498 — గ్రాము: TRACTORS
గాంధీనగరం — విజయవాడ-3.
బ్రాంచీలు: కొత్తపేట - గుంటూరు;
రసూల్ బజారు - కర్నూలు;
ట్రంకురోడ్, గాంధీనగరం - నెల్లూరు.
NVKR'S

ఆంధ్ర సాధించిన అభివృద్ధి

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సమీక్ష

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య స్వాతంత్ర్య దినోత్సవసందర్భముగా ఒక సందేశమిస్తూ ప్రథమ ద్వితీయ ప్రణాళికలద్వారా ఇంతవరకూ రాష్ట్రం సాధించిన అభివృద్ధిని సమీక్షించారు.

ఆయన సందేశంలో ఇలా ఉంది 'ఒకజాతి చరిత్రలో పదునాలుగు సంవత్సరాలు ఏమంత ఎక్కువ కాలము గాదు. అందులో భారతావని వంటి అతి పురాతన చరిత్రగల దేశములో శతాబ్దాల సహితము లెక్కించదగినవిగా కనిపించవు. అయితే మనదేశములో గత 14 సంవత్సరాలలో వచ్చిన మార్పు అత్యంత ప్రాముఖ్యత గలిగింది. గల అనేక శతాబ్దాల చరిత్రకంటే కూడా ఈ 14 సంవత్సరాలలో కలిగిన పరివర్తన ప్రముఖ్యమైనదిగా కనిపిస్తుంది.

'మన రాష్ట్రములో ప్రణాళికాబద్ధమైన కృషి అనుకున్నదాన్ని మించి విజయము పొందింది. విభిన్న అభివృద్ధి పథకాల అమలులో ప్రజాసహకారము ప్రదర్శించిన శ్రద్ధాసక్తులే దీనికి కారణం. రెండవ ప్రణాళికకు మనము రు. 175.74 కోట్లు ఖర్చుపెట్టడానికి మొదటలో నిశ్చయించుకున్నప్పటికీ, 183 కోట్లు ఖర్చుపెట్టగలిగాము. అంటే ఈ విషయంలో మనము నూటికి 104 వంతుల విజయము సాధించామన్నమాట. ముఖ్యముగా రెండంగాణా ప్రాంతములలో ప్రణాళిక విజయం త్వరత్వరగా ఎదుగుతూ పోయింది

'ప్రణాళిక ఈ మొదటి సంవత్సరంలో ఈ ప్రదేశములో దాదాపు అయిదు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడంగా ఆఖరు సంవత్సరములో 17 కోట్లు ఖర్చుపెట్టాము. మూడవ ప్రణాళిక కాలములో కూడా మనరాష్ట్రములోని వివిధ ప్రాంతాలలో ఇదే విధముగా పురోగతి కొనసాగగలదనీ ప్రజాసహకారము ముఖ్యముగా గ్రామీణులు ఇతోధిక వుత్సాహంతో ఈ కృషికి చేయూతనిస్తారని నా నమ్మకము.

'పంచాయతీ రాజ్యస్థాపనలో మన రాష్ట్రము నెలుసుబాట చూపుతున్నది. సమిష్టి కృషినిచూసి వారి దీక్షాపరాయణతకు జోహార్లు అర్పించారు చాలా మంది. ఈ సంస్కరణ ప్రవేశపెట్టిన తరువాత గ్రామీణ ప్రజల వైఖరిలో మార్పువచ్చింది.

స్వాతంత్ర్యోదయం మన దేశమును పురోగమనమునకు పురికొల్పినది. స్వల్పకాలమునందే పొందబడిన అభివృద్ధి పాలనందు మనకార్యములను నెరవేర్చ ప్రోత్సహించినది. ఈ ముఖ్య సందర్భమునందు దేశానికి మా మనః పూర్వక గౌరవనీయ క్షేమతత్వమును సమర్పించుచూ మనపైన దీక్షను వృద్ధిపరచే కార్యమునందు మేము మరింతమగ్నులమైయుండ వలెను.
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి-57
భారతదేశమందు ఇట్టి చరిత్రమల్లో గొప్ప జాతీయ సంస్థ
GT 33 TELUGU Greens' Advtg.

ఉబ్బసమునకు సాటిలేని మందులు కనిపెట్టి అసమాన ఖ్యాతి గడించిన పుణ్యదంపతులు

శ్రీ చన్నా వీర్రాజు (SE.)
కల్పతరు ఫార్మసీ వ్యవస్థాపకులు

శ్రీ చన్నా వీర్రాజుగారి సతీమణి
శ్రీమతి చన్నా శేషారత్నం

యస్. సుందరరావు, టీచరు నవుడూరు, పి॥ గో॥ 2-8-61 తేదీని యిలా వ్రాయుచున్నారు. "Really your medicine is AMRUTAM for Asthma patients. Now I am alright. No indigestion and other complications. Now I am eating and sleeping calmly.

తా :—"మీ మందు ఉబ్బస రోగులకు అమృతము. ఇప్పుడు బాధలు ఏమియు లేవు. సుఖముగా తిని, హాయిగా నిద్ర పోవుచున్నాను.

కొచ్చిన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, శ్రీ వి. బి. వైద్యనాథ అయ్యర్ (రిటైర్డు) 29-4-57 వ తేదీని యిలా వ్రాయుచున్నారు : ఊపిరి ఆడని సమయంలో మీ మందులు అద్భుతశక్తితో పని చేసినవి. మీరు యిహపర సాధనమైన యీ పవిత్ర ఉద్యమము సాగించుటకు చిరకాలము జీవించుగాక."

ఉబ్బసము ఎన్నాళ్లనుండి ఉన్ననూ, ఏస్థితిలో ఉన్ననూ, ఎన్నో ఇంజెక్షనులు, మందులు వాడి నిరాశ చెందినవారు సహితము, మా మందులువాడి అమితఆనందసుఖములను పొందుచున్న మా శ్రేయోభిమానులను సర్వశక్తి సంపన్నులైన భగవానుడు ఆయురారోగ్య ఐశ్వర్యముల నిచ్చి రక్షించుగాక.

కల్పతరు ఫార్మసీ, (Regd) పప్పులవీధి, రాజమండ్రి. —SWASTIK

కొత్తగూడెం ఫర్టిలైజర్ ప్రాజెక్టు

భారతదేశములోని మనము మన ఆహార సమస్యను యింకా పరిష్కరింప వలసియున్నది. నేటి మనదేశ జనాభా 4,380 లక్షలు. ఈ సంఖ్య యేటేటా 45 లక్షల వంతున పెరిగిపోతుంది.

ఆహార ధాన్యములలో స్వయం సమృద్ధిపొందుటయే తృతీయ పంచవర్ష ప్రణాళిక ధ్యేయము. ప్రస్తుతము అంచనావేయబడిన 760 లక్షల టన్నుల ఆహారధాన్యముల పంటను 1000 లక్షల టన్నులకు పెంచుటయే యీ ప్రణాళికయొక్క ప్రధాన లక్ష్యము. ఇట్లు పంటను పెంచవలెనంటే ప్రతి యెకరాలోని పంటను పెంచవలసియున్నది — ముఖ్యముగా వరిపంటను సుమారు 27.5 శాతము పెంచవలెను. యెఱువుల వాడకము వలననే యిది సాధ్యముగాగలదు.

ది ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్, తమ నిరంతర దేశ సేవానిరతికి చిహ్నముగా ఆంధ్రప్రదేశమందలి కొత్తగూడెంలో ఫర్టిలైజర్ యంత్రాగారమును నిపుణుల సహకారముతో నిర్మింపనున్నారు. ఇందు సాలుకు 80,000 టన్నుల నైట్రోజన్ యూరియాగా తయారగునని అంచనా.

ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్

వెంకటరాయపురం, తణుకు,
ఆంధ్రప్రదేశ్.

భారతదేశ భాగ్యవిధాతలారా!!
రైతుసోదరులారా!!

అధిక పంటలు పొందుటకు

బ్రాండు
రసాయనిక
మిశ్రమ ఎరువులు
ఉపయోగించండి

అన్ని భూములకు, అన్నిపంటలకు ఉపయోగించండి
అధిక ఫలసాయం పొందండి

——: అన్ని వివరములకు :——

వి. జి. లక్ష్మయ్య శెట్టి & సన్సు,

"ఫర్టిలైజర్ డిపార్టుమెంటు"
P. B. నెం : 28 ఆదోని (ఆంధ్రప్రదేశ్)

ఆంధ్రప్రదేశ్ అంతటా డిస్ట్రిబ్యూటర్లు కావలెను

NVKR'5

మా హృదయపూర్వక స్వాతంత్ర్యదిన శుభాకాంక్షలు!

సార్థకముగా
తక్కువ ఖర్చులో
సులభమైన మార్గములో
పంటల చీడలను, రోగములను అదుపులో వుంచుటకు

MICO

పెస్టిసైడ్స్ & ఫంగిసైడ్స్ వాడండి

ఇవి
డి.డి.టి., బి. హెచ్. సి., లిన్‌డేన్, ఎన్‌డ్రిన్, కోర్ డేన్, హెప్టాక్లోర్, మాలథీన్, థిఫియాన్, కాపర్ కాంపౌండ్స్ & సల్ఫర్ తయారుచేయు పద్ధతిపైన తయారైనవి.

—: వివరములకు :—

ది మైసూర్ ఇన్‌సెక్టిసైడ్స్ కంపెనీ,

31-ఎ, నార్త్ బీచ్ రోడ్, మద్రాసు-1.

Chari

నాణ్యతకు, నమ్మకానికి నిదర్శనం—
కమగు వెలుగుకు
జీప్ టార్చిని
ఎన్నుకోండి



అన్ని వేళలందు, ఎట్టి అత్యవసర సమయములందుగాని, మీకు ఒక నమ్మకైన టార్చి లైటు అవసరము, స్విచ్చి వేసిన వెంటనే నిరాటంకమగు వెంగు నిచ్చు జీప్ టార్చి మీవద్ద ఉండాలి,

వీటినుంచి ఎన్నుకొనండి:

స్టీమ్‌లైన్డ్ జీప్ 555 :- పేటెంటైన యిత్తడితో తయారై క్రోమియమ్ కోటింగ్ కంది, అచ్చితముగావ, స్విచ్చిపడి, లైటును పట్టివుంచే మెకానిజం కలిగి, ప్రమ్మటమగు పోకను నిచ్చును.

ధృఢమైన జీప్ 888:- దూర ప్రసారానికి పెద్ద పోకసింగ్‌కం, యిత్తడితో తయారయి, క్రోమియమ్ ప్లేట్ గలిగివున్నది. 2, 3, లేక 5, సెల్సు బ్యాటరీలలో లభించును.

తయారీ లోపములు లేకుండా గ్యారంటీగా నుండునది జీప్ టార్చి – ఎల్లప్పుడు యీ దిగువ వారిచే తయారు చేయబడిన టార్చిలనే కొనండి :-

గ్రేట్ యాస్ట్రన్
ఎలక్ట్రోప్లేటర్స్ లి.,
28, సౌత్ రోడ్, అలహాబాద్-1

SHERVANI ENTERPRISE

mas. GE. 2481 TEL

మెసర్సు. ఈస్ట్రన్ ఏజెన్సీస్, 49, బందర్ వీధి, మద్రాసు-1.

ప్రకటన

మా సాక్టిసిస్టుల సెంటర్లలోనున్న డీలర్లకు మా "టవర్ బ్రాండు" మైదా ప్రత్యేక ధరలు యిందుకంట ప్రకటించుటకు మిక్కిలి సంతసించుచున్నాము. ఈ లాభమును పొందగోరు డీలర్లందరు వెంటనే ఆయా సాక్టిసులను కలుసుకొని ఒక్కొక్క దఫా 75 (డెభ్భై అయిదు బస్తాల) వంతున తీసుకు గల ఆహార ధాన్యముల సేల్సుటాక్సు లైసెన్సు దాఖలుపరచి పొందగోరదగినవి.

మా వివిధ సాక్టిసు సెంటర్లలో గల సాక్టిసుల గోడవునులవద్ద గల మా "టవర్ బ్రాండ్" మైదా డీలర్ పేల మరియు వాడుకదారు వెలలున్నూ, మా "డైమండ్ బ్రాండు" సెమోలినా (సోజి) వాడుకదారు వెలలున్నూ యీ క్రింది ప్రకారం వుండగలవు.

వరుస నెం.	స్టాకిస్టు పేరు & అడ్రస్సు	65 కేజీల బస్తాఖరీదు. గ్రాసు అమ్మకం పన్ను అదనం		
		కనీసపు 75 బస్తాలకు డీలర్లు మైదా ఖరీదు	ఉపయోగదారులఖరీదు	
			మైదా	సోజి
		రూ. నపై.	రూ. నపై.	రూ. నపై
1.	మెసర్సు. యునైటెడ్ ట్రేడర్సు కర్నూలు	34-00	34-75	39-25
2.	,, బి.వి. సెంకటేశంచెట్టి & సన్సు చిత్తూరు	33-50	34-25	38-75
3.	,, ఎ. ఆర్. నాగమాణిక్యం & కో కొయంబత్తూరు.	33-75	34-50	39-00
4.	,, బి.ఎం.జి. బాలసుబ్రహ్మణ్యం చెట్టి & కో; సేలం	34-00	34-75	39-25
5.	,, ఆర్. రామానుజనాయుడు & సన్సు, తంజావూరు.	34-00	34-75	39-25
6.	,, ఎం.ఎ. నాహాబ్ & కో మయూరం.	34-00	34-75	39-25
7.	,, డి. శ్రీనివాస అయ్యంగార్ చిదంబరం.	34-00	34-75	39-25
8.	,, లీలారామేశ్వరారావు(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మధుర.	34-00	34-75	39-25
9.	,, లీలారామేశ్వరారావు(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, కోయిలకోడ	34-00	34-75	39-25
10.	,, భారతి & కో, వేలూరు.	33-50	34-25	38-75
11.	,, జి. ఆర్. శ్రీరాములుచెట్టి నెల్లూరు.	33-50	34-25	38-75
12.	,, శ్రీ మనోరంజనిస్టోర్సు, బళ్లారి	34-00	34-75	39-25
13.	,, హెచ్. ఎం. అబ్దుల్ రహమాన్ సాహెబ్ & కో మైసూరు.	34-00	34-75	39-25
14.	,, టి. వి. ఆర్. రామలింగంపిళ్లై & సన్సు, తిరువారూర్	34-00	34-75	39-25
15.	,, ఎం.ఎ. నాహాబ్ & కో, కుంభకోణం.	34-00	34-75	39-25

మేము యీ క్రింది సెంటర్లలో స్టాకిస్టులను నియమించవలసియున్నాము కొట్టి సాకిస్టులుగా పనిచేయగోరువారు వెంటనే పూర్తి వివరములకు వ్రాయగోరదగినది.

ఆదోని, అనకాపల్లి, బెజవాడ, కొచ్చిన్, కన్నూరు, ధారాపురం, ధార్వార్, దిండిగల్లు, గడగ్, గుంటకల్లు, గుంటూరు, హుబ్లి, హైదరాబాద్, కరూరు, కాకెడి, కొకినాడ, కొట్టాయం, మంగళూరు, నాగపట్నం, పొల్లాచ్చి, పుదుక్కోట్టై, పలని, పాండిచ్చేరి, క్విలన్, రామనాథపురం, రాయచూరు, శివకాశి, తిరుచిరాపల్లి, తిరునల్వేలి, తూతికోరిన్, తిరుపతి, విజయవగరం,

ది సౌత్ ఇండియా ఫ్లోర్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్,
1/2, రాయపురం బీచ్ రోడ్, పి. బి. నెం. 1801, మద్రాసు-1.
తంతి: 'Punam' Madras. — ఫోన్ : 31257, PABX 4 Lines

మీరు చదవాలి

జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:- రూ. 3-50
యువతి :- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు..... రూ. 3-50.
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు..... రూ. 3-50.
పోస్టు ఖర్చులుచిరం. క్రింది విడ్రస్సుకు వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా మీఇంటికి పంపబడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు
హృదయపూర్వకమైన స్వాతంత్ర్యదిన అభినందనలు

నాదెళ్ల సంపత్తు శెట్టి & సన్

(సిమరకులములు, నాణ్యమైన బంగారు నగల వర్తకులు)
(ఏయిర్ కండిషన్డ్)
177, నేతాజీ సుభాష్ బోస్ రోడ్, మద్రాసు-1.
ఫోన : 2002 Grams: "NATHELLA"

చరిత్రాత్మకమైన ఈ రోజున

మహావీరులకు వందనం
మహాత్ములకు వందనం
అమూల్యమైన భారతీయ
సత్సంప్రదాయానికి ప్రతినిధులైన
చేనేత పనివారలకు వందనం
జీవితానికి వెలుగునిచ్చే
అందమైన ఆకర్షణీయమైన చేనేత వస్త్రాలను ఎన్నుకోండి
ఇప్పుడూ ఎప్పుడూ అందానికి మారుపేరు

చేనేత వస్త్రాలు

ఆల్ ఇండియా హాండ్‌లూమ్ బోర్డు

DA 61/290

$4\frac{1}{4}$ పర్ సెంట్

రాష్ట్రప్రభుత్వముల ఋణములు 1972

రాష్ట్రము పేరు	మొత్తం	నూటికి జారీ విలువ
1. ఆంధ్రప్రదేశ్	రు. 10 కోట్లు	రు. 99·75
2 బీహార్	రు. 3 కోట్లు	రు 99·50
3 గుజరాత్	రు. 6 కోట్లు	రు. 100 00
4. కేరళ	రు. 4 కోట్లు	రు 99·50
5. మధ్యప్రదేశ్	రు. 5 కోట్లు	రు 99·50
6. మద్రాసు	రు 10 కోట్లు	రు 99·75
7. మహారాష్ట్ర	రు 10 కోట్లు	రు 100·00
8. మైసూరు	రు. 7 కోట్లు	రు 99 75
9. ఒరిస్సా	రు. 5 కోట్లు	రు. 99 50
10. పంజాబ్	రు. 3 కోట్లు	రు. 99 50
11. రాజస్థాన్	రు 4 కోట్లు	రు 99 50
12. ఉత్తర ప్రదేశ్	రు 6 కోట్లు	రు. 99·75
13. వెస్ట్ బెంగాల్	రు. 7 కోట్లు	రు. 99·75

ప్రకటించిన మొత్తమునకంటే పది పర్సెంటువరకు అదనముగా వసూలుఅయిన చందాలు నిల్వవుంచుకొనుటకు రాష్ట్రప్రభుత్వము లన్నియు రిజర్వుచేసికొని యున్నవి.

పై ఋణములన్నియు 1972 సెప్టెంబరు 24 వ తేదీన పూర్తి మొత్తముల క్రింద చెల్లించబడును.

ఈ ఋణములకు చందాలు తీసికొనుట 1961 సెప్టెంబరు 4 వ తేదీన ప్రారంభమై 1961 సెప్టెంబరు 3 వ తేదీనగాని లేక ఒక్కొక్క ఋణమునకు ఇంచుమించుగా చందాలు వసూలైన వెంటనే నోటీసుతో నిమిత్తంలేకుండా ముందుగానే ముగింపబడును. పై ఋణములన్నియు 1961 సెప్టెంబరు 4 వ తేదీనుండి వడ్డీ పొందగలవు.

చందాను రొక్కముగానైనా/చెక్కుగాగాని పై ఋణములన్నింటికి చెల్లింపవచ్చును.

1961, 3% తాపీ ఇరిగేషన్ డెవలప్‌మెంటు సెక్యూరిటీలున్ను మరియు 1956-61, $3\frac{1}{2}$% కొచ్చిన్ ఋణమున్ను మహారాష్ట్ర, కేరళ ప్రభుత్వముల కొత్తఋణములకు సమానస్థాయిలో వరుసక్రమమున అంగీకరింపబడును. మైసూరు ప్రభుత్వము 1956-61, 3% ఋణముయొక్క సెక్యూరిటీలున్ను, 1961, $2\frac{3}{4}$% మద్రాసుప్రభుత్వ ఋణము సెక్యూరిటీలు, 1961, $2\frac{3}{4}$% ఉత్తరప్రదేశ్ సెక్యూరిటీలున్ను ఆయా రాష్ట్రఋణములకు సమానవిలువకు మార్పు చేసికొనవచ్చును.

ఈ ఋణములకు మార్పుచేయుటకై దాఖలుచేయు సెక్యూరిటీలకు వడ్డీ యీ క్రిందివిధముగా చెల్లించబడును :

ఋణము పేరు	సాలుకు చెల్లించే వడ్డీ రేటు
(1) 3% తాపీ ఇరిగేషను డెవలప్‌మెంటు ఋణము 1961	1961 ఏప్రిల్ 30-వ తేదీతో చేరి అంతవరకు 3% వంతున 1961 మే 1-వ తేదీనుండి 1961 సెప్టెంబరు 3-వ తేదీతో చేరి అంతవరకు $4\frac{1}{4}$% వంతున.
(2) $3\frac{1}{2}$% కొచ్చిన్ ఋణము 1956-61	1961 మే 31-వ తేదీతో చేరి అంతవరకు $3\frac{1}{2}$% వంతున 1961 జూన్ 1-వ తేదీనుండి 1961 సెప్టెంబరు 3-వ తేదీతో చేరి అంతవరకు $4\frac{1}{4}$% వంతున.
(3) మైసూరు గవర్నమెంటు 3% ఋణము 1956-61	1961 ఏప్రిల్ 19-వ తేదీతో చేరి అంతవరకు 3% వంతున 1961 ఏప్రిల్ 20-వ తేదీనుండి 1961 సెప్టెంబరు 3-వ తేదీతో చేరి అంతవరకు $4\frac{1}{4}$% వంతున.
(4) మద్రాసు గవర్నమెంటు $2\frac{3}{4}$% ఋణము 1961	1961 ఆగస్టు 31-వ తేదీతో చేరి అంతవరకు $2\frac{3}{4}$% వంతున, 1961 సెప్టెంబరు 1-వ తేదీనుండి 1961 సెప్టెంబరు 3-వ తేదీతో చేరి అంతవరకు $4\frac{1}{4}$% వంతున.
(5) ఉత్తరప్రదేశ్ $2\frac{3}{4}$% ఋణము 1961	

పై ఋణములన్నింటికి దరఖాస్తులు, బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, న్యూఢిల్లీలయందలి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలో అందుకొనబడును.

క్రింద వివరించిన ప్రకారము ఆయా రాష్ట్రములలోకూడా దరఖాస్తులు అంగీకరింపబడును.

(1) మహారాష్ట్ర ఋణము విషయములో నాగపూరునందలి రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసులోను, (2) ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాసు, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ ఋణముల విషయములో ఆయా రాష్ట్రములలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను, ట్రెజరీలలోను, సబ్ ట్రెజరీలలోను, (3) పశ్చిమబెంగాల్ ఋణముల విషయములో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను, (4) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ఋణముల విషయములో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలలోను, ట్రెజరీ పే ఆఫీసులలోను, (5) మైసూరు ఋణముల విషయమై, (బెంగుళూరు, మంగుళూరు, గుల్బర్గాలో తప్ప) యితర చోట్లగల బ్యాంక్ ఆఫ్ మైసూరు లిమిటెడ్ బ్రాంచీలలోను, స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోను, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లోను, మైసూరు గవర్నమెంటు తాలూకా ట్రెజరీలలోను (6) గుజరాత్ ఋణము విషయములో భావనగర్‌లోని స్టేట్ బ్యాంకు ఆఫ్ సౌరాష్ట్ర మరియు గుజరాత్ స్టేటులోని పైబ్యాంకు బ్రాంచీలు దరఖాస్తులను జమచేసి, సమీపమందలి రిసీవింగ్ ఆఫీసుల్లో అందజేయును.

నోటిఫికేషన్ కాపీలు, దరఖాస్తుఫారములు పైరిసీవింగ్ ఆఫీసులలో దేనినుండియైనా పొందవచ్చును.

పై ఋణములకు కోరినదానికంటె అదనముగా చందాలు వచ్చినయెడల, బెంగుళూరు, బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, మద్రాసునందలి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులో దరఖాస్తులు దాఖలు చేసికొన్న వారికి పూర్తిగా చెల్లింపబడని యితర రాష్ట్ర ఋణములకు తమ రొఖ్ఖ రిఫండులు మార్పుచేయుటకు వసతి కలిగింపబడును. అట్లు చేయుటకు ముందు వారు పై రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులలో లభింపగల ప్రత్యేక ఆవును ఫారముల కాపీలకు దరఖాస్తుచేసి తీసికొని, భర్తీ చేసి యివ్వవలెను.

స్వాతంత్ర్యోత్సవ ఆనంద శుభసమయమున
మా కాతాదార్లకు, శ్రేయోభిలాషులకు
శుభాకాంక్షలు.

గ్రాము: CYCLES ఫోన్ 642

శ్రీ రాధాకృష్ణ సైకిల్ షాపు

పోస్టు బాక్సు నెం 118

సామారంగంచౌకు — విజయవాడ - 1.

—NVKR'S

15 స్వాతంత్ర్య దిన
ఆగస్టు శుభాకాంక్షలు

నేటి
అందమైన బైసికిల్

అట్లాస్

ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సోనేపట్ (ఢిల్లీ సమీపం)

ఈ పవిత్ర దినమున మా శుభాకాంక్షలు, శుభాభినందనలు అందజేయుచున్నాము
వెంటనే డెలివరీ చేయబడును
ప్రస్తుతం మార్కెటింగ్ క్రమంగా సాగిపోతున్నందువలన మేము ఇప్పుడు వెంటనే మీకు సరకు డెలివరీ చేయగల [illegible] జరుగుచుండిన అవస్థలకు చాలా చింతిస్తున్నాము



వర్షములు
వీనిని
చెరుపలేవు!
స్వస్తిక్
ఉక్కు రోలింగు
షట్టర్లు

తయారుచేయుచు [illegible] అన్ని రకములైన ఉక్కు రోలింగు షట్టర్లు, నిలువు రోలింగు షట్టర్లు, గాలి పోయే వెంటిలేట్ రోలింగు గ్రిల్సు, గీర్ & ఎలెక్ట్రిసిటీతో పనిచేసే రోలింగు షట్టర్లు, కొలాప్సిబుల్ గేట్లు, కొత్త నమూనా షట్టర్ గేట్లు వగైరాలు.
2½" ఉక్కు లేతలు [illegible] తయారుచేయుటలో [illegible]

SWASTIK ROLLING SHUTTERS
& ENGINEERING WORKS
Opp. C. Rly. Parel Station, Bombay-12.
Phones: 62041, Res.: 61821 Grams: "SWASTIKROL"

మద్రాసు, మైసూరు రాష్ట్రములకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు. ఓజయ ట్రెడింగ్ కంపెనీ, 44, శంభుదాస్ వీధి, మద్రాసు-1. తంతి: "Rolshutter". బ్రాంచి: 306, సుబేదార్ చత్రం రోడ్, బెంగుళూరు-9. తంతి: "Supersteel"

4¼ శాతం
ఆంధ్రప్రదేశ్
రాష్ట్రఅభివృద్ధి ఋణం 1972
అమ్మకం వెల: రూ. 99·75 శాతం
1961 సెప్టెంబరు 4వ తేదీన ప్రారంభం

సుమారుగా రు. 10 కోట్లు వసూలు అయిన వెంటనే ప్రకటన చేయకుండానే ఋణ సేకరణ నిలిపివేయబడుతుంది. ఎట్టి పరిస్థితులలోనూ 1961 సెప్టెంబరు 9 వ తేదీన పని వేళల తరువాత ఋణం స్వీకరించబడదు.

బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరులలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలలోగానీ, ఆంధ్రప్రదేశ్ లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాదు శాఖలలోగానీ, ట్రెజరీ పే ఆఫీసులలోగానీ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలోగానీ, ఆంధ్రప్రదేశ్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖగానీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ శాఖగానీ, ట్రెజరీ పే ఆఫీసు గాని లేని చోట్లలో ప్రభుత్వ ట్రెజరీలోగానీ, సబ్ ట్రెజరీలోగాని దరఖాస్తులు స్వీకరింపబడుతాయి.

పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ లోని పైన పేర్కొన్న బ్యాంకు కార్యాలయాలలోగానీ లేదా వాటి శాఖలలోగానీ లేదా ఏదైనా ట్రెజరీలోగానీ, సబ్ ట్రెజరీలోగాని తెలుసుకొనవచ్చును.



స్వాతంత్ర్యోత్సవ శుభాకాంక్షలు

మా వద్ద
అన్నివిధములైన సినిమా, స్టేజి మేకప్పుకు కావలసిన పరికరములు, కాస్మెటిక్సు, నైలాన్ విగ్గులు, వేషధారణకు అవసరమైన ఆభరణములు, కుట్టుపని సామగ్రి, జరి లేసులు మొదలగు నవనాగరిక వస్తువులు సరసమైన ధరల్లో లభించును.

KRISHCO Shopping

క్రిష్కో షాపింగ్,
331-333, రాచప్పశెట్టి వీధి,
మద్రాసు-3.
ఫోన్ నెంబరు: 55960.

1961 ఆగస్టు 15 వ తేది
చిరస్మరణీయమైన మన యీ స్వాతంత్ర్య దినమున మేము మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక శుభాభినందనల నందజేయుచున్నాము.

HELPS A Good HARVEST
'ఎస్ఎఫ్' పంపులను అమర్చుకొని మీఫలసాయమును అధికపరుచుకోండి.



Phone: 2935
Grams: "FOUNDRY"

OUR PUMPS ARE FITTED WITH SUPERIOR BALL BEARINGS.

సుబ్బయ్య పాండ్ర
పామునాయకన్‌పాళెం కాయంబత్తూరు

అందరి మన్ననలను పొందినవి

TRAYONS

"ట్రియాన్స్" రేయాన్ నూలుతో చేయబడిన వస్త్రములు అందరు యిష్టపడెదరు. "ట్రియాన్స్" రేయాన్ నూళ్లు, శాస్త్రీయ పద్ధతిన ఇండియాలో యీ విధముగా తీయు వానిలోకెల్ల మొదటివి. ధర సరసము. ఎక్కువ మన్నిక - ఆకర్షణీయమైన దుస్తులకు తగినవి.

ట్రియాన్స్ రేయాన్ నూళ్లు 100, 120, 150, 300 నెంబర్లలో తయారగుచున్నవి.



పాకీస్తులు:
రెయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్
నెం. 61, శంభుదాస్ వీధి, మద్రాసు-1
ఫోన్ నెంబరు: 21641 తంతి: 'CELYARN'

బ్రాంచీలు:
ఫోన్: 253 తంతి: 'CELYARN' 58/416, మెయిన్‌రోడ్, సివ్వాసిటి, పెరంబూరు.
ఫోన్: 598 తంతి: 'CELYARN' 114/A, ఆర్ట్ మాన్ వీధి, మదురై.
ఫోన్: 3441 తంతి: 'RAYONS' [illegible]

స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాలు

మద్రాస్, ఆగస్టు 14: ఏటా వలెనే ఈ సంవత్సరం కూడా స్వాతంత్ర్య దినోత్సవము రిప్పన్ భవనములోనూ, కార్పొరేషన్ పాఠశాలలోనూ జరుగుతాయి. రేపు 15 వ తేదీ ఉదయం 8-30 లకు ప్రతి డివిజన్‌లోను కేంద్రముగా వున్న పాఠశాలలో బడిపిల్లలు సమావేశమై జాతీయ పతాకమును ఎగుర వేస్తారు. 10 గంటలకు రిప్పన్ భవనాల్లో జాతీయ పతాకావిష్కరణ జరుగుతుంది. మేయర్, డిప్యూటీ మేయరు, పార్టీ నాయకులు, కమిషనర్ మాట్లాడుతారు.

* * *

తెలుగు మహాజన సమాజము: 41 అక్బర్ సాహెబ్ వీధి, తిరువళిక్కేణి లోని తెలుగు మహాజన సమాజములో కాస్త్ర పరిశోధన వైజ్ఞానిక వ్యవహారాల మంత్రిత్వం తాలూకు ప్రాంతీయ ఉద్యోగి శ్రీ వి. ఆర్. రెడ్డి ఉ. 8 లకు సమాజం ఆవరణలో పతాకమును ఆవిష్కరిస్తారు. సా. 5-30 లకు 147 బిగ్ స్ట్రీటులోని శ్రీ పిల్లియార్ మండపంలో హరికథా పితామహ శ్రీ ఆకెళ్ల అప్పారావుగారిచే 'శ్రీ వాసుదేవ భక్తి' కథా కాలక్షేపము జరుగుతుంది.

* * *

మద్రాస్‌లోని బిషప్ గార్డన్స్‌లోని జీవిత భీమా కార్పొరేషన్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఉదయం 8 గంటలకు ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. ఎస్. గిరి స్వాతంత్ర్య దినోత్సవమునాడు పతాకోత్సవం చేస్తారు.

* * *

స్వతంత్ర నగర్ కమ్యూనిటీ సెంటర్‌లో ఉ. 9.30 లకు శ్రీ కె. పెరుమాళ్ ఉడయార్ పతాకోత్సవం చేస్తారు. శ్రీ శ్రీ రంగరాజన్ (కేంద్రం అధ్యక్షుడు) అధ్యక్షత వహిస్తారు.

* * *

మైలాపూర్ లోని ఆంధ్రమహిళాసభలో ఉదయం 8-30 లకు పతాకోత్సవం జరుగుతుంది.

* * *

బాల భారత్ సంఘం (అప్పారావు గార్డెన్స్, మద్రాస్-7) లో ఉదయం 7 గంటలకు జండా వందనము, సా 4 లకు సభ, ఆటలు పాటలు జరుగుతాయి. శ్రీ ఎస్. నూర్యనారాయణ బాబు అధ్యక్షత వహిస్తారు.

దక్షిణ భారత్ వాణిజ్య మండలి కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవము సందర్భమున ఉ. 9-30 లకు అల్పాహారవిందు జరుగుతుంది. అధ్యక్షుడు పతాకము ఎగుర వేస్తారు.

* * *

రాంపనగర్, కళాసమాజము: మద్రాస్-5 తిరువున స్వాతంత్ర్య దినోత్సవము సందర్భమున ఉదయం 6 గంటలకు శ్రీ వి. ఆర్. కన్నయ్య జాతీయపతాకము ఎగుర వేస్తారు. రామనగర్ పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ మందా రామయ్య ఉపన్యసిస్తారు. ఉపాధ్యాయులు మిఠాయి పంచిపెడతారు.

* * *

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భమున సౌకార్ పేట మండల కాంగ్రెసు సంఘం యాజమాన్యమున రేపుఉదయం 6 గంటలకు శ్రీ రతన్‌లాల్ దహీమా నాయకత్వమున ఊరేగింపు జరుగుతుంది. ఉ. 8 గంటలకు 18. ఆదియప్ప నాయకన్ వీధిలో డాక్టరు కె. వి. స్వామి జాతీయ పతాకమును ఆవిష్కరిస్తారు. శ్రీ టి ఎస్. శ్రీపాల్ అధ్యక్షత వహిస్తారు. శ్రీయుతులు ఎ. యం. వెంకోబరావు, ఎస్. బాలసుందరం ఉపన్యసిస్తారు. శ్రీ బి. ఎస్. శర్మ మిఠాయి పంచిపెడతారు. పేదలకు అన్నదానము జరుగుతుంది.

స్వాతంత్ర్య దిన అభినందనలు!
అందమునకు, వర్చస్సునకు
రవి టాయ్‌లెట్స్ వారి
రవి గ్లిజరిన్ సోపును
వాడండి

వ్యాపారులకు: వర్తకులకు:
సోల్ ఏజెంట్లు:
ది న్యూ సార్ & కో, మద్రాసు-21

అడ్వాన్సు పొందండి
రు 300, 600 లేక 1200 అను దినమునకు 50 న.పై., రు. 1 లేక రు. రెండు నందున రెండుయేండ్లు చెల్లించే పద్ధతిన పొందండి.
Sujata Private Ltd,
(A-2) Qutab Road, Delhi.

గడియారం పట్టాలు
అన్నిరకములైన ఉక్కు, రోలింగోలు ఫ్లాట్ ఫ్లేక్స్, రౌండ్ ఫ్లేక్స్, బ్రాస్ లెట్స్ వగైరా లతో ఆకర్షణీయమైన నమూనాలలో రు. 12 నుం 30 లలో లభించును.
JANI & SONS, Madras&Bangalore.

ది ఆల్ యిండియా ఆర్యవైశ్య సమాజము వారి ప్రకటన

రిజిష్టర్డు ఆఫీసు. 177, నేతాజీసుభాష్ చంద్రబోస్ రోడ్డు మద్రాసు-1.

ఆర్యవైశ్య భగవత్ భాగవత భక్తులెల్లరకు తెలియజేయడం ఏమనగా, పై సమాజమువారు (తిరుపతి) తిరుమలలో జరుగు శ్రీవారి బ్రహ్మోత్సవ సమయమున పై సమాజమువారి రామానుజ కూటమునందు 14-9-61 నుండి 21-9-61 వరకు జరుపు తిదియారాధన (లేక పవిత్రారాధనకు) గాను చందాలు వసూలు చేయుటకు, బయట గ్రామాదులకు యీ క్రింది వివరించియుండు మా యీజాకా వారిని ప్రత్యేకముగా, నియమించియున్నాము. గనుక భక్తులు అందరు పైవార్లవద్ద చందాలు యిచ్చి అచ్చురశీదులు పుచ్చుకొని, శ్రీవారి కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము
(1) G. చంద్రయ్య శెట్టి, (2) సుంటూరు రాధాకృష్ణయ్య శెట్టి, (3) కాళంగి శ్రీరాములు శెట్టి, (4) కంకిపాటి శ్రీరాములు శెట్టి.

N. B. చందాలు పంపగోరువారు యీ క్రింది విలాసమునకు పంపవలయును
No. 177, N. S. C. Bose Road.
MADRAS-1.

గౌరవ కార్యదర్శి
నాదెళ్ల సంపత్తు శెట్టి.

Independence Day
Greetings



ఈ పవిత్ర దినమున మేము మన మాతృదేశ నిరంతరాభివృద్ధికి సౌభాగ్యవంతమునకు కృషి చేయుటకు మా సేవల నంకితము చేస్తున్నాము.
ఎఫ్. ఎన్. మోహన్
మేనేజింగ్ డైరెక్టర్

డైర్ మేకిన్ బ్రీవరీస్ లిమిటెడ్
స్థాపితం 1855
సోలన్ — లక్నో — కసౌలి
మోహన్ నగర్ బ్రీవరీ & అలైడ్ ఇండస్ట్రీస్ (యు పి)



వాన కాని
ఎండ కాని
మీ తెల్లని
దుస్తులకు
టినోపాల్
అవుసరము
*
కొంచెము
టినోపాల్
అన్నిటికన్న తెల్లగా
చేయును
Ciba Geigy
SISTA'S-SG. 145 Rm TEL

తళతళ మెరుస్తుంది
బిల్లీ
బూట్ పాలిష్
బూట్ క్రీమ్

మొట మొదటిసారిగా ఇండియాలో
ఏషియాటిక్ టైర్లు
టైర్లలో మహత్తరమైన మార్పు
వీరు
లోడి టి. ఎస్. -2
బాండ్రిక్స్
తో
లారీలకు బస్సులకు
రీట్రెడింగ్ చేస్తున్నారు.



ఏషియాటిక్ టెర్రు
ఆఫీసు: 71 జనరల్ స్టాంట్స్‌రోడ్ మదరాసు-2 ఫోన్: 85261.
ఫ్యాక్టరీ: మాకేన్ గార్డన్స్ మద్రాసు-6. ఫోన్: 83488 తంతి:-Tyresia

స్వాతంత్ర్య దిన
శుభాకాంక్షలు
రుచ్యమైన వాన్కియ
[illegible]
తయారుచేయువారు అందిస్తున్నారు



హోటయాలా బిస్కెట్ కంపెనీ
ఫార్వర్డ్స్ ప్రైవేట్ లిమిటెడ్
రాజపుర (పంజాబ్)

డిస్ట్రిబ్యూటర్లు [illegible] వర్తకులు అందరు. డిస్ట్రిబ్యూటర్లు: కర్నూలు, గుంటూరు, కృష్ణ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం

అధిక ఉత్పత్తికి, అధిక లాభములకు

"లోటస్" బ్రాండ్

సమతూనికి ఎఱువుల మిశ్రమములు

ప్రతిపంట అదనముగా పండుటకై అవసరమైన భూసారము పెంచుటకు సమతూనిక ఎఱువుల మిశ్రమములు వాడుట నేటి అవసరమని ఆధునిక విజ్ఞాన పరిశోధనఫలన ఋజువైనది.

"లోటస్" బ్రాండ్ వారి వివిధ సమతూనికల ఎఱువుల మిశ్రములు ప్రతిపంటకు, ఆయా భూస్థితిని బట్టి వాడుటకు వీలుగాతయారైఉన్నవి.

ఈ రసాయనిక మిశ్రమ ఎఱువులు ఆయా మొక్కల పెరుగుదికి అవసరమైన ముఖ్యఆహారపదార్థములను కలిగియున్నవి అందుచేత అవి భూమికి సత్తువనిచ్చి, పుష్టికరమైన నిండుపంటను యిచ్చుటకు దోహదము చేయును.

మా నియమరహితమైనసలహాలు మీరుఉచితముగా పొందవచ్చును.

THE MYSORE FERTILISER COMPANY MADRAS-1

వస్తున్నాడు-దండయాత్రకు



యం.యస్.యం మూవీస్

కోరదా వీరుడు

నిర్మాత ములుకుట్ల సుబ్రహ్మణ్యం

మాటలు అనిసెట్టి

పాటలు వేణుగోపాల్ ముళుకుట్ల

సంగీతం జె.పురుషోత్తం

ఆంధ్ర ప్రభాత్ రిలీజ్ * నైజాం వాణీ రిలీజ్ * సీడెడ్: వెంకటేశ్వర

త్వరలో వచ్చుచున్నాడు



బాబు ఫిల్మిన్స్ సమర్పించు ఎ.యల్.యన్. ప్రొడక్షన్స్ వారి

జేబుదొంగ తెలుగు

ఈస్టిండియా రిలీజ్

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

బుధవారం, ఆగస్టు 16:

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి రంజని 6-55 కార్యక్రమ వివరణ 7-15 జె. నటరాజన్ 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ తిలక్ కామోద్.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ రిలే) 1-00 మహిళా సమాజం 1-30 ఉత్తమరావ్ పాటిల్: ఖయాల్ జౌన్‌పురి 2 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో కార్యక్రమం 7-15 ఆంధ్ర భాగవతకీ ప్రసంగ: ప్రహ్లాద్ కౌశిక్ ప్రసంగం (హిందీ) 7-30 క్రోతిలు కోరినపాటలు 8 గుడ్డివాడు నాటిక 8-40 విరామ సంగీతం 8-45 బి. పి. వెంకటేశం 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీ నుండి రిలే 9-50 సుగమ సంగీత 10 ఉత్తమరావ్ పాటిల్. ఖయాల్ యమన్ కల్యాణ్ 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వలె 12-10 క్లాసికల్: నిలయవిద్వాంసులు 12-30 ఎ వలె 2 జె. నటరాజన్.

(60.12 మీటర్లు)

సా॥ 6 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె 9-15 సంగీత నాటకగీతాలు 9-30 ఎ వలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(557.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 ప్రసారవిశేషాలు 7-15 హైవలె 7-45 సంగీతశిక్షణ 8-15 హిం. వా.

మ॥ 11-30 లలిత సంగీతం 11-40 ఉన్నతి పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-10 వీణ. నిలయవిద్వాంసుడు 12-30 కార్మికుల కార్యక్రమం 1 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 ఇటూరి విజయేశ్వరరావు: వయొలిన్.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రా. కా. 7-15 గ్రా. కా. 7-30 బొమ్మరిల్లు పాటలు 7-45 లలితసంగీతం ఎస్. ఎస్. రాజరత్నం 8 నాటిక (మద్రాసు నుండి రిలే) 8-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం 8-45 సన్నిహిత సంప్రదాయాలు 9-15 లలిత సంగీతం: ఎస్. ఎస్. రాజరత్నం 9-50 ఇటూరి విజయేశ్వరరావు. వయొలిన్ 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్పాడల్ గళ్ 7-00 వయొలిన్, వయోలా. నిలయవిద్వాంసులు 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 త. వా. 7-30 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ 8-00 మధురగీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళం) 1-00 పెణులగం స్త్రీలకు (తమిళం) 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 త వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళం).

సా॥ 5-30 పునీతాంబాళి సుందరరాజన్ వీణ 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 త. వా. 7-30 కళ్వి అరంగం (ప్రశ్నోత్తరా కార్యక్రమం (తమిళం) 7-45 వాళైధుజంబు సి 8 యల్ స్కెచ్ (తమిళం) (తిరుచ్చినుండి రిలే) 8-00 హెచ్ శేకర భాగవతర్ 8-30 లలితా సాను 9-00 పాలయూర్ కనకసభాపతి 9-30 నాట్య సంగీతం: నాట్యాలయ బృందం 9-45 ఎన్. నటరాజ పిళ్ళై: నాదస్వరం 10-50 వాతావరణ సూచన.

మద్రాస్ (బి)

(211.3 మీటర్లు)

ఉ॥ 6-45 మద్రాస్ (ఎ) వలె 7-15 వాద్యగోష్ఠి 7-30 (ఎ) వలె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12-30 (ఎ) వలె 1 కదంబం 1-40 గీతమంజరి 2 మధురగీతం 2-10 (ఎ) వలె.

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు ఆం. 6-05 (ఎ) వలె 6-15 కార్యక్రమ వివరణ (తమిళం) 6-20 కదంబం 7-15 బృందగానం 7-30 సంగీతమాల 7-45 స్వీయకవిత. జలనూరు రుక్మిణీనాథశాస్త్రి 8 గుడ్డివాడు నాటిక 8-30 (ఎ) వలె 9-25 వాద్య సంగీతం 9-30 ఢిల్లీ నుండి రిలే 9-45 9-45 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి

శరాలపూరిణి

సర్వరోగాలకు మూలకారణం కనుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. పైవ్యాధి ఎన్ని సంవత్సరములనుంచియున్నను, యెంత సోడా పుష్పు సేవించివున్నను, ఎవయస్సులోయున్ననూ బాగుచేయబడును. ఆపరేషన్ అవసరము లేదు. 15 రోజుల మందు ఖరీదు రు. 20 ముందుగాను. 5/- అడ్వాన్సుపంపవలెను

అనుభవ వైద్యశాల

హెడ్డాఫీసు. నెల్లూరు, ఫోన్ నెం. 71.

బ్రాంచి: 177, గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు 1

వర్తకులకు, వ్యాపారులకు, ప్రజలకు స్వాతంత్ర్యదిన అభినందనలు!

పి. వి. రాజన్ & కో,

శ్రేష్ఠమైన మద్రాసు సర్వం ఆర్. ఎన్ సుగంధ ముద్దు పొడి తయారు చేయువారు.

అరక్కోణం (N.A.Dt) మద్రాస్-1

గ్రామ్స్ CAPABLE ఫోన్ 89, 89A, 89B, & 1471

ది కృష్ణా డిస్ట్రిక్టు ప్రొడ్యూస్

మార్కెటింగ్ బోర్డు

11-40-12, పులిపాటివారివీధి-పోస్టు బాక్సు నెం: 60

విజయవాడ-1

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున మా వాటాదారులకు అభినందనలు

—NVKR's

స్వాతంత్ర్యదిన శుభకాంక్షలతో!
రాయలసీమ ఎగ్జిబిటర్లకు, ప్రేక్షకులకు
త్వరలో అందజేయు మారాబోవు చిత్రములు!

తోబుట్టువులు — నటీనటులు రంగారావు, జగ్గయ్య, రంగనాథదాసు

భగీరథరామయ్య — నటీనటులు C.S.రావు

భిక్షాపతిరామయ్య — నటీనటులు రాజారావు

కోరదగినవరుడు — నటీనటులు రాజారావు

నాగార్జున — నటీనటులు రేవతి

పార్వతీపరిణయం — నటీనటులు త్రిభాషకపూర్

సౌదర్శన్ సంస్థ

విజయవంతంగా నడుస్తున్న చిత్రములు.

యస్.పి వారి ముసుగు వీరుడు
సుఖీ బివా వారి భక్త కబీర
చంద్రికా వారి శ్రీకృష్ణ రాయబారం
అండాపిలింస్ వారి మనసెచ్చినమగువ

నందివారి సౌభాగ్యవతి కృష్ణగారడి మనరికం
అనుపమి వారి ఎం.ఎల్.ఏ

సాధనా వారి సంసారం, సంకల్పం సంతానం
ప్రభా వారి ఆడపెత్తనం
RNR వారి ప్రేమదైవం

వెంకటేశ్వర ఫిలింస్ తిమ్మనచెర్ల (Pot) గుంటకల్.

త్వరలో వస్తుంది!



శ్రీ శ్రీనివాస ప్రొడక్షన్సు వారి

టైగర్ రాముడు

దర్శకత్వం- సి.యస్.రావు.....సంగీతం- ఘంటసాల.....నిర్మాతలు- శ్రీరాములు & చిన్నారావు.

వివరములకు:— శ్రీ ఎల్. కామేశ్వరరావు, 7, ఫస్ట్ క్రాస్‌రోడ్, శ్రీరామానగర్, అశ్వాపేట, మద్రాసు-18.



ఆంధ్రపత్రిక స్వాతంత్ర్య వార్షికోత్సవ సంచిక

15 ఆగస్టు, 1961.

పతాకరాజ!

శ్రీ తంగిరాల ఆంజనేయులు

ఆకు పచ్చని పర మానందమున దాల్చి
దేశ ధనసమృద్ధి దెలిపితీవు
ధవళవర్ణంబును ధరియించి దేశంపు
సత్వగుణంబును చాటితీవు
కాషాయవర్ణంబు కడు నెమ్మనమున బూని
తగజెప్పితివి దేశ దాన నిరతి
ధర్మచక్రము దాల్చి ధర్మగుణంబుల
వెలయించితివికదే నిష్ఠతోడుగ
మా తృదేశంపు సద్భక్తి మహిమ దెలిపి
దేశ సౌందర్యగరిమను తెలియజేసి
భారతీయుల నొకబాట భద్రముగను
బ్రోదుచుందువుకాదె "పతాకరాజ"

నిన్న పదునాల్గు వత్సరాల్ నిండె, కఠిన
పరప్రభుత్వపు సంకెల పాసి నీకు
భారతావని, దినకరప్రభలు నెలయ
నింగి దాకుచు ముదముతో నంగలించు

పూజ్య బాపుజి సత్పుణ్యపురుషు డెచట
విశ్వదాతయు నాగేశవిభుడు డెచట
ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశాఖ్యు డెచట
దాగియున్నారో చెప్పు "పతాకరాజ!"



ఇటీవల తీవ్ర అస్వస్థులై ఇప్పుడిప్పుడే పూర్ణారోగ్యం పొందుతున్న ప్రియతమ నాయకులు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్

నమస్తే భారతీ!

శ్రీ పి. వి. కుప్పుస్వామి

★

సకలామోద వినోద జీవన రమా
సంధాయినీ! మానినీ!
ప్రకటోదంచిత వీరపుత్ర జననీ!
భక్తాళి సంతోషిణీ!
అకళంకోన్నత శాంతిసౌఖ్య జయ
నిత్యానందకల్యాణి! సా
త్త్వికసౌశీల్య యశోవిలాసిని!
నమస్తే భారతీ! త్రిమతీ!

అనఘుల్ పూజ్యులు ధర్మతత్పరులు
నిష్పాక్షపాధి నేతల్ భవ
త్తనయుల్ త్వన్మహనీయ వైభవ
యశో ధర్మాధిక వ్యాప్తికై
యనిశంబున్ కృషిసేయు చుండగ
నమందానందముం జెందు నో
జననీ! భారతి! వీరమాతరో!
నమస్కారంబు లర్పించెదన్.

దస గర్వాంధులు నూతశాస్త్ర ఘన
సత్త్వాధిక్య దరోద్ధతుల్
ఖనిజశ్యామల సస్యవైభవ సుభాంగన్
ధారుణిన్ నేడు సం
జనితామోఘ తృతీయ యుద్ధభయ
సంక్షోభిమ్ము గావింపగా
జనతారాజ్య విశాలలోకము భవ
త్సందేశముం గోరెడిన్.

తల్లీ నిన్ను దలంచినంతటనె
చిత్తం బచ్చుతామోద పుం
గల్లోలాబ్ధి మునింగెడిన్, దవయశో
గానంబు కర్ణంబులన్
జెల్లెపాటె శిరీషమెల్ల బులకల్
నిండెన్ జగన్మాతి! మా
యుల్లంబందున నిల్చి యుండుము
సదా ఉత్సాహ సంవర్ధినీ!

నవజీవనానికి:

ఆరోగ్య వసతులు

వ్యాధినిరోధక చర్యల ద్వారానూ, చికిత్సల ద్వారాను ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి క్రమబద్ధమైన కృషిజరుగుతున్నది. ఆర్థిక పురోభివృద్ధికి కూడా ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యం ఆరోగ్యమే మహాభాగ్యం. గత పది సంవత్సరాలలోనూ ఆయుఃప్రమాణంలో చెప్పుకోదగిన పెరుగుదల, మరణాల సంఖ్యలో తగ్గుదలనూ సాధింపగలిగారు.

ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు విస్తరింపచేయడానికి తగిన సంస్థలను ఏర్పాటు చేయడం, సాంకేతిక సిబ్బందిని అభివృద్ధి చేయడం, అంటువ్యాధులను అదుపులో పెట్టడానికి పరిసరాల పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచడానికీ, చర్యలు తీసుకోవడం, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను అమలుపర్చటం వంటివి ప్రథమ, ద్వితీయ ప్రణాళికల తాలూకు ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యం.

ఈనాడు దేశంలో సుమారుగా 1,60,000 పడకలతో దాదాపు 12600 ఆసుపత్రులు, డిస్పెన్సరీలు ఉన్నాయి. బహుకాలంగా ఉంటూఉన్న కుష్ఠు, క్షయ వ్యాధుల చికిత్స కొరకై క్రొత్త సంస్థలు ఏర్పడినాయి

వైద్యవసతి మొదలైన సౌకర్యాలతో పాటు ఆసుపత్రులలో పనిచేయడానికై శిక్షణ పొందిన అర్హులైన వైద్యులను, ఇతర సిబ్బందిని సమకూర్చుకోవడం కూడా అంతే ముఖ్యం. ప్రస్తుతానికి సుమారు 60 వైద్య కళాశాలలు ఉన్నాయి. కాని మొత్తం జనాభా దృష్ట్యా డాక్టర్ల సంఖ్యను తగినవిధంగా పెంచడానికి ఇంకా ఎక్కువ వైద్య కళాశాలలు అవసరం.

వైద్య సిబ్బందిని తయారుచేయడానికి విద్యాబోధన సౌకర్యంగల ఆసుపత్రులు ఎంతో ముఖ్యం. అటువంటివి మన దేశంలో 110 ఉన్నాయి. ప్రధానంగా వాటిలోనే వైద్య, ప్రజారోగ్య అభివృద్ధికై అవసరమైన పరిశోధన కొనసాగుతున్నది.

గ్రామంలోని మన ప్రజా సముదాయానికి ఆరోగ్య సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొనివచ్చే నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పడానికి ఒక కార్యక్రమం రూపొందించారు. ఇటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాపనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం కూడా జరిగింది. ఇందు నిమిత్తమై దేశాన్ని అయిదువేల బ్లాకులు క్రింద విభజించారు. (సుమారుగా 66000 మందికి ఒక్కొక్క బ్లాకు చొప్పున) సమాజాభివృద్ధి కార్యక్రమం క్రింద ప్రతి బ్లాకులోనూ ఒక ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేస్తారు.

ఈ కేంద్రాల ద్వారా వ్యాధి నిరోధానికి, చికిత్సకూ సంబంధించిన వైద్య సౌకర్యాలు ప్రజలకు అందజేస్తారు.

ప్లానింగు, వ్యవస్థీకరణ, అమలు వంటి వివిధ అంశాల దృష్ట్యా వైద్యాలయాల నిర్వహణ విషయంలో చాలా అభివృద్ధి సాధింపబడుతున్నది.

శిక్షణకు, విద్యాబోధనకు సంబంధించిన సదుపాయాలను చెప్పుకోతగినంత మేరకు విస్తృతం చేయడానికిగాను పథకాలు రూపొందిస్తున్నారు. వైద్యాధ్యాయులుగా పని చేయడానికి, విద్యాబోధన జరగని ఆసుపత్రులలో పూర్వకంటె మంచి వైద్య సౌకర్యాలు కలుగజేయడానికి అధిక సంఖ్యలో నిపుణులు కావలసి వస్తున్నారు.

భావైకృతసాధనే నేటి ప్రధాన కర్తవ్యం

డా॥ సంపూర్ణానంద

[ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి]

స్వాతంత్ర్యదినం—దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన, కష్టపడిన, ప్రాణాలర్పించిన వీర శ్రీ పురుషుల, అజ్ఞాతుల సంస్మరించి వారికి జోహారు లర్పించేదినం. వీరిలో చాలామంది దేశ స్వాతంత్ర్యాన్ని చూడకుండానే కన్నుమూశారు. అయితే వాళ్లు నోరెత్తకుండా చేసిన త్యాగాలు, ప్రదర్శించిన అచంచల ధైర్యము, విధి నిర్వహణ ఉదాహరణలుగా నిలిచిపోయాయి. ఈ గుణాలు ముందుతరాలవారికి ప్రేరేపకములు కావాలి.

స్వాతంత్ర్యదినం—ప్రజల మనస్సులో రేకెత్తించిన ఆశలను మన మెంతవరకు తీర్చగలిగాము అని సింహావలోకనం చేసుకు చేదికూడు. మంచిని చూడకుండా యితరులను దూషించడమే సమర్థమైన వాళ్లూ వున్నారు. కీళ్లకంటే యింకా అధ్వాన్నంగా రాజకీయపార్టీ లున్నవి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి మనం సాధించిన అభివృద్ధిని అల్పమైనదిగా చేసి 'జాతీయ నాయకత్వంలో ప్రజల విశ్వాసాన్ని కదిలించివేయడానికి ప్రచారం సాగించేవి ఈ రాజకీయ పార్టీలు. ఇలాంటి ప్రచారం నైరాశ్యాన్ని, జాతీయదృక్పథంలో విశ్వాసకొరతిని కలిగిస్తాయనే సంశయం ఈ రాజకీయ పార్టీలవాళ్లకు కల్గలేదు అది వాళ్లకు సహజము. అలా ప్రచారం చేయడం వాళ్లకు సంతోషమూను. తాము చెప్పినట్లు వినేవారికి తెలిమిచ్చిన హామీల తీర్చేదినానికి ఇలాంటి ప్రచారం దోవ ఏర్పరుస్తుంది. ఒక నటకుడు తిన నటనాసామర్థ్యాన్ని నిర్ణయించుకోవడం కష్టం. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి ప్రభుత్వంలో ఒక సభ్యునిగా వున్నాను. నా నిర్ణయం కూడా నటకుని నిర్ణయంలాగే వుండవచ్చు. అయితే సాధ్యమైనంతవరకు వాస్తవదృష్టిలో చూస్తే - మనలాంటి పరిస్థితులలో వున్న యితర దేశాలు సాధించినవాటికంటే మనం సాధించిన అభివృద్ధి (అన్ని విషయాల్లో) చాలా గొప్పది; హర్షదాయకము. మన విధానాలలోను, వాటి ఆచారణలోను పొరపాట్లు వున్నవి. అయితే మొత్తంమీద ఫలితాన్ని చూస్తే ఈ పొరపాట్లకు మనం చింతించాల్సిన కారణం లేదు. జాతీయ వ్యతిరేకశక్తులు అభివృద్ధి పురోగమనానికి అడ్డంకులు కల్పించినా మనం యింత అభివృద్ధిని సాధించామంటే, అది ప్రజలప్రవర్తన, సద్భావాలకు గొప్ప ప్రశంస.

ఈదినం—సాంఘిక, నైతిక, సాంస్కృతిక, ఆర్థికాభ్యున్నతికి యింకా కృషిచేయవలసివుందని భారతీయు లెవరైనా అలా చింతించవచ్చు. ఇది దృఢతీర్మాన్యాలు. ఇందుకు యావత్ భారత ప్రజలకృషి అవసరము. ఇక్కడ మన పంచవర్ష ప్రణాళికలగూర్చి సవిస్తరంగా నేను చర్చించదలచలేదు. పంచవర్ష ప్రణాళికల సిద్ధాంతాలనే వ్యతిరేకించిన వాళ్లున్నారు. అయితే ప్రణాళికల లక్ష్యము, త్వరితంలో అలక్ష్యభావనకు చేయవలసిన కృషివిషయంలో భేదాభిప్రాయాలుండవు. చెమటోడ్చి కృషి చేయడంద్వారా మాత్రమే దేశంలో మౌభివృద్ధులు సాధించబడుతవి. ముందు తరాలవాళ్లు సంతోషంగా స్వేచ్ఛా పరిస్థితుల అనుభవించేందుకు ఈతరం వాళ్లుకూడా తమశక్తిని ధారపోయాలి. బహిర్గతాభ్యున్నతి పథంలో యిప్పటిలాగే ముందుకూడా మనం కృషిచేస్తానన్నదంలో సందేహంలేదు. కొన్నివిధాలుగా మనపారిశ్రామికాభివృద్ధి మెచ్చుకోతగ్గదున్నది. విద్యావిషయంలో మనం అభివృద్ధిని సాధించాము. కాని అభివృద్ధి ప్రగతి జరగాల్సినంతగా జరగలేదని నాకు తోస్తుంది. సమాజానికి అవసరమైన జాతీయ అభ్యున్నతిభావం ఏర్పడలేదు. విద్యావిషయంలో అదనపుకృషికి తగినంతగా అభివృద్ధి జరగడంలేదు.

స్వరాజ్ వచ్చేటప్పటికి దేశాన్ని సౌభాగ్యమైనస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతి విషయంలోను పూర్తిగా కొరతకనపడింది. వృథా అయిన కాలాన్ని తీర్చుకున్నట్లు అభివృద్ధి సాధించవలసిన సమాజం. చాలావిధాలుగా ఆధిక్యతను నిరూపించుకొన్న పాశ్చాత్యదేశాల పద్ధతులను అనుసరించకపోతే మనం మనమనుకున్న అభివృద్ధిని సాధించివుండలేము. కాని ఎప్పుడుండేకాలం నాటి అవగాహనలను తొలగించుకోవాలనే ఆతురతలో (యింకా నాటిని మనం అధిగమించలేకున్నాం) మనం 'భావాలున్నవనే' విషయాన్నే కాకుండా, వ్యక్తిగతి, సమాజజీవితంలో అవి నిర్వహించే పాత్రను మరచిపోయాము.

ఈ (ప్రజల) భావాల ఐక్యతను ఏర్పరచేందుకు తగినట్లుగా ప్రజల భావాలను మళ్లించేందుకు కృషిజరుగలేదు. జీవితధ్యేయాన్ని గూర్చి- అది సంఘజీవితమా! లేక వ్యక్తిజీవితమా? అని ప్రశ్నించుకోవడం కాని, సమాధానాలు చెప్పుకోవడం కాని జరుగలేదు. బ్రతుకు తెరువు చూపించేదిగా మాత్రమే యిప్పటి విద్య వుంది. జీవితధ్యేయమేమిటనే దృక్పథం విద్యావిషయంలో కల్పించేందుకు ప్రయత్నం జరుగలేదు. బ్రతుకు తెరువు కల్పించే విద్యనభ్యసించిన వాడు మంచి పొగుడు కొనక్కర లేకుండా వుందనే విషయాన్ని తెలుసుకోలేదు. భారతీయ సాంస్కృతిక ప్రతినిధులంటూ

(8 వ పేజీ చూడుడు)

నమస్తే భారతీ!

శ్రీ పి. వి. కుప్పుస్వామి

★

సకలామోద వినోద జీవన రమా
సంధాయినీ! మానినీ!
ప్రకటోదంచిత వీరపుత్ర జననీ!
భక్తాళి సంతోషిణీ!
అకళంకోన్నత శాంతిసౌఖ్య జయ
నిత్యానందకల్యాణి! సా
త్త్వికసౌశీల్య యశోవిలాసిని!
నమస్తే భారతీ! త్రిమతీ!

అనఘుల్ పూజ్యులు ధర్మతత్పరులు
నిష్పాక్షపాధి నేతల్ భవ
త్తనయుల్ త్వన్మహనీయ వైభవ
యశో ధర్మాధిక వ్యాప్తికై
యనిశంబున్ కృషిసేయు చుండగ
నమందానందముం జెందు నో
జననీ! భారతి! వీరమాతరో!
నమస్కారంబు లర్పించెదన్.

దస గర్వాంధులు నూతశాస్త్ర ఘన
సత్త్వాధిక్య దరోద్ధతుల్
ఖనిజశ్యామల సస్యవైభవ సుభాంగన్
ధారుణిన్ నేడు సం
జనితామోఘ తృతీయ యుద్ధభయ
సంక్షోభిమ్ము గావింపగా
జనతారాజ్య విశాలలోకము భవ
త్సందేశముం గోరెడిన్.

తల్లీ నిన్ను దలంచినంతటనె
చిత్తం బచ్చుతామోద పుం
గల్లోలాబ్ధి మునింగెడిన్, దవయశో
గానంబు కర్ణంబులన్
జెల్లెపాటె శిరీషమెల్ల బులకల్
నిండెన్ జగన్మాతి! మా
యుల్లంబందున నిల్చి యుండుము
సదా ఉత్సాహ సంవర్ధినీ!

వైజ్ఞానికవికాసమార్గం:

ప్రాంతీయభాషలలో శాస్త్రపదజాలవ్యాప్తి

[ప్రొఫెసర్ డి. ఎస్. కొఠారి]

ఆధునిక ప్రపంచంయొక్క స్వరూప స్వభావాలు నిరంతరం విస్తరిస్తున్న విజ్ఞాన శాస్త్రం, మానవునిపైన, వస్తువులపైన దాని ప్రభావాల దృష్ట్యా నిర్ధారణ అవుతాయి. కొంగొత్త విషయాల అన్వేషణ కేమి, కొత్త ప్రక్రియలను రూపొందించడంలోనేమి, వైజ్ఞానిక సిద్ధాంతాలు సర్వేసర్వత్రా ఒకేవిధంగా ఉంటూ, వర్గ విభేదాలు, జాతీయ విభేదాలకు అతీతంగా ఉన్నందునే వైజ్ఞానికశాస్త్రం ఎంతో శక్తివంతమైనది. పోటీ దృక్పథానికి గాక సహకార దృక్పథానికే తొలి ప్రాధాన్యం యిస్తూ, ఆ శాస్త్రం అభివృద్ధి చెందుతున్నది. మానవుడియొక్క ఉదాత్త ఆశయాలు, విశేష శక్తి సామర్థ్యాలు విజ్ఞాన శాస్త్ర పురోభివృద్ధికి పట్టుగొమ్మలు.

శాస్త్రవేత్తల మధ్య యిష్టాగోష్ఠి చర్చలు, విజ్ఞాన వినిమయం, పరస్పర సమాలోచనలే శాస్త్ర పురోభివృద్ధి కృషికి ప్రతీకలు. ఈ కార్యకలాపాలు ఇప్పు డెక్కువగా విజ్ఞాన శాస్త్ర పత్రికల ద్వారానూ, జాతీయ, అంతర్జాతీయ సమావేశాల ద్వారానూ నిర్వహించబడుతున్నాయి. వైజ్ఞానిక, సాంకేతిక శాస్త్ర విషయాలను వివరించే సుమారు పదిలక్షల వ్యాసాలు, 50 వేల గ్రంథాలు, 50 వేలనిచేదికలు ప్రతి సంవత్సరం ప్రచురణ అవుతున్నాయి. వైజ్ఞానిక పరిశోధనా ఫలితాలు, విజ్ఞానశాస్త్ర వినిమయాలకు ప్రస్తుతం విరివిగా వాడుక చేయబడుతున్న భాషలు ఆంగ్లం, రష్యన్ భాషలు. జర్మన్, ఫ్రెంచి భాషలది తర్వాతి స్థానం. బతే జర్మన్, ఫ్రెంచి భాషలకు ఇరవయ్యేండ్ల క్రితం ఉన్న ప్రాముఖ్యం ఇప్పుడు లేదు. విజ్ఞానశాస్త్ర సాహిత్యంలో నూటికి యాభై వంతులు ఆంగ్లంలోనే ప్రచురణ అవుతున్నది. ఆ రెండు భాషలు నూట్లాడేవారే విజ్ఞానశాస్త్ర పురోభివృద్ధికి విశేషంగా కృషిచేయడం వల్లనే ఆ భాషలకు అగ్రస్థానం వచ్చింది.

శాస్త్ర విషయాల భావనలేమి, విజ్ఞాన శాస్త్ర వ్యాప్తిలేమి, ఆ శాస్త్రంలోని వివిధ నిభాగాలకు దాదాపుగా ప్రత్యేకమైన నిర్దిష్టంగా నిర్వచించబడిన పదజాలం అత్యావశ్యకం. ఒక్కొక్క భాషలో ఒక్కొక్క పదం వాడుకలో ఉన్నా అర్థం మాత్రం అన్నింటికీ ఒకటే. వైజ్ఞానిక పదజాలం విషయంలో ఆ పదాన్ని ఒక భాష నుంచి మరొకభాషలోకి అనువదించేటప్పుడు పదాలు విభిన్నమైన వైనా అర్థంలో మాత్రం మార్పు ఉండదు. ఇది ఒక్క శాస్త్ర పరిభాషకే గాని, ఇతర సందర్భాలకు వర్తించదు. అనువాదంలో మారుతూటంటుంది.

అంతర్జాతీయ పదజాలం

శాస్త్ర పరిభాషకు సంబంధించినంత వరకూ అన్ని ప్రధాన యూరపియన్ భాషలలోనూ ఒకేరకమయిన పదజాలం ఉంటుంది. దీనిని అంతర్జాతీయ పరిభాష అని పిలుస్తారు. మూల పదార్థాలు, మిశ్రమ పదార్థాలు, గుర్తులను తెలిపే సంకేతాలు, భౌతికశాస్త్ర సంబంధమైన యూనిట్లు, గణితశాస్త్ర సంబంధమైన లాటిన్‌భాష పేర్లు అన్నీ యీ అంతర్జాతీయ పరిభాష క్రిందకు వస్తాయి.

వస్తువుల గుణ విశేషాలను వివరించే పదాలు రెండు వర్గాల క్రింద విభజింపవచ్చును. మామూలుగా వాడుకలోఉన్న పదాలను తీసుకొని, వాటికి శాస్త్ర సంబంధమైన సరైన అర్థాలు అన్వయించి వాడుక చేయడం. శాస్త్రీయ కలాపాలకోసం వాడుకలోలేని మాటలను తెచ్చుకోడం. మొదటి వర్గానికి చెందిన వాటిలో జీవకణములు, తరగతులు, కార్లి అన్నవి వస్తాయి. రెండవ వానిలోకి ఐసోటోపు, ఐసోబార్, గ్యాస్, రేడియో యాక్టివిటీ మొదలైనవి.

ప్రాంతీయ భాషలు

ప్రాంతీయభాషలో శాస్త్ర పరిభాషను రూపొందించడం ప్రస్తుత సమస్యలో మిక్కిలి అసక్తి గలిగిస్తున్న అంశం. ఈ సమస్యను పరిశీలించేటప్పుడు ఉన్నత విద్య, పరిశోధనలు, పాఠశాల విద్యల అవసరాలను, విజ్ఞానశాస్త్ర వ్యాప్తిని దృష్టిలో పెట్టుకోవాలి.

శాస్త్ర పరిభాష, దానికి సంబంధించిన భాష శరవేగంతో అభివృద్ధి చెందుతున్న కొత్త విజ్ఞానాన్ని ఆకళింపు చేసుకోడానికి తోడ్పడేదిగాను, విజ్ఞాన వినిమయ సాధనంగానూ ఉండాలి. ఇందుకు ఆంగ్లభాష ఒక్కటే శరణ్యం. విజ్ఞానశాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యకూ, ఇంజనీరింగ్, వైద్యశాస్త్రాలు చదివే, వృత్తి విద్యలో డిగ్రీలు పొందడానికి ఆంగ్లభాషా పాండిత్యం అత్యవసరం. కొంతకాలం వరకూ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు కూడా యీ భాషను ఉపయోగించడం వల్ల అప్రయోజనకరంగా ఉంటుంది.

విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాలలో అభ్యుదయాన్ని సాధించాలంటే విశ్వవిద్యాలయాలలోనూ, వృత్తి కళాశాలలలోనూ రష్యన్ భాష అభ్యాసానికి అవకాశం కల్పించాలి.

వృత్తి మేస్త్రీలు, నిపుణ కార్మికుల శిక్షణకూ, విజ్ఞానశాస్త్రాన్ని బహు ప్రచారంలో తేవడానికి, బోధన ప్రాంతీయ భాషలలో జరగాలి. దేశంలోని వివిధ ప్రాంతీయ భాషలకూ ఒకేరకం శాస్త్ర పరిభాష ఉండాలంటే ఆచరణలో అది సాధ్యంకాదు. శాస్త్ర విషయమైనా గాని, మరే ఇతర విషయమైనా ఉమ్మడి పరిభాష ఉమ్మడిభాష ఆధారంగానే రూపొందించడం సాధ్యం. ఉదాహరణకు

(11 వ పేజీ చూడుడు)

వసంతకుసుమాకరము
మధుమేహము, అతిమూత్రవ్యాధులకు దివ్యౌషధము
పూర్ణచంద్రోదయం మాత్రలు
నరములకుపటుత్వము, బలము కలిగించును.
ఏకోత్తరవృద్ధిమహాలక్ష్మీవిలాసరసము
క్షయ, శ్వాసకాసలు, ఉబ్బసముపోగొట్టును.
వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం
చింతలూరు
ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరి జిల్లా
ఆంధ్రదేశమంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.
ఏజన్సీ:—2, రతన్ బజారు, మద్రాసు-3.

ప్రకటన

ఆగస్టు 15 స్వాతంత్ర్య వార్షికోత్సవమైనందున మా కార్యాలయమునకు సెలవు. 16-వ తేదీ పత్రిక వెలువడదు.

మేనేజరు.

గంటల పంచాంగం

శ్రీ ప్లవనామ సం॥ శ్రావణ శు॥ చవితి 1961 సం॥ ఆగస్టు 15 మంగళవారం ఘం॥ చవితి రా 1-37; ఉత్తర ఫల్గుణి వ. 10-52 వర్జ్యం రా. 8-7 ల 9-53 కు.

శు॥ పంచమి ఆగస్టు 16 బుధవారం ఘం॥ పంచమి రా. 3-10; హస్త వ. 1-17; వర్జ్యం రా. 9 54 ల 11-38 కు.

ఆంధ్రపత్రిక

ఒకులేయవి యొపరించిన
కకరర యప్రియము తన మనంబున కగు
పొరుటకు పని పేయుటనికి
భగవద్గీతయము పరమదర్మపథములు శెల్లన్
(మహాభారతము)

శ్రీ ప్లవనామ సం॥ శ్రావణ శు॥ చవితి మంగళవారం

ఆగస్టు 15

1947 ఆగస్టు 15 కు 1961 ఆగస్టు 15 కు మధ్య అప్పుడే 14 సంవత్సరాల కాలం గడిచి పోయింది. అయితే, ఏ దేశచరిత్రలో అయినా ఇది అల్పమైన కాలం. కాలం ఎట్లా అనంతమైందో చరిత్రకూడా అట్లాగే అనంతమైంది. ఎందుచేతనంటే కాలంయొక్క ప్రవృత్తే చరిత్ర గమ్యక. అయినా ఈ 14 సంవత్సరాల అల్పకాలంలోనూ ప్రపంచంలోనేమి, ప్రత్యేకించి భారతదేశంలోనేమి చరిత్రలో నిల్చిపోతే కొన్ని సంఘటనలు జరిగాయి. అట్టి సంఘటనలనుబట్టే కాలపు అర్థవంతం అవుతున్నది.

ఈ 14 ఏండ్లలోను ప్రపంచం సాంకేతికంగా ఎంతో ముందుకు పోయినది. ఆ సాంకేతిక విజ్ఞాన ప్రాచుర్యం భారతదేశం మీద కూడా బాగా కన్పిస్తున్నది. సాంకేతికరంగంలో భారత దేశం కూడా ముందుకు పోతున్నది. ఈ సాంకేతిక విజ్ఞానం భారతీయవిజ్ఞానంలో కలసిపోతూ వుండటమే ఈ 14 సంవత్సరాల చరిత్రలోను చెప్పుకోతగిన విషయం.

ఇట్టిది జరుగుతూవున్నప్పుడు, ఒక పురాసంస్కృతిలో ఒక నూతన సభ్యతవచ్చి చేరుతున్నప్పుడు కొన్ని హెచ్చుతగ్గులు విద్యోతితం కావడం సహజం. అదీగాక చరిత్ర గతిలో ఈ హెచ్చుతగ్గులు ఎప్పుడూ వుంటాయి. వర్తమానం లోని వారు ఆ హెచ్చుతగ్గులను చూచి భయపడడము, నిస్పృహను చెందడము వుంటుంది. అతఃపూర్వము వున్నదనుకున్న స్థిమితత్వం ఇప్పుడు లేకపోతున్నదే అన్నభావం కల్గుతుంది. కాని నిజం ఆలోచిస్తే ఈ హెచ్చుకుందులు అన్నవి చరిత్రలో అప్పుడూ వున్నవి; ఇప్పుడూ కల్గుతున్నవి. అవి చరిత్రగతికి చక్రాల వంటివి. భవిష్యదభివృద్ధికి మూలములయి నట్టివి. ఇట్లా చరిత్రను గ్రహింపు చేసుకునే పక్షంలో వర్తమానంలో తోస్తున్న సర్వమైన కష్టాలు నిష్ఠురాలు, భవిష్యదభివృద్ధికి సోపానప్రాయాలు అని తేలుతుంది.

ఈ విషయాన్ని గ్రహించక కొందరు భారతదేశం సాధిస్తున్న అభివృద్ధిని విమర్శించడం వుంది. అయితే ఇందులో ఈ అభివృద్ధి చాలదని విమర్శించేవాగు కొందరు: అసలు ఈసాధిస్తున్నది అభివృద్ధేకాదనే వారు మరికొందరు కన్పిస్తున్నారు. కొందగు వర్తమానంలో సుఖసంపాదనను గురించి తాపత్రయ పడుతూవుంటే కొందరు భవిష్యత్ సుఖసంపాదనమే ప్రధాన మంటున్నారు. ఈ రెండురకాల అభిప్రాయాలలోను కొంత నిజం వుంది. పూర్తినిజం ఈ రెంటిని సమన్వయించుకోగల్గడంలో వుంది. ఇప్పుడు మన అభివృద్ధి ప్రణాళికలలో ఈ సమన్వయాన్ని సాధించుకోగల్గితే, అప్పుడు నిజమైన అభివృద్ధని సాధించడానికి పూనుకొన్నట్లు అవుతుంది.

భవిష్యత్తుకోసం త్యాగం చెయ్యవలసిందిగా కోరడంలో ఎంత సబబు వున్నదో ఆ త్యాగానికి తగిన ఫలితం వర్తమానంలో కన్పించాలని కోరడంలో కూడా అంతే సబబు వుంది. అంతాభవిష్యత్తుకోసమే అంటే వర్తమానం సంగతి ఎప్పుడూ పట్టని పరిస్థితే ఏర్పడవచ్చు. ప్రణాళికా పద్ధతి అభివృద్ధిలో ఈ వర్తమాన, భవితవ్యముల సంయోజనం జరగకపోతే, అసలు అభివృద్ధి కార్యక్రమమే అర్థంలేని దైపోతుంది.

ఈ 14 సంవత్సరాలలో భారతదేశం రెండు ప్రణాళికలను అమలు జరుపుకొని, మూడవ ప్రణాళిక అమలుకు పూనుకుంటున్నది. అయితే, ఈ రెండు ప్రణాళికలకాలంలో సాధించిన అభివృద్ధి సమంగా లేదు; అసమంగా వుంది. మూడో ప్రణాళికలోనూ ఆ అసమత్వమే రక్షింపబడుతున్నది. ఈ విపర్యయాన్ని సర్దుకొనకపోతే, సర్వజన సుఖకారమైన అభివృద్ధి పొసగిరాకపోవచ్చు. అప్పుడు మనం సాధించుకొన్న స్వాతంత్ర్యమే అర్థరహితమైపోతుంది.

ప్రతి ఆగస్టు 15 న మనం ఈ స్వాతంత్ర్యాన్ని గూర్చి ఆలోచించుకొనడం అవసరం. ఒక స్వాతంత్ర్యదినం గడిచి మరో స్వాతంత్ర్యదినం వచ్చేలోగా ప్రజలకు ఏమి సాధించి ఇచ్చాము? అని ఆలోచించుకొనడం ఒప్పు. అట్లా ప్రతియేడు ఆత్మవిమర్శ చేసుకోగల్గితే, మనము ఈస్వాతంత్ర్యం యొక్క అభివృద్ధికోసము ఏమి చేసున్నామో, ఏమి చేయడం లేదో కళ్ళకుకట్టినట్లు కన్పిస్తుంది. ప్రజలకు అధికస్వాతంత్ర్యాన్ని సమకూర్చడంకోసం ఏమి చేయవలసివుంటుందో అవగతం అవుతుంది.

భారత స్వాతంత్ర్యశక్తికి ప్రతీక రాష్ట్రపతి. ఆయన ఈ స్వాతంత్ర్యోత్సవమునకు ఏ దక్షిణ రాష్ట్రమున కో రావలసివుంది. ఇప్పుడు రాలేకపోతున్నారు; కారణం ఈమధ్య ఆయన జబ్బుపడడమే. ఇప్పుడు కోలుకుంటున్నారు. భగవంతుడు ఆయన ఆరోగ్యమును కాపాడి శతాయుష్మానిగా చేసి దేశసేవలో వారి జీవితం మరీ చరితార్థంఅయ్యేట్లు చూడాలని ఈ సందర్భంలో పరమేశ్వరుని ప్రార్థించడం కర్తవ్యం.

కెన్యాటా విడుదల

నైరోబీ, ఆగస్టు 14: తూర్పు ఆఫ్రికా జాయకుడు డా॥ జోమో కెన్యాటాను మూర్లాల్ జైలునుంచి నేడు విడుదలచేశారు. మూర్లాల్ నుంచి ఈ ఉదయం విమానంలో సైనిక విమానాశ్రయం కహోనాకు వచ్చారు. ఆ విమానం వెంట కెన్యా పోలీసులతో మరో రెండు విమానాలు కొపలాగా వచ్చాయి.

ఇక్కడికి 180 మైళ్లలో గాటుండు వద్ద (ఒక గ్రామం) ప్రభుత్వం కొత్తగా కట్టించిన ఇంట్లో ప్రవేశిస్తారు.

సింహావలోకనం

తారాసింగ్ దీక్ష: ఢిల్లీ స్తబ్ధత

[రాజకీయ ప్రతినిధి]

మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష పూనబోతున్నాడనే టంతి తీవ్రమైన రాజకీయ సమస్య తనను ఎదుర్కొంటూ వుండగా, ఢిల్లీలో, అందులోను పార్లమెంటు సమావేశాలు జరుగుతూవున్నప్పుడు, సామాన్యంగా సమాలోచనలు, రాజీప్రయత్నాల కోలాహలం హెచ్చుగా వుండవలసింది. కాని నిరాహారదీక్ష కొన్నిరోజులలో పడినా ఇక్కడ ఎలాంటి కలకలం కనిపించడం లేదు.

ఒకటి రెండు ప్రతినిధివర్గాలు, కొందరు పంజాబు నాయకులు శ్రీ నెహ్రూను కలుసుకున్నారు. ఒక్క అకాలీ కార్యకర్త మాత్రమే మంగళవారంనాడు ఆయనను కలుసుకున్నారు. అయితే ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితినంటిదినివేదికల పరిశీలన లేదా ప్రతినిధివర్గాలతో లాంఛనంగా వాదోపవాదాంవల్ల పరిష్కారం కాదు. కాగా పరోక్షంగా ఎంతో ఓర్మితో సమాలోచనలు జరగాలి. ఉభయపక్షాల ధోరణిని సున్నితంగా తెలుసుకోవాలి, సహృద్భావంతో ఇచ్చి-పుచ్చుకోనే ధోరణి సాగాలి. పాటియాలా మహారాజా చేస్తున్న రాజీప్రయత్నాలు మినహా ఇందుకు సంబంధించిన కృషి దాదాపు జరగడంలేదు.

పంజాబీ సుభా మీద అటు శ్రీ నెహ్రూ, ఇటు మాస్టర్ తారాసింగ్ తిరుగులేని వైఖరిని అవలంబించడంవల్ల చాలామంది శాంతిదూతలు జోక్యం కలిగించుకొనడానికి ఉత్సాహపడడం లేదు. శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీ ఆశోక మెహతా వంటి అగ్రరాజకీయ నాయకులు అకాలీ నాయకుని కలుసుకొని ప్రమాదపూరితమైన యోచనను విరమించుకొనమని నచ్చజెప్పడానికి ప్రయత్నింపవచ్చు. అయితే ఇప్పటి దశలో హారు జోక్యం కలిగించుకొనడమంటే, ఈ సమస్యా పరిష్కారానికి నైతిక బాధ్యతాహీనుడ వారిమీద పడుతుంది. అయితే ఇప్పటి పరిస్థితుల్లో ఆ బాధ్యత నిర్వహణ సుసాధ్యమనే ఆశ వారికి లేదు.

ఇప్పటి ప్రతిష్టంభనను తొలగించడానికి ఇక్కడ అట్టే ప్రయత్నాలు జరగకపోవడానికి మరొక కారణం కూడా వుంది. మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్ష అనేది పంజాబీసుభా సమస్యమీద పరిస్థితులను విపమింపజేయడానికికాక, లేనిఅనుయాయులలో పలుకుబడిని మరింతగా పెంచుకొనడానికి మాస్టర్ తారాసింగ్ దీనిని నొక సాకుగా తీసుకొనడం జరిగిందని ఈమధ్యవరకు ఢిల్లీలోని పెక్కుమంది అగ్రనాయకులను నమ్మింపజేయడంజరిగింది. అకాలీనాయకుని సంకల్పాన్ని గురించి ఇంత అన్యాయంగా ఆలోచించనివారు కూడా, బహుశా నిరాహారదీక్ష సాగక పోవచ్చునే ఆశాభావంలో వుండిపోయారు.

అంతేకాదు. వాస్తవంలో కొందరు బాధ్యతగల కాంగ్రెసు నాయకులు ఈ పరిస్థితి మాస్టరు తారాసింగు స్వయంగా సృష్టించుకున్నది కనక ఆయనమాత్రమే దానిని ఎదుర్కొనవలసి వుంటుందని వాదిస్తూవచ్చారు. దురదృష్టకరమైన ఈ ఆలోచనారీతిలో, నిరాహారదీక్ష వల్ల సంభవించగల తీవ్ర పరిణామాల పట్ల నిర్లక్ష్యం ఈ పరిణామాలను గురించి అకాలీవర్గంకంటె ప్రభుత్వమే హెచ్చుగాపట్టించుకోవలసివుంటుంద నేగుర్తింపు లేకపోవడం కొనవస్తున్నది. ఒకవేళ మాస్టర్ తారాసింగ్ అవివేకంతో ప్రమాదభరితమైన నీతినికలిగించడం సంభవిస్తే, అందుకు తోలి అవకాశం శ్రీ నెహ్రూ సంత్ ఫతేసింగ్‌తో సంభాషణలు హఠాత్తుగా విరమింప జేయడం ద్వారా ఇచ్చారనక తప్పదు.

నిరాహారదీక్ష ప్రారంభానికిముందు, ముందటి వారంలో అగ్రనాయకులలో ధార్మికోద్రేకం, స్వంతి పూహల దశగడచి, ప్రస్తుతం తీవ్రమైన ఆందోళన వ్యక్తిమాత్రమైనది, అకాలీ నాయకుడు తన అభీష్టం ప్రకారం నడిచి తీరగలరని, పంజాబుకు తీవ్రమైన ఫలితాన్ని చ్చేటి సంకల్పాన్ని మార్పు చేసుకొనడనే గుర్తింపు వచ్చింది. అయితే సమస్యా పరిష్కారానికి అనువైన సుస్పష్ట కార్యాచరణ మార్గం మాత్రం ఇంకా రూపొందలేదు.

పంజాబీసుభా అనేది రాజకీయంగా ఆచరణ సాధ్యం కాదని, శిఖ్కు శ్రేయస్సుకు అది విరుద్ధమైనదని శ్రీ నెహ్రూ గట్టిగ, సునిస్పష్టంగా విశ్వసిస్తున్నారు. మంత్రివర్గంలో ప్రముఖులైన ఆయన సహచరులు కూడా ఇదే నమ్మకంలో ఆయనతో ఏకీభవిస్తున్నారు అంతేకాదు. ఇంకా చెప్పాలంటే, ప్రస్తుతానికి అకాలీ నాయకుని బెదిరింపు అనేది వున్నా, ఆయన కాస్తవెనక్కు తిగ్గడానికి వీలుగా స్వల్పంగానైనా పంజాబు సరిహద్దుల సర్దుబాటుకైనా అంగీకరించే ధోరణి వారిలో ఏకోశానా లేదు.

ఖాతే పంజాబులోని ప్రాంతీయ సంఘాలకు మరింత హెచ్చు అధికారమిచ్చి, ప్రతిష్టను జోడింపజేయాలనే ధోరణి ఉన్నతాధికార వర్గాలలో వినవస్తున్నది. ఈ సంఘాల పునరుజ్జీవనకు ఇప్పుడు యోచన జరుగుతున్నదంటే, అకాలీసమస్యమీదకేంద్ర నాయకత్వపు యోచనలు ఎంతో "అకాలంగా" వుంటున్నది స్పష్టమౌతున్నది. పటిష్టమైన ప్రాంతీయ సంఘాల ఏర్పాటు అనేది రెండేళ్ళ కిందట పరిష్కారానికి ప్రాతిపదికగా వుండేదే మో కాని ఇప్పుడు మాత్రం స్పష్టంగా కాదు.

పంజాబులోని ఇప్పటి రాజకీయ ప్రతిష్టంభనను నుంచి రూపొందిన దురదృష్టకరమైన, ఎంతమాత్రం సమర్థింపలేని పరిణామం — మాస్టర్ తారాసింగ్ నిరాహారదీక్షకు, అకాలీల కోర్కెలకు సంబంధించిన అన్ని రకాల వార్తలు వ్యాఖ్యానాల ప్రచురణను రాష్ట్రప్రభుత్వం పూర్తిగా నిషేధించడం. ఈ ఉత్తరువు రాష్ట్రప్రభుత్వం తన తిరపాటును సూచిస్తున్నదేకాని విజ్ఞతతోకూడిన ముందు చూపును వ్యక్తం చేయడంలేదు.

చట్టరీత్యా ఇది సహేతుకమైనప్పటికి, పట్టుదలతో ప్రజాస్వామ్య సంప్రదాయాలను పెంపొందిజేయ దలుస్తున్న దేశంలో ప్రతికలమీద ఇలాంటి మూకుమ్మడి ఆంక్షలు నైతికంగా అసంబద్ధం. ఈ మధ్యనే జరిగిన సంఘటనలు— ఫిజీలోఎంతో తిరుగు బాటు దారులు వాని అనుచరులకు సంబంధించిన సంభాషణల వార్తలను స్వేచ్ఛగా పంజాబులో ప్రచురించుకోవచ్చు కాని, అకాలీవళి నాయకుని నిరాహారదీక్ష వార్తలనుమాత్రం ప్రచురించరాదనడం విచిత్రంగానే వుంది. ఈ ఉత్తరువు ఫలితంగా మాస్టర్ తారాసింగ్‌కు శ్రీ నెహ్రూ చేసిన విజ్ఞప్తినికూడా ఆ రాష్ట్రంలో ప్రచురించరాదు. రాష్ట్ర పునర్నిర్మాణ సమస్యపైనకాని, మతి సమైక్యతకు తీవ్రప్రమాదంకాని సంభవించే పరిస్థితుల్లోకూడా ఇంతవరకు ఏ రాష్ట్రం ఇంతి తీవ్రమైనచర్య తీసుకోలేదు. చివరకు నౌఖాలీ దురంతాల సందర్భంలోకూడా ఇంతి కటువైన ఉత్తరువు జారీకాలేదు.

ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యకుగల కారణం బోధపడకుండా వుంది. పంజాబు ముఖ్యమంత్రి జలంధర్‌లో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఢిల్లీ పత్రికలుబాధ్యతాయుతమైన వార్తలు వ్రాస్తున్నందున ఈ ఉత్తరువును వానికి తాను వర్తింపజేయదలచడంలేదని చెప్పారు. అంటే పంజాబులోని పత్రికలన్నీ బాధ్యతి రహితమైనవని ఆయన భావిస్తున్నారా?

పంజాబు ఉత్తరువు రాజకీయంగా అపసవ్యమైనదిమాత్రమేకాక అసలు అనవసరంకూడాను. రాష్ట్రంలోని అన్నిపత్రికలమీదకు నెళ్లడంకంటె, గతింలోవలెనే ఇప్పుడుకూడా అతిశయోక్తులతోకూడిన వార్తలను లేదా ఉద్రేకపూరితమైన వ్యాఖ్యానాలుచేసే కొన్ని పత్రికలమీద చర్యలు తీసుకుంటే సరిపోయేది.

ఈ నిషేధ ఉత్తరువు అమలులో వున్నంతవరకు మాస్టర్ తారాసింగు ఆరోగ్యాన్ని, సరించి వాస్తవికమైన వార్తలను ప్రచురించడానికి కూడా పంజాబు పత్రికలకు వీలులేదు. దీనితో ఆందోళనకరమైన వదంతులు ప్రబలేఅవకాశం ఏర్పడి, నిషేధఉత్తరువు లక్ష్యం విఫలమైపోతుంది. గత ఏడాది అకాలీ ఆందోళనలో అకాలీ అనుకూలపత్రికల మీద ప్రభుత్వం విధించిన ఆంక్షనుఅధిగమించడానికి రహస్యంగా ముద్రించబడి ఉద్రేకం పెంచే వార్తలతో కూడిన కరపత్రాలవంటివి అనేకంవచ్చాయి. వీనిని అందరూ శ్రద్ధగా చదివేవారు. చివరకు అవి మలయా, సింగపూరులలోని శిఖ్కులకుకూడా చేరడాన్నిబట్టి, ఇప్పటివుత్తరువు తగదనడానికి ఇదంతా గట్టిసాక్ష్యం కాగలదు.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో

శ్రీశైలంనిధివిరాళాలు

నేటి విరాళాలు

మద్రాసు, ఆగస్టు 14: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామి పునరుద్ధరణ నిధికి నేడు ఆంధ్ర పత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

(శ్రీశైలంనిధి, 14-8-61 నచేరినవరు. 797.83 వివరాలు.)

జి. ప్రభాకరరావు చెంగుచూరు	2-00
డి. కె. శర్మ, పి. వి. శ్రీధరం, వి. శ్రీనివాసశర్మ లారెన్స్ పాఠశాల, లవ్ డేల్, నీలగిరి	12-00
చెంగుచూర్ నార్:	
కె. వెంకటేశ్వరు	1-00
బి. వైరప్ప	1-25
దాసర సుబ్బయ్య	1-00
వి మునుస్వామి, జలపల్లి	1-00
జి. ఎస్. నారాయణ్, బ్రోడ్, గుజరాత్	2-00
సి. అచ్యుతరామయ్య, విజయపురి నార్త్	5-00
రేవతిరంగతి విద్యార్థులు, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల వీరేశవరం	1-06
ఈ. అప్పల నరసింహం అడ్వకేట్ విశాఖపట్నం	1-00
అల్లూరి సత్యనారాయణరాజు వెలగదూరు, తణుకు తాలూకా	10-00
పి. పరదేశ్ రావు, డార్విన్ లేబొరటరీస్, కలకత్తా	100-00
ఎం. ఎస్. కొము కేరాప్ ఎం. ఎస్. శివరామన్, అలందూర్ మద్రాసు	5-00
కుండలీక వరహలక్ష్మీ నరసింహరావు	5-00

చెక్కులు:

ఎన్. రవణయ్య, ఏజంటు పర్లాకిమిడి ద్వారా చేరిన విరాళాలు.

పెడి సెట్టి ధర్మనారాయణ మూర్తి	5-00
కోరాడ చిన్న కొమన్న బదర్స్	3-00
పెడి అప్పలస్వామి	3-00
పుట్నూరు అప్పన్న అండ్ సన్స్	2-00
బొమ్మన సూర్యనారాయణ అండ్ బదర్స్	2-16
ఏగుళోల కృష్ణమూర్తి	2-00
బరతం కృష్ణమూర్తి	2-00
మల్లా అప్పన్న	1-16
బరతం రాములు	1-00
పెడిసెట్టి పాయగాజు అండ్ బదర్స్	1-00
వక్కా వీరభిమ్మాచారి	1-00
గోర్లి నారాయణరావు	1-00
పేట సత్యనారాయణ అండ్ బదర్స్	1-00
వైశ్యరాజు జగన్మోహనరాజు	
తోగి సుందరరావు	1-00
సి. ఎస్. రామానుజులు విశాఖపట్నం	5-00

14 వ తేదీన మనిఆర్డర్లద్వారా అందిన మొత్తం 617-20

(వీటి వివరాల ప్రకటన 18 వ తేదీగల పత్రికలో.)

నేటి మొత్తం	787-83
పాత మొత్తం	31,753-56
వెరశి	32,541-39

మొన్నటి విరాళాల వివరాలు

శ్రీ కర్నూలు చెన్నప్ప, శ్రీ రామలింగేశ్వరస్వామి (దేవాలయ ధర్మకర్త రామాపురంగ్రామం అదోని తాలూకా కర్నూలుజిల్లా) గారిద్వారా వసూలైనరు. 221-00 ల వివరాలు:

కుంటే హంపన్న	29-00
బుగులు మహదేవప్ప	21-00
పి. నరసింహయ్య, శ్రేష్ఠి	21-00
సా సైటిద్వారా వసూలుచేసిన ఎడ్లి రామస్వామి తిరపున	20-00
కర్నూలు చెన్నప్ప శ్రీరామలింగ దేవస్థానం ట్రస్టీ	15-21
కె. వెనకప్ప రామాపురం గ్రామం కర్నూలుజిల్లా	11-00
కంద్రి చంద్రశేఖరప్ప ఎస్/ఓ కంద్రి పార్వతమ్మ (ఇద్దరూ)	11-00
శివరెడ్డి వంకటరెడ్డి	12-00
జయరామశ్రేష్ఠి	11-00
పెద్ద వీరయ్యస్వామి	5-00
నాగాలదిన్నె లక్ష్మణ	5-00
బంద్రాసన్న వీరన్న	5-00
ఎం. కె. మాదన్‌సాహెబు	5-00
పి. భాషాంసాహెబు	5-00
మతి పల్లి చెన్నప్ప	5-00
హోటల్ రామలింగప్ప	5-00
సామిని నరసయ్య	5-00
జె. హనుమంతాచార్యులు	4-00
సెట్టి రామన్న	2-15
నిరోలి ఎంకోబన్న	2-00
చెట్టేపల్లి తాయప్ప	2-00
ఎం. పంపాపతి	2-05
చెవయ్య స్వాములు	1-00
చిన్న వీరయ్యస్వామి	1-00
సెట్టి గడ్డెప్ప	1-00
హోటల్ బసప్ప	1-02
చంద్రయ్య సెట్టి (బ్రేదర్)	1-05
చక్రాల నర్సన్న	1-00
మన్వి రామయ్య	1-01
గుబ్బా హుస్సేన్‌సాహెబు	1-00
ఏపమాను చిన్న నరసయ	1-05
కడబాయి తిమ్మన్న	1-00
పగ్గి వీరన్న	1-25
చాకలి పెద్దబాదెన్న	1-00
పి. బడేసాహెబు	1-05
మాగాం నరసయ్య	1-00
నాగాలదిన్నె అయ్యన్న	1-06
గూని వీరన్న	1-00
బైగారి రాముగ (లిక్క)	1-00

గమనిక

12 వ తేదీన మనిఆర్డర్ల ద్వారా అందిన రు 1098-85 ల తాలూకు వివరాలను స్థూలభావంచేతి నేడు ప్రకటించలేకపోతున్నాము. 17 వ తేదీగల పత్రికలో ప్రకటిస్తాము. -సం.]

ప్రపంచజనాభా

300కోట్లు అవుతున్నట్లు అంచనా

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 14: ప్రపంచ జనాభా సంఖ్య 300కోట్లకు చేరుతున్నది. సాలుకు 550 లక్షల చొప్పున ఈజనాభా పెరుగుతున్నది.

ప్రపంచ జనాభాలో 56శాతంకంటె ఆసియాలోనే వుంది. ఆసియాలో పెరుగుదల సాలుకు 220-330 లక్షల మధ్య వుంటోంది.

జననాల సంఖ్య హెచ్చుతుంటే మరణాల సంఖ్య తగ్గిపోతోంది జననాల రేటు వెయ్యికి 36 చొప్పున వుంటే మరణాల రేటు వెయ్యికి 19 చొప్పున వుంటోంది.

ఆంధ్ర సచివాలయం

హైదరాబాద్, ఆగస్టు 14: ఆంధ్రప్రభుత్వ నూతన సచివాలయమును లేగంపేటలోనే నిర్మించాలని ఈమధ్య కాష్ట్రమంత్రివర్గము తీర్మానించినదని, రాష్ట్రపతి ఆరోగ్యము కుదుటపడటముతోనే ఈ కార్యక్రమము కొనసాగగలదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

నిరాయుధీకరణకు అమెరికా కొత్తపథకం

కమ్యూనిస్ చైనాకు కూడా ప్రవేశం

కల్పిస్తామని జాన్ మెక్‌లాయ్ వెల్లడి

న్యూయార్క్, ఆగస్టు 13 అమెరికా ఒక అంతర్జాతీయ నిరాయుధీకరణ పథకాన్ని రూపొందిస్తున్నటు నిరాయుధీకరణ విషయంలో కనెడీ ప్రత్యేక సలహాసంఘ అధ్యక్షుడు జాన్ మెక్‌లాయ్ నేడు వెల్లడించారు.

ఆకురాలు కాలానికి సిద్ధమయ్యే ఈ సభకం విషయంలో అమెరికా మిత్రరాజ్యాలన్నిటి సలహా స్వీకరిస్తున్నదని ఆయన అన్నారు. పథకం ప్రముఖమైనదని అన్నారే తప్ప ఆయన వివరాలు చెప్పలేదు. సంపూర్ణ నిరాయుధీకరణ ఎంతో దూరాన ఉందనీ, ఈ విషయంలో అన్ని అవకాశాలూ ప్రయత్నించవలసినంత అధికావసరం ఏర్పడిందనీ ఆయన అన్నారు. తీవ్ర నిరాయుధీకరణ పథకంలోకి అయినా సరే కమ్యూనిస్టు చైనాను తీసుకొని రావటం జరుగుతుందని ఆయన అన్నారు. ఇతర విషయాలలోకన్నా శ్రీ కృశ్చేవ్ అణు పాటవపరీక్షలపై అజమాయిషీ, తనిఖీల విషయంలో గతంలోకన్నా సౌమ్యంగా ఉన్నారని ఆయన వెల్లడించారు.

జెనీవాలో అణుపాటవ పరీక్షల నిలుపుదల విషయంలో జరుగుతున్న సంప్రతింపులు జయప్రద మౌతాయనే విషయం అనుమానాస్పదమేనని ఆయన అన్నారు.

రష్యా తీవ్రధోరణిని సవరించుకోవలసిన ఔచిత్యాని అమెరికా నచ్చచెప్పగలదనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

ఇటీవల తాము శ్రీ కృశ్చేవ్‌తో జరిపిన సంప్రతింపులను ప్రస్తావించి బెర్లిన్ పరిస్థితి వినాశకరంగా పరిణమించే అవకాశం ఉన్నవిషయం శ్రీ కృశ్చేవ్ గుర్తించినట్లు కనిపిస్తున్నదని శ్రీ మెక్లాయ్ అన్నారు.

వంద మెగాటన్నుల ఆటల బాంబు తాము తయారు చేయగలమని శ్రీ కృశ్చేవ్ తిమతో అనగా అమెరికా కూడ అలాంటిబాంబు తయారుచేయగల స్థితిలో ఉందని తాము అన్నామనీ క్షయధాలను గురించి మాట్లాడటం ప్రయోజన రహితమని కూడ తాము చెప్పామనీ శ్రీ మెక్లాయ్ అన్నారు.

అణుపాటవ పరీక్షల పునఃప్రారంభాన్ని తిమ సైనికాధిపతులు అభ్యర్థిస్తున్నారని శ్రీ కృశ్చేవ్ తిమకు చెప్పినట్లు ఆయన అన్నారు.

అణ్వాయుధాలపై సంపూర్ణ అజమాయిషీ అసాధ్యమనీయే ఒకటి రెండు రహస్యాలనో మాత్రమే దాచుకునేంత తక్కువకు రహస్యకుగని అవకాశాన్ని తగ్గించటమే తిమ పథక లక్ష్యమనీ ఆయన అన్నారు.

క్రీడారంగం

ఎమ్. సి. సి.. వెస్టిండీస్ జట్లుతో భారత్ పోటీ

క్రికెట్ బోర్డు కార్యవర్గం నిర్ణయాలు: కొత్త ఓవర్‌పై ముఖ్యమైన సిఫారసు

కలకత్తా, ఆగస్టు 13: నేడిక్కడ జరిగిన భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యవర్గ సమావేశంలో భారతదేశంలో ఎమ్. సి. సి. (ఇంగ్లండు క్రికెట్) జట్టు పర్యటన కార్యక్రమాన్ని ఎట్టి మార్పులు చెయ్యకుండా ఆమోదించారు.

వెస్ట్ ఇండీస్—భారత్ క్రికెట్ టెస్టు పోటీలు రోజుకు ఐదున్నర గంటల ఆటవంతున ఐదేసిరోజులు జరిపేందుకు కూడా సమ్మతించారు.

రంజీట్రోఫీ జాతీయ క్రికెట్ పోటీలలో ఓవర్‌కు లోగడవలె ఆరు విసుర్లు కాక ఎనిమిది విసుర్లు ఇకమీదట అవలంబించాలనే సిఫారసును ఆమోదించవలసిందని వార్షిక సర్వసభ్య సమావేశానికి సూచించింది.

సెప్టెంబర్ 29 న ప్రారంభమయ్యే దులీప్‌సింగ్. జామెమొరియల్ టోర్నమెంటులు పూర్తికాగానే ఎమ్. సి. సి. జట్టుతో పోటీ చెయ్యగల భారతజట్టును ఎన్నుకుంటారు.

అక్టోబర్ 28 నుంచి ఎమ్. సి. సి. జట్టు భారత దేశంలో ఐదు టెస్టులతో సహా 15 మ్యాచీలలో పాల్గొంటుంది.

వెస్ట్ ఇండీస్‌లో పర్యటించగల భారత జట్టును ఎమ్. సి. సి-భారత్ నాగ్పూర్ టెస్టు కాగానే ఎన్నుకొంటారు. ఈ పర్యటన ఫిబ్రవరితొమ్మిదిన ప్రారంభమౌతుంది.

శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య మృతి

ప్రముఖ మైకాగని యజమాని

విజయవాడ, ఆగస్టు 12: ప్రముఖ మైకా వ్యాపారస్థులు శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యనాయుడు నేటి మధ్యాహ్నము మాచవరంలోని స్వగృహంలో కాలధర్మం చెందారు. వారి వయస్సు 56. పెద్దకుమారుడు శ్రీ పెదనందేశ్వరరావు 1958 లో మరణించారు. ఆప్పటి నుంచి శ్రీ నాయుడు అనారోగ్యంగా వున్నారు. అవసానసమయంలో ఇద్దరు కుమారులు శ్రీయులు శేషగిరిరావు, మోహనరావు, అన్నకుమారుడు శ్రీ వెంకటేశ్వరరావు దగ్గర వున్నారు.

కృష్ణా, నెల్లూరు, గుంటూరుజిల్లాలలో అనేక సంస్థలకు శ్రీ వెంకటసుబ్బయ్య విరాళాలు ఇచ్చారు. విజయవాడలోని లయోలా కాలేజి హాస్టలు, తెనాలిలో ఆయుర్వేద పశువైద్యశాల, బెంగుళూరు జిల్లాలోని లైట్ ఫీల్డులో పశువైద్యశాల, స్వగ్రామమైన మానికొండలో తండ్రి శ్రీ పిచ్చయ్యపేర హైస్కూలు, పైడాపురంలో తమపేర ఒక హైస్కూలు, మద్రాసు శేషరి హైస్కూలులో ఒకబ్లాకు నిర్మాణానికి విరాళాలిచ్చారు. బుషీకేశంలో ఆంధ్ర భవన నిర్మాణానికి పెద్దసహాయం చేశారు.

ఆంధ్రకు భారీ విద్యుత్ ఫ్యాక్టరీ

ఒకటి రెండు రోజులలో అధికార ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతిధి)

హైదరాబాద్, ఆగస్టు 14: భారీ విద్యుత్ కర్మాగారము ఆంధ్రకు బాయిలర్సు కర్మాగారము మద్రాసుకు రావడము రూఢి అనీ ఈ విషయమై ఢిల్లీ నుంచి ఒకటి రెండు రోజుల్లో ఒక ప్రకటన సంభవమని తెలుస్తున్నది. ఈ పరిశీలనకు చెందిన కేంద్ర అధికారులు ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లేముందు ఆయనను కలుసుకున్నారు.

రసాయన ఔషధాల కర్మాగారానికి ప్రధానమంత్రి శంకుస్థాపన చేయడానికి యత్నాలు జరుగుతున్నవని, ఆ దేవిధముగా భారీ విద్యుత్ కర్మాగారానికి వారే శంకుస్థాపన జరుపవచ్చని తెలుస్తున్నది.

క్రమశిక్షణ: నైతిక వర్తన

ADDISON
"Hallmark of Quality"

పూర్తి - ఉక్కు సామగ్రి
ఆఫీసుకు - ఇంటికి
ఉపయోగమైనది



గొట్టపు మేజా
దక్కని ఆకారంతో — సుఖంగా పనిచేయ వీలుగా
యీనాటి ఆఫీసులకు పొందికంగా వుంటుంది

సొందర్య
కత్ బోర్డు
అందమైన రంగులలో — శుభ్రంగా
భద్రంగా సామగ్రిదాచుకొనేందుకు
తగినది.



మడత కుర్చి
హాయిగా, దిట్టంగా వుంటుంది.
తేలికగా ముడిచిపెట్టుటకు వీలైనది.

అడిసన్ & కంపెనీ లిమిటెడ్
మద్రాసు — బెంగుళూరు

సౌత్ ఇండియా
రిసెర్చి ఇన్‌స్టిట్యూట్
(ప్రైవేట్) లిమిటెడ్
సిరివగర్ - విజయవాడ

★

ఈ 15 వ
స్వాతంత్ర్య దినోత్సవ
శుభసమయమున
శ్రేయోభిలాషులందరకు
శుభాకాంక్షలు!

★

స్వాతంత్ర్యోదయ దినమున మా ఖాతాదారులకు,
శ్రేయోభిలాషులకు మా శుభాకాంక్షలు

మీకు కావలసిన
కళాయి, ఇనుపగొట్టాలు, పైపుఫిట్టింగులకు
జి. కె. డబ్ల్యు. ఆరుపలకల బోల్టులు, నట్లువగైరాలకు
ఈస్టర్న్ హెయిర్, కాటన్ బెల్టింగులకు

ఈ క్రిందివారిని సంప్రదించండి:

ఎం. సి. సుందరరాజన్ & కో.
టెలిగ్రాం: VISHNU ఫోన్: 4562 పోస్టు బాక్సు: 182
290. లింగిశెట్టి వీధి — మదరాసు-1.

కళింగ పైపులకు డిస్ట్రిబ్యూటర్లు
బ్రాంచీలు:
కొటూరివారి వీధి, విజయవాడ-1. ★ జైలురోడ్డు, కోయంబత్తూరు. ★ 6, గోడౌను వీధి బెంగుళూరు సిటీ.

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లి॥
(స్థాపితము: డిసెంబరు 1911)
ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలోకెల్ల పెద్దది

హెడ్ ఆఫీసు:
మహాత్మాగాంధీ రోడ్,
ఫోర్ట్,
బొంబాయి-1.

	రు
అనుమతించిన మూలధనము	6,30,00,000
చందాచేసిన ధనము	5,77,50,000
చెల్లించిన ధనము	3,15,00,000
రిజర్వుఫండు, ఇతర రిజర్వులు	4,15,79,722
31-12-1960 నాటికి డిపాజిట్లు	2,00,07,37,976

డైరెక్టర్లు:
శ్రీ సర్ హోమి మోడి కే. బి ఇ (ఛేర్మెన్)
శ్రీ కువార్‌జి హర్మన్‌జీ భాభా (వైస్ ఛేర్మెన్)
శ్రీ ధరంసే మూల్‌రాజ్ అటావ్
శ్రీ పి. పి. వాడియా, శ్రీ చిమన్‌లాల్ బాపాలాల్ పరేఖ్
సర్ జంషెట్‌జీ జీజీభాయ్ (బారెనెట్)
శ్రీ జయ్‌కృష్ణ హరివల్లభదాస్
శ్రీ షియవాక్స్ సోరాబ్జీ జంబట.
శ్రీ నానీ ఆర్దేషిర్ పల్‌ఖివాలా
శ్రీ నిత్యానంద్ మంగేష్ వాగ్లే

ఆకర్షణీయమైన రేట్లలో ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఒకటి నుండి అయిదు యేండ్ల వరకు అంగీకరింపబడును. వివరములు మా ఆఫీసులో దేనినుండైనా పొందవచ్చును.

ఇండియా, పాకిస్తాన్, బర్మాలలోని ప్రధాన వ్యాపార కేంద్రము లన్నింటిలో బ్రాంచీలు, పే ఆఫీసులు గలవు.

లండన్ బ్రాంచి 159, నెక్ బిషప్‌స్గేట్ - లండన్, ఇ. సి. 3.
న్యూయార్కు ఏజెంట్లు మార్గన్ గారంటీ ట్రస్టు కంపెనీ, న్యూయార్క్, చేజ్ మన్‌హాటన్ బ్యాంకు.

ఎన్. కె. పరంజ్యోతి, జనరల్ మేనేజరు

SISTAS CB-14

రాష్ట్రపతి ప్రసాద్

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ప్రతి సంవత్సరం 3, 4 వారాలపాటు ఆంధ్ర ప్రదేశ్‌లో మకాంచేయటం పరిపాటి. హైదరాబాద్ సమీపములోని బోలారంలో తమ నివాసస్థలంగా నిర్ణయించుకొని, రాష్ట్రంలోని ముఖ్య చారిత్రాత్మక, పారిశ్రామిక స్థలాలను చూస్తూ వుండేవారు. ఈ అవకాశం చూసుకొని, రాష్ట్ర ప్రభుత్వంవారు, తదితర స్థానిక సంస్థలవారు ఏవో కొన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేయటం కూడ జరుగుతుంటుంది.

ఇలా ప్రతిసంవత్సరం మన రాష్ట్రపతి హైదరాబాదు వచ్చి వుండటం, సుమారు రెండుసంవత్సరాలక్రితం వారు ఇదే అవకాశం తీసుకుని మన రాష్ట్రంలోని సింగరేణి బొగ్గుగనులను దర్శించిన విషయం పేర్కొనదగింది.

అవాడు డా॥ రాజేంద్ర ప్రసాదు బొగ్గుగని కార్మికులు భూగర్భంలోనికి వెళ్ళేముందు ధరించే వైటుగల కాతిటోపీ (హెల్మెట్) పడుముకు బ్యాటరీ ధరించుకొని, నగుమోముతో అచ్చట చేరిన వేలాది కార్మికులను, నగరవాసులను ఎంతో ఆశ్చర్యముగ్ధులను చేశారు.

రాష్ట్రపతి ప్రత్యేకంగా బొగ్గుగనులను దర్శించి, రాత్రి బొగ్గును ఎలా త్రవ్వుతారో, గనులని ర్వాహకులు మున్ముందు గనుల అభివృద్ధికి ఏలాటి ప్రణాళికలు వేస్తున్నారో తెలుసుకుంటారని తెలియగానే అనేక వేలమంది కార్మికులలో ఎచ్చటలేని ఉత్సాహము కలిగింది.

నెంబరు "అయిదవ ఇంక్లయిన్"అనే బొగ్గుగనిలోనికి వారిని తీసుకువెళ్ళి అచ్చట అధునాతన యంత్రాలతో ఎలా బొగ్గును త్రివ్వుతారో వారికి చూపడం జరిగింది. ఈ బొగ్గుగనికి ప్లాను వేసి, మొత్తం దేశంలోని బొగ్గుగనులకంటే ఎంతో అత్యుత్తమమైనదిగా పేరెన్నికవహించిన ఘనతే, ప్రస్తుతం ఆగనుల జనరల్ మేనేజరు శ్రీ సర్దంద్ కర్ గారికి దక్కింది. వీరు ఈగనులకు మొట్టమొదటి భారతీయ జనరల్ మేనేజరు.

గనులను చూచినతర్వాతే, రాష్ట్రపతి గని కార్మికులు తదితరులు ఉద్యోగులు విలాస, వినోదాలు గడుపుతూ వుండే సి. యి. ఆర్. క్లబ్బు దర్శించి అచ్చట గుమిగూడివున్న జన మోహాన్ని చూసి ఉత్సాహభరితులై, అధికాపూర్వంగా వున్న తమ ప్రోగ్రాంలో లేకపోయినా వారినుద్దేశించి ప్రసంగించారు.

తమ ప్రసంగంలో అచ్చటి కార్మికులు, శాంతియుతమార్గాలద్వారా బొగ్గు ఉత్పత్తి చేస్తున్నందుకు ఎంతో మెచ్చుకుని వారిని అభినందించినప్పుడు అచ్చటవున్న ప్రతి కార్మికుని మొహం మీద చిరునవ్వు చిందులాడింది.

అప్పటినుంచి, నేటివరకు రాష్ట్రపతి పేరు వినబడగానే అచ్చటి కార్మికులు ఆయన తమను స్వయంగా అభినందించిన విషయాన్ని వెంటనే స్ఫురణకు తెచ్చుకుంటారు.

ఇటీవలనే ఆరోగ్యమును కోల్పోయి తిరిగి స్వస్థతి చేకూర్చుకుంటున్న మన ప్రియతమ రాష్ట్రపతికి భగవంతుడు ఆయురారోగ్యములు సర్వదా ప్రసాదించాలని మనం ప్రార్థించుదాం."

సింగరేణి గనులను దర్శించినప్పుడు బొగ్గుగని కార్మికుని హంగులలోవున్న రాష్ట్రపతి.

శ్రీ యం. కే. మూర్తి

స్వాతంత్ర్యం పొందిన 14 వ ఏట:

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

స్వాతంత్ర్యం పొందిన పద్నాల్గవ ఏట ఆంధ్రప్రదేశ్ అన్నిరంగాలలోను గమనార్హమైన అభివృద్ధి సాధించింది రు 183.5 కోట్లు ఖర్చుయిన రాష్ట్ర ద్వితీయ ప్రణాళిక 1961 మార్చినెలలో సమాప్తమైనది విభిన్న ప్రణాళికా పథకాలు నిర్ణీత లక్ష్యాన్ను సారం సంతృప్తికరంగా లక్షయం జరిగాయి ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో మహోన్నత లక్ష్యాలతో కూడుకున్న తృతీయ ప్రణాళిక ఆరంభమైంది. దీని వ్యయం రు.305 కోట్లు.

రాష్ట్ర ద్వితీయ ప్రణాళికకు మొదట్లో యీ ప్రణాళికావ్యయం రు. 175.74 కోట్లు అయినప్పటికీ రు. 183.5 కోట్లు ఖర్చు పెట్టబడినాయి. అంటే యీ ప్రణాళిక క్రింద నూటికి 104 వంతుల విజయం సాధించబడిందన్నమాట. ఇది నిజంగా గర్వించదగ్గ విషయం. రెండవ ప్రణాళిక వాలుగు సంవత్సరాలలోనే 11 33 లక్షల టన్నుల ఆహారం అధికంగా ఉత్పత్తి చేయబడినది భారీ, మధ్యరకం, చిన్నరకం నీటి వనరుల పథకాలక్రింద 8—03 లక్షల ఎకరాల విస్తీర్ణంలో నీటి పారుదల సౌకర్యం కల్పించబడినది. విద్యుదుత్పాదన శక్తి 1,30,570 కిలోవాట్లకు పెరిగింది. కొత్తగా 1708 గ్రామాలకు, పట్టణాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం విస్తరించబడింది

మూడవ ప్రణాళిక 1961 ఏప్రిల్‌లో ఆరంభమైంది. దీని వ్యయం రు. 305 కోట్లు.

ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయిక రాష్ట్రం కాబట్టి ప్రణాళిక వ్యయంలో అధిక మొత్తాన్ని (రు. 76 23 కోట్లు) నీటి వనరుల పథకాలకు కేటాయించారు. వ్యవసాయం, నీటి వనరుల అభివృద్ధి పథకాలకు రు. 149 31 కోట్లు అంటే పూర్తి వ్యయంలో 48.95 శాతం మొత్తం కేటాయించారు. పోతే విద్యుచ్ఛక్తి పథకాలకు రు. 64.94 కోట్లు ప్రత్యేకించారు. మొత్తం ప్రణాళికా వ్యయంలో ఇది నూటికి 21.29 వంతులు.

పంచాయతీరాజ్యం

సమాజాభివృద్ధిరంగంలో ఆంధ్రప్రదేశ్ ముందంజ వేస్తున్నది. 23,144 గ్రామాలలో 220 68 లక్షల జనాభాలో కూడుకున్న 352 బ్లాకులలో యీవాడు సమాజాభివృద్ధి కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నది. సుమారు 78,532 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో యీ బ్లాకులు విస్తరించి వున్నాయి పంచాయతీ రాజ్య పథకం క్రింద ఇప్పటివరకు 293 బ్లాకులలో పంచాయతీ సమితులు నెలకొల్పారు ఈనాడు అనేక ప్రణాళికా పథకాలను పంచాయతీ సమితులు అమలు పరుస్తున్నాయి గ్రామస్థాయిలో పరిపాలనా వ్యవహారాలలో ఇవి ప్రధానపాత్ర వహిస్తున్నాయి సమితులు స్థాపించబడిన 18 నెలల స్వల్ప కాలంలోనే విభిన్న రంగాలలో ఇనుమడించిన చైతన్యం కానవస్తున్నది. ఆంధ్రలోని పెద్దూళ్లు ప్రాంతాలలో కూడా గ్రామ పంచాయతీలను స్థాపించడానికి ప్రభుత్వం నిశ్చయించింది ఈ సందర్భంలో ప్రారంభ పనులు ముగించడానికి 18 మంది డివిజనల్ పంచాయతీ అధికార్లను నియమించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ మూడు సంవత్సరాలక్రితం స్థాపించబడినది. ఈ కొద్దికాలంలో కార్పొరేషను ఆంధ్రప్రాంతంలో రోడ్డు రవాణా జాతీయకరణకూ, తెలంగాణాలో సర్వీసుల లభివృద్ధికి అనేక పథకాలు చేపట్టింది. పశ్చిమ గోదావరి జిల్లాలో జాలీయకరణ కార్యక్రమం పూర్తైంది ఇప్పుడు యీ పథకం గుంటూరు జిల్లాకు, విస్తరించబడినది. కార్పొరేషను నిర్వహణకు సంబంధించి అనంత రామకృష్ణన్ కమిటీ చేసిన సిఫార్సులు పరిశీలనలో ఉన్నాయి

పారిశ్రామికాభివృద్ధి

భారీ, మధ్యరకం పరిశ్రమలను అభివృద్ధి పరిచే నిమిత్తం, ప్రభుత్వం 1960 డిసెంబరులో ఒక కోటి రూపాయల పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ను నెలకొల్పింది కొత్తగూడెం, విశాఖపట్నంలో రెండు ఎరువుల ఫ్యాక్టరీలు ప్రైవేటు రంగంలో స్థాపించబడుతున్నాయి కొత్తగూడెం ఫ్యాక్టరీలో యూరియా, విశాఖపట్నం ఫ్యాక్టరీలో అమోనియం సల్ఫేటు ఉత్పత్తి చేస్తారు. సనతునగర్‌లో రు. 10 కోట్ల వ్యయంతో సింథటిక్ మందులు కర్మాగారాన్ని స్థాపించడానికి భారత ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది. హైదరాబాదుకు ఇరవైమైళ్ళ దూరంలోవున్న రామచంద్రపురంవద్ద కేంద్ర ప్రభుత్వం భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని స్థాపించవచ్చని ఆశించబడుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో నిర్దిష్టంగావున్న అపారమైన ఖనిజ సంపదను వెలికితీసి సక్రమంగా వినియోగంలోనికి తేవడానికి 1961 మార్చి నెలలో ప్రభుత్వం రు. 50 లక్షలతో ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ను నెలకొల్పింది అగు పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషను కూడా ఇటీవల స్థాపించబడినది అగు పరిశ్రమల అభివృద్ధికి యీ సంస్థ కృషి చేస్తుంది 1960—61 వ సంవత్సరంలో మరోరెండు పారిశ్రామిక ఎస్టేట్లు నెలకొల్పబడినాయి రెండవ ప్రణాళికలో పారిశ్రామిక ఎస్టేట్లకు రు. 125.00 లక్షలు మొత్తం వెచ్చించబడింది

రాష్ట్రానికి గర్వకారణమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం నిర్ణీత కార్యక్రమం ప్రకారం కొనసాగుతున్నది ఆనకట్ట రాయని సుమారు మూడింట ఒకవంతు పూర్తయింది. భూగర్భ కాలువలు, వంతెనల నిర్మాణం, కాలువలవద్ద సారంగాల త్రవ్వకం నిర్ణీత కార్యక్రమానుసారం చేపట్టబడింది. 1965—66 వ సంవత్సరం నాటికి కాలువలు పనిచేయనారంభించవచ్చని ఆశించబడుతున్నది. 1961 జూన్ మాసాంతం వరకు యీ ప్రాజెక్టుపై రు 40—78 కోట్లు ఖర్చు చేయబడినాయి.

అభ్యుదయానికి విద్యుత్ సంపద అత్యావశ్యకం. రెండవ ప్రణాళికలో రు. 3285.76 లక్షల అంచనా వ్యయంతో చేపట్టబడిన 12 విద్యుచ్ఛక్తి పథకాలో మాన్‌ఖిండ్, ఎగువ సీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకాలు, తెలంగాణా థర్మల్ పథకం ముఖ్యమైనవి. ఈపథకాలు అమలుపరచబడటంతో రాష్ట్రంలో విద్యుదుత్పాదనశక్తి 128,820 కిలోవాట్లకు పెరగవచ్చని అంచనా. 1960—61 వ సంవత్సరానికి విద్యుచ్ఛక్తి తలసరి వినియోగం 15 యూనిట్లకు పెరగవచ్చని ఆశించబడుతున్నది. ద్వితీయ ప్రణాళికారంభంలో రాష్ట్రంలో 700 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సౌకర్యం ఉండగా ఇప్పుడు 3281 గ్రామాలకు ఈ సౌకర్యం విస్తరించబడినది

వ్యవసాయాభివృద్ధి

రెండవ ప్రణాళికా కాలంలో వివిధ వ్యవసాయాభివృద్ధి పథకాలు అమలుపరచబడిన ఫలితంగా 1960—61 వ సంవత్సరం ముగింపునాటికి రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 70 64 లక్షల టన్నులకు పెరిగింది. "సాంద్ర వ్యవసాయ పథకం"గా వ్యవహరించబడుతున్న "తీవ్రతర జిల్లా వ్యవసాయ పథకం" 1960 డిసెంబరు నెలలో పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రారంభించబడింది ఈ పథకం మొదలు పెట్టిన తొలి ఋతువులోనే విజయవంతమైన ఫలితాలనిచ్చింది ఇతర ప్రాంతాలలోకంటే యీ పథకం అమలు పరిచిన ప్రదేశాలలో ఎకరానికి 3 బస్తాల (498 పౌనులు) ధాన్యం అధికంగా పండింది. మిరపకాయల ఉత్పత్తి ఎకరానికి 125 పౌనులు పెరిగినట్టు అంచనా. రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణ విద్యాలయ స్థాపనకు సంబంధించిన విషయాలు స్వీకరణం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

రాష్ట్రంలో అమలులోవున్న కీలక గ్రామ పథకాలు నాలవరకు ఎకగణాభివృద్ధి పథకాలె. ఇటువంటి 26 కీలక గ్రామ కేంద్రాలను లప్పటివరకు నెలకొల్పారు ఆంధ్రప్రదేశ్‌లో పశువులకువచ్చే పొరుడు వ్యాధి నివారణ కార్యక్రమం జయప్రదంగా కొనసాగించబడింది రాష్ట్రంలో మొత్తం 17 జిల్లాలో యీ రోగాన్ని పూర్తిగా అరికట్టారు. తక్కిన జిల్లాల్లో నివారణ చర్యలు తీసుకుంటున్నారు యునిసెఫ్ సహాయంతో

(8 వ పే చూడుడు)

శ్రీ సూర్య
గొప్ప రసాయనములు
మచ్చలు, మేహపొడలు, కుష్ఠువ్యాధులకు
రుజహరి
మేహమచ్చలు (ప్రారంభస్థితి)
రుజధ్వంసి
మేహపొడలు (ముదిరినస్థితి)
యోగరత్న
మచ్చలు మొదలు ముదిరినకుష్ఠు వ్యాధులవరకు గొప్పగా పనిచేయును
శ్రీ సూర్య ఆయుర్వేదనిలయం పిఠాపురం
ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ముఖ్యకేంద్రములలోనూ మా బ్రాంచీలు, ఏజన్సీలు కలవు



ఫిలిప్స్ పాపులరు B2CA09U
ఎసి/డిసి. బేసిక్ ధర రు. 135/-



ఫిలిప్స్ ఫిలిటా B3CA07U
3 బ్యాండులు, 5 వాల్వు
బేసిక్ ధర రు. 285/-
డ్యూటి రు. 23/-



ఫిలిప్స్ మయినరు B4CA07A
4 బ్యాండులు-6 వాల్వు
బేసిక్ ధర రు. 375/-డ్యూటి రు. 30/-

9 ట్రాన్‌సిస్టరు రేడియో B4CA07T
రు. 440/- డ్యూటి రు. 70/-

1961
ఫిలిప్స్
నావోసోనిక్
రేడియోలు
నాదములో ఒక
నూతన ప్రపంచము

PHILIPS



ఫిలిప్స్ మాస్టరో B6CA86A
8 వాల్వు - డబుల్ స్పీకర్సు
బేసిక్ ధర రు. 825/-
డ్యూటి రు. 132/-



ఫిలిప్స్ ఇంటర్నేషనల్
B4CA87A-6 వాల్వులు-4బ్యాండ్లు
బేసిక్ ధర రు.460/-డ్యూటి రు. 73/-



ఫిలిప్స్ మేజరు డబుల్ స్పీకర్సు
B5CA86A - 7 వాల్వు
బేసిక్ ధర రు. 625/-
డ్యూటి రు. 100/-



ఫిలిప్స్ ట్రాన్‌సిస్టరు రేడియో
ఫిలిప్స్ B4CA96T
బేసిక్ ధర రు 565/-డ్యూటి రు. 90/-

అన్ని వన్నులు అదనము
ఏజంటులు లేని ఊరులలో, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో ఏజంటులు కావలెను.
అనుమతి పొందిన ఫిలిప్స్ రేడియో డీలర్లు - విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు:

టెలిగ్రాం: "సౌండ్" } వైజాగు రేడియో కో., { ఫోన్: 120 బ్రాంచి: 42
మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-1.

3
దివ్యమైన
గృహోపకరణములు
KAMCOS
వారివలన
మీ జీవితమునకు
కొత్త ఆనందము నిచ్చును







ఈ అత్యద్భుతమైన మూడు కొత్త ఉపకరణములను కామ్‌కోస్ వారు ప్రత్యేకముగా మీకొరకు తయారు చేసియున్నారు!
మీకు ఆనందంగా స్నానమాడుటకు, మీకు కామ్‌కోస్ ఆటోమేటిక్ స్టోరేజి వాటర్ హీటర్ గలదు. నమ్మకంగా 90 నుండి 190 F. డిగ్రీల వేడివరకు వేడినీరు పొంగుటకు వసతిగలదు.
మీకు వెంటనే వేడినీరు పొంగుటకు కామ్‌కోస్ వాటర్ బాయిలర్ గలదు. ఎప్పుడ మరిగే నీరుకు అదర్శమైనది.
కామ్‌కోస్ 16 mm సౌండ్ ప్రొజెక్టర్, సున్నితంగా, సులభమైన నిర్మాణము. చక్కగా పని చేస్తుంది. చాలాకాలం శ్రమ నీయకుండా పని చేస్తూ రక్షణగాయింది. విచక్షణాపరులకు తృప్తి పరిచేట్లు పరీక్షింపబడినది. విద్యాసంస్థలకు, ఫ్యాక్టరీలకు, క్లబ్బులకు, ప్రచారములకు, ప్రకటనలకు మిక్కిలి ఉపయోగపడగలదు.

తయారు చేయువారు:
Amco
ఆమ్‌కో ఇంజనీరింగ్ కార్పొరేషన్
ఇండస్ట్రియల్ ఎస్టేటు, గిండీ. మద్రాసు-32.

దక్షిణ ఇండియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మహమ్మద్ ఇబ్రహీం అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
7/8, మౌంట్ రోడ్డు, మద్రాసు-2. ఫోన్. 84081
113-హెచ్, బ్రిగేడ్ రోడ్, బెంగుళూరు. ఫోన్ 4853
3-8-524, కింగ్ కోఠి, హైదరాబాద్-1. ఫోన్ 4124

స్వాతంత్ర్య దినోత్సవ శుభసమయమున మా కాంతాదారులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వకమైన శుభాకాంక్షలు!

ఇంకుయొక్క ప్రవాహము అలోచనలకు సహాయము!

కృష్ణవేణి ఇంకు

అన్ని రకముల పెన్నులకుండి హాయిగా ప్రవహించునని పేరొందినది

నాణ్యమును నిరూపించెడు 151 మార్కుతో అమ్మబడుచున్నది

నేషనల్ ప్రొడక్ట్స్ సిండికేట్
292, మౌంట్ రోడ్, మద్రాసు-2

నమ్మకమైన
దంపుడుబియ్యం
శ్రీవిజయ
రైస్ కంపెనీలో
లభించును
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్ నెం. 704

Stanes
INSTANT
COFFEE

మిక్కిలి శ్రేష్ఠమైన
వెంటనే
తయారయ్యే కాఫీ

Stanes అరవై చంచాలు = అరవై కప్పులు

అచ్చమైన వెంటనే తయారగు కాఫీ
ప్రతి చోట లభించును

ది యునైటెడ్ కాఫీ వర్క్సు కంపెనీ లిమిటెడ్, కోయంబత్తూరు.

మేము ఎగుమతిచేయు దేశాలు.. 1



అమెరికా సంయుక్త రాష్ట్రాలు జనవరి '61 నుండి జూన్ '61 వరకు 5,90,000 జతల బూట్లను బాటా ఇండియా నుండి కొన్నది

Bata

రాష్ట్రాభ్యుదయసమీక్ష

(7-వ పేజీ తరువాయి)

హైద్రాబాదు, విజయవాడలలో పాల పరఫరా పథకాన్ని ప్రవేశపెట్టటం జరిగింది.

వైద్యం - ఆరోగ్యం - విద్య

రెండవ పంచవర్ష ప్రణాళికాకాలంలో రాష్ట్రంలో వైద్యవిద్య, ఆరోగ్య సిబ్బంది పెంపుదలకు చాలా కృషి జరిగింది.

ప్రభుత్వ నిర్వహణక్రింద రెండు వైద్య కళాశాలలనూ, ప్రయివేటు యాజమాన్యం క్రింద మరోరెండు వైద్య కళాశాలలను కొత్తగా తెరవారు

రాష్ట్రంలోని మొత్తం 8 వైద్య కళాశాలల్లోను ప్రస్తుతం 840 మంది విద్యార్థి విద్యార్థినులు చేర్చుకోవటానికి అవకాశం వుంది. అచిరభావిలో వీటిలో 1,000 మందికి అట్లు అభించగలవని ఆశించబడుతున్నది. తృతీయ ప్రణాళిక ముగింపు నాటికి ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలోను పడకల సౌకర్యం కనీసం 250 వరకు పెంచబడుతుంది. అలాగే ప్రతి తాలూకా కేంద్రం ఆసుపత్రిలో కూడా కనీసం 30 పడకలు ఏర్పాటు చేయటం జరుగుతుంది.

నిజాం ధర్మనిధి సహాయంతో హైద్రాబాదులో యిటీవలనే ఒక ఆర్థోపెడిక్ ఆసుపత్రి ప్రారంభించబడింది. దీని నాన్‌రికరింగ్ ఖర్చు రు. 30—00 లక్షలు. రికరింగ్ వ్యయం రు. 7—00 లక్షలు. ఇది పని చేయటం ప్రారంభించటంతో దేశమంతటిలోనూ ఇటువంటి ఆసుపత్రులలో ఇదే మొదటిది కాగలదు రాష్ట్రంలో విస్తరించబడిన సోషిక ఆహార పథకాన్ని అమలు పరచడానికి యునిసెఫ్ రు 2,17,000 ల మేరకు సాంకేతిక పరికరాల సహాయం ధన సహాయం చేసింది. 1960—61 వ సం. లో పశ్చిమ గోదావరి జిల్లాలోని 5 తాలూకాలలో మశూచికం నివారణకై ఒక పైలట్ పథకం అమలుపరచబడింది. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో పోలియో వ్యాధి నివారణకు గూడా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో తీవ్ర చర్యలు తీసుకున్నది.

మన రాజ్యాంగంలో నిర్దేశించిన ప్రకారం ఉచిత ప్రాథమిక విద్యావ్యాప్తికై వర్తమాన విద్యా సంవత్సరంలో షెడ్యూల్డు ప్రాంతాల మినహా రాష్ట్రవ్యాప్తంగా నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యా పథకం అమలుపరచబడింది. మాధ్యమిక విద్యావ్యాప్తికై ప్రభుత్వం 462 మాధ్యమిక పాఠశాలలను కొత్తగా తెరవడానికి మంజూరీ ఇచ్చింది. 1961—62 వ సం. లో ప్రస్తుత ఉన్నత పాఠశాలల్లోనూ, కొత్త వాటిలో నూ మాత్రంగా 385 తరగతులు తెరవడానికి కూడా ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది. కొత్త విస్తరణ పథకాలు అమలు జరపడానికి ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రు. 20—00 లక్షలు, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు తలా రు. 10—00 లక్షలు ప్రభుత్వం గ్రాంటుగా ఇచ్చింది

విశాఖపట్నం, తిరుపతిలో రెండు పాలిటెక్నిక్‌లు తెరువబడ్డాయి. ఇవిగాక ఎగ్జిబిషన్ కమిటీ ఆధ్వర్యాన హైద్రాబాదులో ఒక బాలికల పాలిటెక్నిక్, శ్రీకాకుళంలో ఒక పాలిటెక్నిక్, కాకినాడలో బాలికల పాలిటెక్నిక్ కూడా యీ సంవత్సరంలో తెరవబడతాయి.

భూసంస్కరణలు

రాష్ట్రంలో ఒక వ్యక్తి ఎక్కువలో ఎక్కువ ఎంత భూమిని తన పట్టాలో పెట్టుకొనవచ్చునో నిర్దేశిస్తూ, ప్రభుత్వం 1960 వ సం. లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. నిర్మల్, చెన్నూరు, సిద్దిపేట, కామారెడ్డి తాలూకాలలోని 359 గ్రామాలలో సుమారు 8.03 లక్షల ఎకరాల విస్తీర్ణంలో కమతాల ఏకీకరణ పథకం అమలు జరుపబడింది

ప్రభుత్వ బంజరుభూముల పంపిణీ పథకంక్రింద బంజరు భూములను, భూహీనులేని ప్రజలకు పంచిపెట్టింది

బంజరు భూములసర్వే, రిక్లమేషన్ కమిటి నివేదికను పరిశీలించిన తర్వాత పెద్ద పెద్ద భూకమతాలలుంటె 250 ఎకరాల ఏక ఖండాలను పంచిపెట్టకుండా వుంచి భూహీనులేని బీదలు సహకార పద్ధతిలో సాగు చేసుకొనేందుకు వాటిని ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ పునర్వ్యవస్థీకరణ ఫలితంగా అన్ని హంగులతో కూడిన 19 సమాచార కేంద్రాలు, జిల్లా కొకటి చొప్పున స్థాపించబడ్డాయి. హైద్రాబాదులో రాష్ట్ర సమాచారకేంద్రం ఇదివరకే స్థాపించబడినది. రాష్ట్రంలోని 20 జిల్లా పౌర సంబంధాల శాఖాధికార్లూ, రాష్ట్ర రేడియో ఇంజనీర్లు, సమాచార శాఖ ఆధీనంలోకి మార్చబడ్డారు మూడు ప్రాంతీయ యాత్రిక సమాచార కేంద్రాలను, విశాఖపట్నం, వరంగల్, తిరుపతిలలో నెలకొల్పారు.

ప్రభుత్వంలో తెలుగు భాష

ప్రజలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి తాలూకా స్థాయిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు భాషను ప్రవేశపెట్టడానికై కొన్ని జిల్లాలలో లోగడ అమలు పరచిన పథకాన్ని యీ సంవత్సరం మరో 6 జిల్లాలకు విస్తరించడం జరిగింది. దీనితో రాష్ట్రమంతటా యీ పథకం అమలోనికి వచ్చింది. తెలుగురాని ప్రభుత్వ ఉద్యోగులకొరకు తెలంగాణాజిల్లాలన్నింటిలోనూ తెలుగు తరగతులు నడపబడుతున్నవి.

రాష్ట్రంలోని వెనుకబడిన జాతుల అభివృద్ధికి శ్రద్ధ తీసుకోబడుతున్నది. విశాఖపట్నంలోని ఆంధ్ర కొండజాతుల సహకార ఆర్థిక, అభివృద్ధి కార్పొరేషన్ పరిధిలోనికి యీ జిల్లాలోని శృంగవరపుకోటనూ, శ్రీకాకుళంజిల్లాలోని సాలూరునూ, తూర్పు గోదావరి జిల్లాలోని ఎర్లవరం గ్రామాలను కూడా తేవడమైనది దీనివల్ల 10,000 కొండ జాతుల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఏజెన్సీ ప్రాంతం మొత్తాన్ని కూడా యీ కార్పొరేషన్ పరిధిలోనికి తేవడమవుతున్నది.

సహకార సంఘాలు

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రాథమికస్థాయిలో 775 భారీ సహకార సంఘాలను స్థాపించి తద్వారా సహకార పరపతి విధానాన్ని పునర్వ్యవస్థీకరించడానికీ, పట్టిష్ఠం చేయడానికి తలపెట్టబడింది ప్రస్తుతం పని చేస్తున్న చిన్న సంఘాలను, అవి సంతృప్తికరంగా పనిచేయునట్లు పటిష్ఠం చేయడానికి కూడా తలపెట్టబడింది. వీటి ద్వారా 1960—61 వ సంవత్సరం ముగింపునాటికి అధికాహారోత్పత్తి నిమిత్తం రు. 19 కోట్లు మేరకు స్వల్పకాలిక, మధ్యకాలిక, దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వడానికి ఉద్దేశించబడింది.

గ్రామీణప్రజల సహాయార్థమై యీ సంవత్సరం రెండు ఉద్యోగ సమాచార, సహకార బ్యూరోలు తెరవబడ్డాయి. కాకినాడ, విశాఖపట్నం, వరంగల్లులో మూడు వృత్తి నలహా సంస్థలు తెరవారు 1961 సెప్టెంబరునుంచి చిత్తూరు, కర్నూలు, పశ్చిమ గోదావరి, నల్లగొండ జిల్లాలకు కూడా ఉద్యోగ సమాచార సేకరణ పథకం విస్తరించబడినది.

ఏలేశ్వరం ప్రాంతంలో పురావస్తుశాఖ 1960—61 వ సం. లో కేంద్రం సహాయంతో త్రవ్వకాలు జరిపింది. ఈ త్రవ్వకాలలో బయల్పడ్డ విగ్రహాలు, శిల్పాలు, నాణేలు మొదలైన వస్తు నిచయాన్ని హైద్రాబాదులోని ఒక శాలలో భద్రపరిచారు. "ఏలేశ్వర మంటపం" అనే యీ శాలకు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి డా. హుమయూన్ కబీర్ గత మే నెలలో ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్రదేశం, ఆంధ్రప్రజల మహోన్నతినిచాటు చారిత్రిక ఆధారాలు కొని ఏలేశ్వరం త్రవ్వకాలలో దొరికిన వస్తు సంపదవల్ల లభించాయి

రిపాలనా సంస్కరణ

పరిపాలనా యంత్రాంగాన్ని సంస్కరించడానికై రాష్ట్రస్థాయిలో మియమించబడిన పరిపాలనా సంస్కరణల సంఘం 1960 నవంబరులో నివేదిక సమర్పించింది. ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పడిన మంత్రి వర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులను పరిశీలిస్తున్నది. అవినీతి నిర్మూలన చర్యలను పటిష్ఠం చేయడానికి ప్రజలు పదే పదే చేస్తున్న విన్నపాలను పురస్కరించుకొని ప్రభుత్వం రాష్ట్రరాజధానిలోనూ, జిల్లాలలోనూ వేరు వేరుగా తగు సిబ్బందితో అవినీతి నిర్మూలన శాఖలు తెరిచింది. రాష్ట్రంలో ప్రస్తుతం అమల్లోవున్న వివిధ శాసనాలను పరిశీలించే నిమిత్తం రిటైర్డ్ హైకోర్టు జడ్జి అధ్యక్షతన ప్రభుత్వం రాష్ట్ర శాసన క్రోడీకరణ సంఘాన్ని నియమించింది. 1961 ఆగస్టు లగాయతు రెండు సంవత్సరాలపాటు ఈ సంఘం పనిచేస్తుంది.

భావైక్యతా సాధన

(5 వ పేజీ తరవాయి)

మాట్లాడటం ఫాషన్ అయిపోయింది. కాని భారత సంస్కృతి విలువను ఏకోన్ముఖం చేసేందుకు శ్రద్ధచూపలేదు. కల్పిత పరిస్థితులలో మన విశ్వవిద్యాలయాలు మనల పూర్తిగా కృతికృత్యులను చేయలేదు. మన పాఠశాలలు, విశ్వవిద్యాలయాల సిలబస్‌లు విశ్వాంతర విషయాల నేలుకొనేందు కుపయోగపడే సాంకేతిక దృక్పథంలో వున్నవి. దుర్ముఖ: గాలితో నిండిన గగనానికి ప్రతిగా మన సేషనల్ లేబరేటరీ కార్యక్రమం దృక్పథం వుంగి.

భావైక్యతను నిర్లక్ష్యం చేసిన ఫలితాలు మనం యిప్పుడు అనుభవిస్తున్నాము. ఎటుచూచినా ఐక్యతావసరం కనపడుతున్నది భావైక్యతా సమస్యను పరిష్కరించడానికి వివిధ సాయిలలో సంఘాలను నియమించాం. ఫలితముంటుందని ఆశిద్దాము. ఐతే నే నొక మాట హెచ్చరించాలి. పరిష్కరించడానికి ముందు సమస్యను పూర్తిగా తెలుసుకోవాలి.

భారత్ తిన స్వదేశమని ముస్లింభావిస్తున్నారా? అలా భావించక పోతే హిందూ ముస్లింలమధ్య భావైక్యత ఎలా వుంటుంది? భారత్ తిన తండ్రి తాతల దేశమనే భావాన్ని ఒకముస్లింలో ఎలా కల్పించాలి? శంకరాచార్య- రామానుజ — ఈ యిద్దరు మహానుభావులు మాతృదేవతిక్షణాదినుండి ఈ తరహిందూ దేశానికి వచ్చారు. వారి సిద్ధాంతాలను ఉత్తరాది ప్రజలు అంగీకరించి ఆమోదించారు. అదే భావంతో ఈ తరాదికి చెందిన మహాపురుషులను దక్షిణాది ప్రజలు భావిస్తారా? భావించక పోతే అలాంటి అభిప్రాయాన్ని ఎలా కల్పించాలి? నిజాయితీతో సమాధానాలు వెదకాల్సిన ప్రాథమిక ప్రశ్నల్లో ఇవి కొన్ని.

మనం చేయాల్సిన పనులు చాలా వున్నవి. అయితే వాటన్నిటి కంటే భావైక్యత కల్పించడం ముఖ్యమని భావిస్తాను. భావైక్యతి కల్పించ మంటే వివిధరకాల భారతప్రజలను ఒక్క భారత జాతిగా చేయడమే. ఐచ్ఛికంగా త్యాగం చేసేందుకు ప్రేరేపించే ఒక లక్ష్యాన్ని, కొన్ని విలువలను ప్రజల ముందుంచడం. పాశ్చాత్య దేశాల చిహ్నమైన 'హాట్' ఈ లక్ష్యానికి పునాది కాకూడదు. ఒకరిపై ఒకరు ఆధారపడి జీవించడం, అందరి సహకారం, అందరి శ్రేయస్సు అనే భారతీయ దృక్పథం ఈ లక్ష్యానికి పునాది కావాలి.

ఏ జిల్లాకు వారవచ్చును

Rabil (Regd.) TOOTH POWDER

రక్తి ఒడుకు రబిల్ అని పిలవగలరు

రబిల్ పండ్ల పొడి

పయోరియా మొదలగు వ్యాధులు రాకుండా కాపాడి దంతములు తళతళ మెరయునట్లు చేయును.

½ టిన్ను 10nP. టిన్ను 20 nP.

నేడే ఒక ప్యాకెట్టును కొని వాడండి.

దుర్గా కెమికల్ యండస్ట్రీస్, ప్రొప్రయిటరు: పొలన రామారావు, పెజ్జివారివీధి, విజయవాడ-1.

ఏ వింటు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మాఆఫ్ సెట్ క్యాలండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. మంచిక మీషన్ యివ్వబడును. వివరాలకు వ్రాయండి:

AJANTA ART CALENDAR MFG CO
Post Box No. 255, MADRAS-1.

నారసింహ లేహ్యం

బంగారు చేరినది. మేహము నాక్కాక నిస్సత్తువ మొలి నాటినిహరించి-చివీర్యవృద్ధిని-ధాతువృద్ధిని బలమును కలిగించులలో అమోఘమయినది-2 డబ్బీలకు చాలును 20 తులముల డబ్బీ రు. 3-8-0.

రోజా పుష్ప లేహ్యము

అజీర్ణము, గర్భవాతము, మలబద్ధము మొలి వాటిని హరించి చక్కగా కాలవిరోచనమును కలిగించును—15 తులి డబ్బీ రు. 1-4-0 పోస్టేజి-ప్రత్యేకము అన్ని ఔషధములకు క్యాట్లాగు క్యాలండరుగు ఉచితము—

పి. శి. వి. అండు కో, ఆయుర్వేద సమాజం, పెరికోపి. నెల్లూరు జిల్లా.

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు

లోధ్ర

కేవరి కుటీరం
ప్రైవేట్ లిమిటెడ్
తిరువళ్ళూరు, మద్రాసు

ఆంధ్రప్రతినిధులు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ పిఠాపురం



ఈ భవనము మద్రాసులో మా కార్యాలయములో ఒకటి

మీరు మద్రాసులో ఎక్కడ వున్నా, మీకు సమీపంలోనే పరిచయమైన మా బ్యాంకి బ్రాంచి మీకు సహాయం చేయ సిద్ధంగా వుంది.

- 24 స్థానిక కార్యాలయములు మీ అవసరములకు తగినట్టి పని వేళలతోను మరియు
- 118 ఇతర బ్రాంచీలు ఇండియాలోను విదేశాలలోను గలవు.

మీ అవసరములన్నియు శ్రద్ధతో గమనించబడును. మీకు దగ్గరగా నున్న బ్రాంచికి, స్వయంగా వెళ్ళి గాని లేక వ్రాసి గాని మీకు అవసరమైన వివరాలను తెలిసికొనండి. జ. ఎస్ సుందరం, సెక్రటరి.

ది ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు. ఇండియన్ ఛేంబర్ బిల్డింగ్స్. మద్రాసు-1

V88-16

దగ్గుతో సతమతమవుతున్నవుడు

- తక్షణమే పనిచేస్తుంది.
- ఉద్రేకమును చల్లపరుస్తుంగి
- శ్వాసనాళాల్లో గట్టిపడ్డ కఫమును సడలిస్తుంది
- ఊపిరి సులువుగా తీసికొనేట్టు చేస్తుంది
- దగ్గు నేర్పరుచు కారణాలను తీసేస్తుంది.



బెంగాల్ ఇమ్యూనిటి కంపెనీ లిమిటెడ్
కలకత్తా-13

NM 4-TEL

అత్యుత్తమ మోటారు ఆయిలు మీరు వెచ్చించే ధనానికి... ఈ ఆయిలు శక్తి నష్టాన్ని 50% వఱకు తగ్గించి వేస్తుంది

కొత్త మల్టిగ్రేడ్

(ఇది బ్రాండు పదలదు!)

ఈ కొత్త ఆయిలు శక్తినష్టాన్ని సగంవరకు తగ్గించి వేస్తుంది. ఇంజను లూబ్రికేషనులో, ఈదశాబ్దానికి ఇది అతిముఖ్యమైన ముందడుగు అని నిపుణులు అంటున్నారు. సంవత్సరాల పరిశోధన, ప్రయోగశాలలో పరీక్షలు, 12½ లక్షల మైళ్ల రోడ్డుమీద పరిశోధనలు-వీటి మూలంగా సాధ్యపడింది కొత్త షెల్ X-100 మల్టిగ్రేడ్.

మల్టిగ్రేడ్ మూలంగా మీ కారుకు చేకూరేలాభాలు. ఈ కొత్త ఆయిలు మీ ఇంజన్ను శుభ్రంగా వుంచుతుంది అంటే:

★ సత్వర స్టార్టింగ్
★ త్వరగా వేగాన్ని అందుకోవడం
★ లీటరుకు మరికొన్ని కిలోమీటర్లు
★ బేటరీ ఇంకామరికొన్ని రోజులు వస్తుంది
★ ఇంజను జీవితం పెరుగుతుంది
★ ఇంజనును పూర్తిగా ఓవరాలు చేసే గడువు పొడిగించవచ్చు

కొత్త షెల్ X-100 మల్టిగ్రేడ్‌లో బాగ్గులేదు. మీ దబ్బుకు దీనిని మించిన మోటారు ఆయిలు దొరుకదు. అదిలోకాస్త ఖర్చు హెచ్చినా, ఇంజను జీవితాన్ని బాగా పెంచడంమూలంగా ఆఖరుకు చవుక అనిపిస్తుంది.



పైన 'ఎ' లో మామూలు ఆయిలు బొట్టును ఒదిలింది. 'బి' లో, కొత్త షెల్ X-100 మల్టిగ్రేడ్ ఎలుపంతే మారకుండా వరలేదు కొత్తకాక్షలో శక్తినష్టాన్ని ఇది సగంవరకు తగ్గించగలదు. బొట్టు నిల్చివున్న కాక్షలో శక్తి లేకి సమకూడుతుంది

అత్యుత్తమ ఫలితాల కోసం అయిలు తీసివేసి, శుభ్రంచేసి - కొత్త షెల X-100 నింపండి' మల్టిగ్రేడ్—మీ దబ్బుకు దీనిని మించిన మోటారు ఆయిలులేదు. దీనిని మీకు అందచేసేవారు బ్యాడ్జెర్.



మైన్హాట్టన్ సెంట్రల్‌లోని హాలోయ్‌కీలో మున్సిపల్ కార్-పార్కింగ్ స్థలంవద్ద వరుసగా కొన్ని మీటర్లను పెట్టారు. దుకాణాలకు వచ్చేవారికి, ప్రేక్షకులకుగాను వీధి మలుపులలో ఇటువంటివి నగర పథక రచనా విభాగం వారు ఏర్పాటు చేశారు.

* అమెరికాలో ట్రాఫిక్ రద్దీ *

"మరపోలీసుల"తో డ్రామాటు

అమెరికాలో వేలకొద్ది స్థలాలలో పార్కింగు మీటర్లు అమర్చబడి ఉన్నవి ఈ మీటర్లలో లక్షలాది కార్లు ఆసాములు చిన్న నాణాలు వేస్తుంటారు. ఈ మీటర్లు మరపోలీసుల్లాగా పనిచేస్తుంటవి ఇప్పుడు ఈ మర పోలీసులకు అమెరికాలో కార్లు ఆసాములంతా ఆలవాటుపడిపోయారు.

1935 లో తొలిసారిగా ఓక్లహామా నగర వీధుల్లో ఈ పార్కింగు మీటర్లను వుంచ దాకా అమర్చారు. పత్రికా సంపాదకుడూ, లాయరు అయిన స్వర్గీయ కార్లవెజ్ కృషి ఫలితంగా ఈ మరపోలీసులు అవతరించారు. వీటి సహాయంలో రద్దీ నగరాలలో హెచ్చు కార్లను పార్కు చేసుకోటానికీ, పురపాలక సంఘాలకు అదనపు రాబడి అవకాశం కలిగించటానికి వీలు కలుగుతుందనే దృష్టితో ఈ పద్ధతి కనుగొనబడింది.

తొలిసారిగా ఏర్పాటుచేసిన ఈ మీటర్లు విజయవంతం కావటంతో వీటికి గిరాకీ బాస్తి అయింది. ఒక్క రాత్రిలోనే దీని ప్రభావం దేశమంతా వ్యాపించింది. ఈనాడు అమెరికాలో 4000 పట్టణాలలో 20 లక్షలకు పైగా ఈ మీటర్లు ఉన్నవి. ఇంకా 87 ఇతర దేశాలలో ఇటువంటివి లక్షలాది మీటర్లను అమర్చుకొన్నారు.

హెచ్చు కార్లకు పార్కింగు సదుపాయాలు కల్పించటంలోనూ, ట్రాఫిక్ రద్దీ తగ్గించటంలోనూ ఈ మర పోలీసులు సాధించిన సాంకేతిక విజయాల పట్లనే కాకుండా ఇందువల్ల పురపాలక సంఘాలకు వస్తున్న అదనపు ఆదాయం పట్ల కూడా స్థానికాధికారులు హర్షం వెల్లడించారు.

ఈ మీటర్ల ద్వారా అమెరికాలో మునిసిపల్ ఆదాయం ఏకేటి నాణాల రూపంలో 62 కోట్ల రూపాయలదాకా వచ్చింది.

శాన్‌ఫ్రాన్సిస్కో పార్కింగ్ అథారిటీ ఇటీవల జరిపిన సర్వే ఫలితంగా పెద్ద నగరాలలో 25 నయాపైసల మీటర్ల నుంచి 50 నయాపైసల మీటర్లను ఏర్పాట్లు చేస్తున్నట్లు తేలింది. కొన్ని నగరాలలో ఇంత కంటే హెచ్చు రేట్లు పెట్టారు.

వీటిలో ముఖ్యంగా రెండు రకాల మీటర్లు ఉన్నవి. ఒకరకం, ఆటోమాటిక్ విధానం నాణెం వేయగానే ఇది దానంతట అది పని చేస్తుంది రెండవది. నాణెం వేసిన తర్వాత డ్రైవరు లివర్ నొక్కాలి. ఈ రెండు రకాల మీటర్ల మీదా, ఎంత వ్యవధికి ఎంతెంత డబ్బు వేయాలో కూడా వ్రాసి ఉంటుంది

పార్కింగుకు మీటరులో వేసిన డబ్బుకు సరిపడిన కాలం పూర్తికాగానే మీటరులోని ముల్లు, నున్న మీదికి వస్తుంది ఎర్రని వైలెట్ బెండా బయటికి వస్తుంది అప్పుడు వెంటనే డ్రైవరు కారును అక్కణ్ణుంచి తోలుకపోనైనా పోవాలి లేక మీటరులో మరొక నాణాన్నయినా వేయాలి. ఈ రెండూ చేయకపోతే అతనిపై జరిమానా పడుతుంది. మీటరు ఖరీదు 240 నుంచి 430 రూపాయలదాకా ఉంటుంది ఒక ఏడాదిలో దాని పెట్టుబడి దానికి వచ్చేస్తుంది అవసరమైనప్పుడు మరామత్తులు చేయిస్తూంటే ఒక్కొక్క మీటరు 20 సంవత్సరాలదాకా పని చేస్తుంది 1936 లో లాంగ్‌బీచ్ (కాలిఫోర్నియా) లో నెలకొల్పిన 600 మీటర్లు ఇంకా పని చేస్తూనే ఉన్నవి.

ఈ మీటరుకు వచ్చే ఆదాయం ఎట్టం క్రమాలాం, స్థలాల రద్దీని బట్టి ఉంటుంది అర్థవార్షిక ఆదాయం ఎంపిదించిన మీటర్లలో ఒకటి, బ్రాడ్‌వే(బ్రెజ్‌వేలో పబ్లిక్ యుటిలిటీ కలెక్షన్ కార్యాలయం ఎగ్గిర ఉన్నది 15 నిమిషం పార్కింగుకి 25 నయాపైసలు చొప్పున ఏడాదికి 1220 రూపాయల ఆదాయం వచ్చింది. అలాస్కా వంటి జనసమ్మర్దంలేని ప్రాంతాలలో సైతం ఈ మీటర్లకు మంచి ఆదాయమే వస్తున్నది కొరియాన్ ప్రాంతంలో ఉన్న 35 మీటర్లకు సగటున ఒక్కొక్క దానికి తొలి సంవత్సరాలలో సాలుసరి ఆదాయం రు. 303 రూపాయలు ఉన్నది

ఈ మీటర్లకు ఒక్కొక్కదానికి సంవత్సరానికి 400 నుంచి 430 రూపాయల ఆదాయంలోబాటు పరిమానాల రూపేణా 20 శాతం లేక ఏడాదికి 80 రూపాయలు అదనపు ఆదాయం వస్తున్నది. అంటే ఒక సామాన్యమైన బస్తీలో ఒక్కొక్క మీటరుకు సాలుసరి ఆదాయం 480 రూపాయలన్నమాట ఒక్కొక్క సామాన్య బస్తీలో 400 మీటర్ల దాకా ఉంటవి కాబట్టి, వీటిమీద మొత్తం సాలుసరి ఆదాయం 1,90,000 రూపాయల దాకా ఉంటుంది ఖర్చులు మొత్తం ఆదాయంలో 15 శాతం పోను నికరాదాయం 1,60,000 రూపాయలుంటుంది

2800 అమెరికన్ పట్టణాలలో ఇటీవల జరిపిన సర్వేలో ఈ మీటర్లద్వారా వచ్చిన ఆదాయంతో పురమందిర నిర్మాణం, అగ్నిమాపక దళాలకు కావలసిన సాధన సామగ్రి, బోట్లు, నిలచే ప్లాట్‌ఫారాలు, జైళ్ళ నిర్వహణ ఖర్చులు, ప్రత్యేక ఉపాధ్యాయులకు వేతనాలు, అగ్నిమాపకదళం, పోలీసు శాఖ నుంచి రిటైరు అయినవారికి పింఛన్‌లున్నవంటంటివాటికిదనయోగపడుతున్నదనితేలింది.

పార్కింగు మీటరు నిర్వహించే పనులు చేసే పోలీసులను తగ్గించుకొని మీటర్లను పని చేయించే "మీటరు మెయిడ్లు" ను నియమించుకొనే పురపాలక సంఘాల సమ్యా నానాటికి పెరిగిపోతున్నది. "మీటర్ మెయిడ్లు" పార్కింగు మీటర్లను లనికీ చేస్తూ, వాటిలోని డబ్బు తీస్తూ, వైలెట్ పన్ టిక్కెట్లు వ్రాసే యువతులు ఈ యువతులు యూనిఫారంలో పనిచేస్తుంటారు కాకో(టెక్సాస్) వంటి కొన్ని పట్టణాలలో ఈ మెయిడ్లు యాంత్రిక సహాయం చెప్పేవని కూడ చెస్తుంటారు.

ఈ మీటర్ మెయిడ్ల దళం ప్రస్తుతం అమెరికాలో 120 పట్టణాలు, నగరాలలో 900 మంది దాకా ఉన్నది.

వచ్చే 25 సంవత్సరాలలోనూ ఈ పార్కింగు మీటర్లు దేశవ్యాప్తమైనప్పుడు వీటి నిర్వహణకు మరింతమంది పురుషులు, స్త్రీలు కావలసి రావచ్చు. నిరంతర ఏనాభా అభివృద్ధి, రద్దీ పెరుగుదల కారణంగా 1980 నాటికల్లా ఈ పార్కింగు మీటర్ల సంఖ్య నాలుగు రెట్లు పెరగగలదని అధికారులు భావిస్తున్నారు.

శ్రీ మేన్స్ స్పెర్‌బర్

పార్కింగ్ మీటరులో ఒక 'డైమ్' నాణెమును ఈ కౌరు యజమాని పెస్తున్నారు. అంటే గంటసేపు మీయన తన కారును నిలుపుకోవచ్చు. వ్యవధి పూర్తి కాగానే కారు తీసెయ్యకపోయినా, లేక మరో నాణెం వేసినా, ఈయనకు జుల్మానా విధించవచ్చు.

మెసర్సు ఎస్. ఎన్. రేడియో ఎలెక్ట్రికల్స్,
1-8-27/11, చిక్కడపల్లి, హైదరాబాదు-20.
వారిని ఆంధ్ర ప్రదేశ్ నందు
మా రీసా రేడియోలకు
డిస్ట్రిబ్యూటర్లుగా
నియమించితిమని ప్రకటింప మిక్కిలి సంతసించుచున్నాము.
కొబట్టి యిదిమొదలు, ఆంధ్రప్రదేశ్ నందలి వివిధ పట్టణములలో పైరేడియోల డీలరీషిప్ కోరువారందరు పైకంపెనీవారికి వ్రాయగోరడమైనది
రీసా కంపెనీ
ఆఫీసు: పి. బి. నెం. 3755, మౌంట్‌రోడ్, మద్రాసు-2.
Chari

కళింగ గొట్టములు
గాల్వనైజ్‌డ్ మరియు నల్ల రంగులలోను
బి ఎస్ ఎస్ 1387/1947 ననుసరించియు
1/2" నుండి 3" పరిమాణములలో ఎ & బి తరగతులవానికి
సాల్ జోన్ సోల్ ఏజెంట్లు
తెల్లసిమెంటు (వెంబనాడ్ బ్రాండ్) నకు
మద్రాసు, ఆంధ్రరాష్ట్రము, పాండిచ్చేరి రాష్ట్రములకు
డిస్ట్రిబ్యూటర్లు
మీకు కావలసిన గొట్టములకు ప్రత్యేక హక్కులు గల క్రింది డిస్ట్రిబ్యూటర్లను సంప్రదించండి:
మెసర్సు సౌత్ ఇండియా కార్పొరేషన్ (ఏ) ప్రైవేట్ లిమిటెడ్, పి.బి. నెం. 113, 6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
మెసర్సు ఎం. సి. సుందరరాజన్ అండ్ కంపెనీ, 290, లింగి చెట్టి వీధి, మద్రాసు-1.
ట్యూబ్ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్, 6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
పోస్టు బాక్సు నెంబరు: 223
VEMBANAD

108-247

మాగురించి మేమేగర్వపడుతున్నాము
నేడు బ్యాంకింగు ముఖ్యముగా పౌరుల ఉపయోగార్థమైనదిగా ఏర్పడినది. ఈ దిగ్విజయ సాధన స్నేహభావముతో చేయగల సహకారశీలపై ఆధారపడియుండును.
మా కాతాదారులు పెద్ద పెద్ద ఉత్పత్తిదారులైనా సరే, ఎగుమతిదారులైనా సరే లేక చిన్న చిన్న మొత్తములు రూ 5 లు సేవింగ్స్ బ్యాంకులో ఆదాచేసుకొనేవారైనా సరే తమ తమ వివిధ వ్యాపారాలకు స్నేహభావముతో కూడినసేవ ప్రాతిపదికగా గల సంస్థ ఐ. ఒ. బి. అని తెలుసుకో కలిగారు. ఇది మా ప్రగతియని మేము నమ్ముచున్నాము.
ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు: మద్రాసు
యమ్ సిటి. ముత్తయ్య
చైర్మన్
పి. ఏ. దొరైకన్ను
జనరల్ మేనేజర్

మన దేశంలోని అపారమైన సహజసంపదలను మన శక్తిసామర్థ్యాలనూ సద్వినియోగంచేసి అభివృద్ధిసాధించడానికి శాయశక్తులా కష్టపడి కృషి చేస్తున్నాము పారిశ్రామికంగా అభివృద్ధిసాధించి అగ్రగాములైన దేశాలన్నీ ఈ ఉద్యమంలో మనకి ధనం రూపేణా, సాంకేతిక శిక్షణసహాయ సహకారాల ద్వారా సహాయంచేస్తున్నాయి. నేడుకాకపోతే రేపైనా విదేశాలలోని మన తోటి ప్రజలలాగే మనంకూడా జీవన ప్రమాణాలను వృద్ధిచేసుకుని సుఖపడగలమని ఆశించవచ్చు. అది సాధించడానికి ఈ మహత్తరనిర్మాణ కార్యాచరణలో మనమందరం ఒకే కుటుంబంగా, ఒకే జనతగా జాతిగా పాల్గొని పాటుపడదామని ప్రతిన చేదాము.



"ఏయ్ ఏయ్! మనం చెయ్యాల్సింది ఈ బంధాలు విప్పెయ్యడంతప్ప బిగించడంకాదు!"

ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
52/53 జహంగీర్ వీధి మద్రాసు. 1.
టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా సంస్థ అధినేతలు— హెర్క్యులిస్, ఎలిప్స్ సైకిళ్లు బ్రాంప్టన్ సైకిల్ ఫిట్టింగ్స్ తయారీదార్లు—ట్యూబ్ ప్రొడక్ట్స్ ఆఫ్ ఇండియా— ట్రూవెల్ ఇ ఆర్ డబ్ల్యు స్టీల్ ట్యూబ్స్ తయారీదార్లు — ది రైట్ సాడిల్స్ ఆఫ్ ఇండియా — టి ఐ డైమండ్ చైన్ లిమిటెడ్ — ఎ ఐ మిల్లర్ లిమిటెడ్.
డిస్ట్రిబ్యూటర్లు: టి. ఐ. ఎమ్ సేల్స్ లిమిటెడ్ కలకత్తా – మద్రాసు – బొంబాయి – ఢిల్లీ – గౌహతి – లక్నో – నాగపూర్ – సికింద్రాబాదు.

డాక్టరు అగుటకు!
మీ తీరిక వేళలలో పోస్టుద్వారా హోమియోపతి నేర్చుకొని, M.D.H డిప్లొమా ఇండియాలోని టాప్ కాలేజినుండి పొందండి. వివరములకొరకు ప్రాస్పెక్టస్ ఉచితంగా వెంటనే పొందండి.
INDO HOMOEO COLLEGE,
Gol Bagh, (H-7) Amritsar.

వర్షాకాలము.
జాగ్రత్త! ఈ కాలంలో గొడుగులు, తరిమెన పోట్లు, చిత్తడి, జబ్బులు, అయాసము, తురుపులు, కాళ్ళపుండ్లు నిండుగా వుంటుంది.
అయినా కూడా, మీరు సఫీ వానాకాలములో క్రమంగా వాడి, చర్మవ్యాధులనుండి మిమ్ము రక్షించుకోండి.
SAFI
మీ రక్తమును సుభ్రపరిచి, జీర్ణశక్తిని క్రమపరిచి, మీకు ఆరోగ్యము, ఉత్సాహము, తేజస్సు నిచ్చును.

ఫిల్లు-కాన్పూరు-పాట్నా

KAMADHENU CATTLE FOOD
SUPER FINE FEED MIXTURE
- A well balanced homogenous diet for cows and buffalos
- Increases milk yield and also its duration
- Promotes health & healthy breeding
- The best cattle food available in the market at economic prices
- Suitable feed for piggery

Processed and Packed by
RAMAKRISHNA PULVERISING INDUSTRIES
114-G-1, Trichy Road, COIMBATORE-1.

ఒక మధుర సంభాషణ

'అబ్బే .. అబ్బే ... ఏమీభయంలేదు"
'నీవు ఏడవనంటే క్యాడ్‌బరీస్ చాక్‌లెట్ ఇస్తా"
"అయితే డాక్టరుగారూ పిల్లలకు చాక్‌లెట్లు మంచివేనా?"
"ఎందుకు కావు... చాక్‌లెట్లు చాలా పుష్టికరమైనవి"
"క్యాడ్‌బరీస్ చాక్‌లెట్‌లో కోకో పాలు, వంచదార. వుంటాయి. ఈ మూడూ కూడా చాలా మంచివి"
ఎవరికో ఈ రుచికరమైన చాక్‌లెట్ నీకు బాగా గెలుచు లేని ఆడుకోవడానికి తగినంత శక్తిని యిస్తుంది"
'మీరు చాలా మంచి డాక్టరు,'
అయితే నేను మరో మూడు కొనాలి' మరో మూడు?"
అవును ఒకటి తీసి తమ్మునికి ఒకటి మా వారికి ఒకటి నాకూ"
క్యాడ్‌బరీస్ చాక్‌లెట్...
మిఠాయిని మించినది ఆహారము

క్యాడ్‌బరీ అనగా శ్రేష్ఠమైనది
క్యాడ్‌బరీస్ చాక్‌లెట్ మీకూ మీ కుటుంబానికీ మంచిది

మెజారిటీ మైనరిటీ వర్గాలమన్న భావంపోతేనే జాతీయ సమైక్యత

ఢిల్లీ సమావేశం వివిధపక్షాలవారి సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 13: కాంగ్రెస్ అధ్వర్యంలోని జాతీయ సమైక్యతా సమితి సభ్యులు నేడిక్కడ జాతీయ సమైక్యతా సమస్యపై ప్రముఖ కాంగ్రెసేతర, స్వతంత్ర నాయకులతో చర్చించటానికి సమావేశమయ్యారు.

సమావేశం ప్రధాని నివాసగృహంలో జరిగింది. శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షత వహించారు. సమావేశంలో శ్రీ సెహలూ కూడా పాల్గొన్నారు. ఈ సమస్యపై నిన్న ముఖ్యమంత్రులు చేసిన నిర్ణయాలను సమితి పరిశీలించింది. అల్పసంఖ్యాకులకు వుద్యోగాలు, విద్యా సౌకర్యాలు కలిగించే ప్రత్యేక అంశాలను పరిశీలించటానికి సభ్యులు తిరిగి సెప్టెంబర్ 9న సమావేశం కావటానికి అంగీకరించారు.

సమావేశం ఆరుగంటలు సాగింది. సమావేశంలో పాల్గొన్న స్వతంత్రులు, ఆచార్య జె. బి. కృపలానీ, డా॥ హెచ్. ఎన్. కుంజ్రూ, శ్రీ ఫ్రాంక్ అంథోని.

ఇద్దరు కమ్యూనిస్టు నాయకులు, ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ, డా॥ జడ్. ఎ. అహ్మద్ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొనటానికి అంగీకరించిన పి.ఎస్.పి. నాయకులు, శ్రీయుతులు అశోక్ మెహతా, గంగాశరణ్ సిన్హాలు హాజరు కాలేక పోయారు.

సమావేశంయొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, కాంగ్రెసు సర్వ కార్యదర్శి, శ్రీ సదీఖ్ అలీ, నేటిచర్చల ఫలితంగా సమైక్యతా సమస్యను పర్యవసానాలు, పార్టీ వివక్షతలు లేని మార్గంలో పరిష్కరించటానికి సర్వపక్షాల సహకారం అవసరమని ఒక వప్పందానికి రాగలిగామని పత్రికా విలేఖరులకు తెల్పారు.

సమావేశంలో పంజాబీ సుబాసమస్య తదితర ప్రత్యేక సమస్యలను కాని మాస్టర్ తారాసింగ్ చేయనున్న నిరాహారదీక్షనుగూర్చి కాని చర్చించలేదని శ్రీ సాదిక్ అలీ తెల్పారు. సమావేశానికి కమ్యూనిస్టు ప్రతినిధులను ఆహ్వానించి, జనసంఘ సభ్యులను పిలువకపోవటంలోని అంతర్యం తెల్పవలసిందిగా ఒక విలేఖరి కోరారు. లౌకిక పద్ధతిలో సమ్మేళనం కల వారందరికీ ఆహ్వానాలందించామని వారు తెల్పారు.

సమైక్యతాసంఘం తరఫున ప్రకటన వెలువడింది. దేశంలోని ప్రజలు అల్ప సంఖ్యాకులు, అధికసంఖ్యాకులు అనే తేడాతో అలోచించటం మానుకుంటానో భారత సాంఘిక, రాజకీయ, ఆర్థిక జీవనానికి సామాన్యపోరుడు పునాదిగా ఏవాడు నిలబడుతాడో ఆ జాతే పరిస్థితులు ఆదర్శప్రాయమైన విశిష్ట రూపం దాలుస్తాయని ప్రకటన తెల్పింది. ఆరోజు వచ్చేంతవరకు, నోన్నత ప్రత్యేక సమస్యలు, ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వున్నదని, అందుకు సత్వరం పూనుకోవాలని ప్రకటన తెల్పింది.

హిమాలయ శోభ చిత్రీకరణ

స్విట్జర్లాండ్‌నుండి చలన చిత్ర ప్రతినిధిబృందం రాక

బొంబాయి, ఆగస్టు 13: హిమాలయ పర్వతప్రాంతాల సహజ సౌందర్యాన్ని, ఆ ప్రాంతప్రజల జీవనము, అభివృద్ధి ప్రణాళికలు మున్నగు వియాలనూ చిత్రీకరించటానికి ఒక స్విస్ చలన చిత్ర బృందం నేడు బొంబాయిచేరింది. నలుగురు సభ్యులుగల ఈ బృందం నేపాలులో ఉండే రమాసాలలోనూ చలన చిత్రాలు తీసుకోవటానికి నేపాల్ ప్రభుత్వం అనుమతించింది. శ్రీనోయెల్ విల్ హెమ్ నాయకత్వానగల ఈ బృందంలో శ్రీ క్రిస్టియన్ ఆర్డర్ హాంప్ (ఇంజనీర్) శ్రీ గుస్టోవ్ (సాంకేతిక సహాయకుడు) శ్రీ గుడాల్ఫ్‌లు ఉన్నారు.

పంజాబీ సిక్కు ఐక్యత దేశానికి శ్రీరామ రక్ష

దీక్ష ప్రారంభానికి ముందు తారాసింగ్ తుది అభ్యర్థన

అమృత్‌సర్, ఆగస్టు 13: పంజాబ్‌లోని హిందువులు సిక్కులు తమ వైషమ్యాలను ఎస్మరించి సమైక్యం కావాలని ఆగస్టు 15 నుండి పంజాబీ సుబా సాధనా ప్రయత్నంలో అమరణనిరశనదీక్ష ప్రారంభించనున్న మాస్టర్ తారాసింగ్ నేడు విజ్ఞప్తిచేశారు.

హిందువులు సిక్కులు సమైక్యతాపథమును వివరిస్తూ 'ప్రతికి ఉండగా సాధించలేని ఈ సమైక్యతను నా మరణంతో నైనా సాధించగలిగితే ఆత్మశాంతి లభిస్తుంది' అని శ్రీ తారాసింగ్ అన్నారు.

రెండునెలలలో దీక్ష ప్రారంభించనున్న శ్రీ తారాసింగ్ తిరుపన్నాలంలో ఉన్నారు. చాలవరకూ ఆయా పండ్లు, నీరు మాత్రమే తీసుకుంటున్నారు. రోజుకు రెండు చపాతీలు తింటూ ఉప్పునీరు అధికంగా స్వీకరిస్తున్నారు. శ్రీ తారాసింగ్ వయస్సు 77 సంవత్సరాలు.

తారాసింగ్ దీక్ష ప్రారంభించనున్న స్వర్ణాలయంలోని కోటక్యూ కుటీరానికి అనుచరులు రంగులు వేస్తున్నారు. గృహంలో ఒక పురోహితుడు మంత్రోచ్చారణ సల్పుతున్నాడు.

ఆగస్టు 15 తెల్లవారు ఝామున 4 గంటలకు శ్రీ తారాసింగ్ నిద్రలేచి స్నానంచేసి ప్రార్థనలు చేస్తారు. తరువాత కుటీరంలోకి వెళ్ళి ఒకమతి సభలో ప్రసంగించి ఉదయం ఎనిమిది గంటలకు దీక్ష ప్రారంభిస్తారు.

స్వర్ణదేవాలయానికి మైలుదూరంలో గల ఒక ప్రదేశంలో ఆనాడే స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కాంగ్రెసువాదులు ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభలో పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ పాల్గొంటారు.

రాజీనామాచేసి అకాలీలు కాంగ్రెస్‌లో ప్రవేశం

లూథియానా, ఆగస్టు 13: అకాలీదళపు జాతీయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అందునుండి రాజీనామా చేసిన 150 మంది అకాలీలు లూథియానాలో కాంగ్రెస్‌లో చేరే సంకల్పాన్ని వెల్లడించారు. వీరికి పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ లాంఛనంగా స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ కైరాన్ పంజాబ్‌లో శాంతి భద్రతలకు భంగం రానీయదని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వంతో సహకరించే పత్రికలకు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన వార్తా ప్రచురణలపై ఆంక్షలు తొలగిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

రాజగోపాలాచారి విజ్ఞప్తి

చండీఘర్, ఆగస్టు 13: మాస్టర్ తారాసింగ్ కొలనిర్మాణం లేకుండా దీక్షపూనటానికి చేసుకున్న నిర్ణయాన్ని మార్చి ఒకనిర్దిష్ట కాలంవరకూ మాత్రమే దీక్ష పూనవలసిందని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారి నేడు విజ్ఞప్తి చేశారు.

తారాసింగ్‌తో అశోక మెహతా

జలంధర్, ఆగస్టు 13: అఖిలభారత ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా తాము రేపు మాస్టర్ తారాసింగ్‌ను కలుసుకోబోతున్నామని నేడిక్కడ విలేకరులకు తెల్పారు. తాము మధ్యవర్తిత్వం వహించాలనుకోనేందుకుగాను శ్రీ తారాసింగ్‌ను కలుసుకోవలసిందిగా ఉభయవర్గాలను సుహృద్భావం సాధించటమే తమ లక్ష్యమనీ, పరిస్థితి మరీ ఊరకుండదగినట్లుగా లేదనీ శ్రీ అశోక్ మెహతా అన్నారు. అమృత్‌సర్‌లో ఉండగా తాము జనసంఘ అధ్యక్షుడు కాట్రెసెన్ కేశబ్ చంద్రను కూడ కలుసుకోనవచ్చునని ఆయన సూచించారు.

తారాసింగ్ అధ్యర్థనపై తాము ఆయనను కలుసుకోవలోతున్నామనీ ఆ తరువాత ప్రత్యేకంగా నివేదించదగిన దేదైనా ఉంటే ప్రధాని నెహ్రూను కూడ కలుసుకోవగలమనీ అన్నారు.

ఇల్లరికం రమ్మన్న మామపై కోపంతో అల్లుని మళ్ళీ పెళ్ళి

ఆరోపణల త్రోసివేత; హైకోర్టులో ముద్దాయి శిక్ష రద్దు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 13. భార్య బ్రతికి వుండగా వివాహమయి భర్త జీవించియున్న మరొక స్త్రీని వివాహమాడే వ్యక్తి భారతీయ శిక్షాస్మృతి 494 ప్రకారం శిక్షార్హుడేనా కాదా అనే సమస్య గతి సప్తాహంనాడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీ సంజీవరావుగారు ఒక క్రిమినల్ కేసులో యిచ్చిన తీర్పులో పరిశీలనకు వచ్చింది.

కేసు వివరాలు యివి:- ముద్దాయి మర్రపు సత్యనారాయణ బొబ్బిలి తాలూకా నరసింహులు పేట గ్రామంలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. తెనిధిర్తి మహాలక్ష్మమ్మ అనే మరొక స్త్రీని వివాహమాడినాడని ఆరోపిస్తూ సత్యనారాయణ భార్య నారాయణమ్మ కేసు దాఖలు చేసింది. భార్యాభర్తలిద్దరూ కొప్పల వెలమకులానికి చెందినవారు. ఈకులం పునర్వివాహాన్ని సమ్మతిస్తుంది. ముద్దాయి తన మొదటి మామగారిమీద కోపంతో మహాలక్ష్మమ్మను పెళ్ళి చేసుకొన్నాడు.

ముద్దాయి తాను పునర్వివాహం చేసుకోలేదనీ, మామగారు కోరినవిధంగా ఇల్లరికి అల్లుడవటానికి ఒప్పుకోనందున తనపై ఈ కేసు అన్యాయంగా ఆరోపించ బడిందని వాదించాడు.

పార్వతీపురం మొదటి తరగతి మేజస్ట్రేటు ఈ కేసును విచారించి తీర్పు నొబుతూ ప్రాసిక్యూషన్‌వారి సాక్ష్యం వల్ల రెండవసారి వివాహమయినట్లు తేలిందని, శిక్షాస్మృతి 494 సెక్షన్ క్రింద ముద్దాయి నేరస్థుడేనని నిర్ణయించి 5 నెలల కఠినశిక్షనూ, 100 ల జరిమానా విధించాడు.

విశాఖపట్టణం అదనపు సెషన్స్‌జడ్జి నేరాన్ని ధృవపరుస్తూ కఠినశిక్షను 2 నెలలు, జరిమానా గ 20 లు తగ్గించారు. ముద్దాయి హైకోర్టులో రివిజన్ దాఖలు చేశాడు.

రివిజన్‌ను అనుమతిస్తూ న్యాయమూర్తులు ఈ క్రింది విధంగా తీర్పు చెప్పారు.

హిందూ చట్టం ప్రకారం గాని, సాంప్రదాయ సిద్ధంగా కాని రెండవసారి వివాహం జరిగినట్లు వివాహం రుజువు చేయటం లేదు. బంధువులెవ్వరినీ అహ్వానించలేదు. మంత్రాలు చదివినట్లు లేదు. యివన్నీ లేకపోగా, పోనీ కనీసం వివాహానికిమామూలుగాచేసే యితర ఏర్పాట్లేమీ చేసినట్లు కూడా కనపడదు. అంతేకాక మహాలక్ష్మమ్మకు యిదివరకేవివాహమయింది. ఆ మొదటి భర్తనుంచి విడాకులు పొందినట్లు రుజువు కాలేదు. మొదటిభార్య బ్రతికున్నదనే కారణంతప్ప, ఇతరత్రా సక్రమమయిన వివాహం చేసుకుంటే రెండవ పెళ్ళికానే నేరం చేసినట్లు అవుతుంది. ఈ కేసులో అదేమీ కనపడదు.

రాష్ట్రపతికి తిరిగి అస్వస్థత

పయంలేదని వైద్యుల వెలడి

న్యూఢిల్లీ, ఆగస్టు 13: ఇటీవలి బుగ్గతినుండి పంత్రప్రకరంగా కోలుకుంటున్న రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేటి హాయంత్రం వాంతిచేసుకున్నారు. తినిన ఆహారం వాంతిలో వెళ్ళిపోయింది. అయితే నెత్తురు పడలేదు. ఆ తరువాత ఆయనకు 102.4 డిగ్రీల జ్వరం వచ్చిందని ఈ సందర్భంగా వెలువడిన పత్రికా ప్రకటన వెల్లడించింది.

రాష్ట్రపతిని వైద్యులు క్షుణంగా పరీక్షచేసి ఆందోళన పడవలసిన పొసరం లేదని అభిప్రాయపడినట్లు పత్రికా ప్రకటన తెలియ చేసింది. అయినప్పటికీ రాష్ట్రపతి స్వంత వైద్యులు డాక్టర్ టి. ఎం. చెనర్జీ, డా॥ ఆర్. శరన్‌లను పాట్నానుండి పిలిపిస్తున్నారు. డాక్టర్ రఘునాథ్ శరన్ నేటిరాత్రి 11.35 గంటలకు ఒక భారత విమానదళానికి చెందిన డకోటాలో పాట్నానుండి ఢిల్లీకి బయలుదేరారు. అస్వస్థతగా ఉన్నందున డాక్టర్ చెనర్జీ బయలుదేరలేక పోయారు.

జ్వరం నెమ్మదించినట్లు వైద్యుల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 14: రాష్ట్రపతి గతరాత్రి సుఖనిద్ర పొందినట్లు నేటి ఉదయం 6 గంటలకు వెలువడిన పత్రికా ప్రకటన వివరించింది. నేటి ఉదయం జ్వరం 99.6 డిగ్రీలకు తగ్గింది. రాష్ట్రపతి సాధారణ పరిస్థితి సంతృప్తికరంగా ఉంది. మళ్ళీ వాంతులు రాలేదు.

సంజీవరెడ్డికి సెలవు

హైదరాబాద్, ఆగస్టు 12: రాష్ట్ర శాసనసభలో శ్రీ పి. వి. రాజేశ్వరరావు ప్రతిపాదించిన తీర్మానంపై సభాపతి శ్రీ అయ్యంగారు కాశీశ్వరరావు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి (ఎం.ఎల్.ఎ) కి, శ్రీ వీరబసవ చిక్కారాయలు (ఎం.ఎల్.ఎ)కు సెలవు మంజూరు చేశారు.

డీలక్స్ బస్సులలో పత్రికల సరఫరా

స్వాతంత్ర్య దినోత్సవ బహుమతిగా రవాణాసంస్థ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 12: ఆగస్టు 15వ తేదీనుండీ డీలక్స్ బస్సులలో ప్రయాణం చేసేవారికి ప్రచారంలో ఉన్న పత్రికలు కొన్ని చదువుకొనటానికి అందుబాటులో ఉంచాలని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ నిర్ణయించింది. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా దీని ఏర్పాటు రోడ్డురవాణా సంస్థ ప్రవేశపెడుతున్నది. దూరప్రయాణాలు చేసేవారికి వినోదం జనించకుండా ప్రయాణం ఆహ్లాదకరంగా సాగేటందుకు ఈ పదతి ప్రవేశపెడుతున్నారు

ప్రతి డీలక్స్ బస్సు కండక్టర్ వద్ద 16 పత్రికలు ఉంటాయి. ఈ పత్రికలను ప్రయాణకాలంలో కండక్టర్ నుండి ప్రయాణికులు తీసుకోవచ్చు.

ప్రస్తుతం హైదరాబాదునుండి అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నిజామ్‌సాగర్, నాగార్జునసాగర్, బషీరాబాద్, విజయవాడ, ఏలూరు, గుంటూరుల మధ్య డీలక్స్ బస్సులు నడుస్తున్నాయి. కాలక్రమాన గుంటూరు కొవ్వూరు డీలక్స్ బస్సులలోకూడ ఈ పత్రికల ప్రవేశపెడతారు.

ఫ్రాన్స్‌నుంచి భారత్‌కు సప్లై

టూలన్, (దక్షిణ ఫ్రాన్స్) ఆగస్టు 13 జలాంతర్గాముల విధ్వంసానికి గాను ఫ్రాన్స్‌లో తయారైన కొత్త విమాన దళం (310) రేపు భారతప్రభుత్వానికి అప్పగిస్తారు. ఈదళం, భారతి విమానవాహక నౌక 'విక్రాంత్'పై ఆగస్టు 18వ భారతదేశానికి బయలుదేరుతుంది.

'కాశ్మీర్ సమస్య తేలితే ఏ తగాదా ఉండదు'

పాకిస్తాన్ అధ్యక్షుని హామీ: భారత దేశం తమకు గొప్ప పొరుగు దేశమని స్తుతి

కరాచీ, ఆగస్టు 14. పాకిస్తానకు పొరుగునఉన్న గొప్పదేశంగా భారతదేశాన్ని అయూబ్ ఖాన్ వర్ణించారు. భారతదేశంతో శాంతి నెల్పరచుకోవడం ఆ శాంతిఅనేది గౌరవప్రదంగా వుండటం తమ ఆశయమని పాకిస్తాన్ స్వాతంత్ర్యోత్సవ సందర్భంలో నేటిరాత్రి చేసిన రేడియో ప్రసంగంలో శ్రీ అయూబ్ ఖాన్ తెలిపారు ఇంకా అందులో ఇలా పేర్కొన్నారు.

"మన గొప్ప పొరుగుదేశమైన భారతదేశంతో హుందాతనంతో కూడిన ఏదో విధమయిన ఒక వప్పందాన్ని కుదుర్చుకోవాలనే నానిరంతర ప్రయత్నం. కాశ్మీర్ సమస్య పరిష్కారమయితే ఉభయ దేశాలమధ్య శాంతిదద్దాలు వెంపొందవచ్చునని నా దృఢవిశ్వాసం. కాశ్మీరు పరిష్కారమయినా వాకిస్తాన్ ప్రజలకు కజ్జా పెట్టుకుంటూనే వుంటుందని శ్రీ నెహ్రూ సందేహం. కాని ఆయన అనుమానానికి ఎక్కడా ఆస్కారం లేదు. మాకు కావలసింది గౌరవప్రదమయిన శాంతి.'

"పాకిస్తాన్ పై ఈ అర్థరహితమయిన ఆరోపణలు గురించి విజ్ఞులయిన వారందరూ పరిశీలించాలి. అలా జరిగితే వారకు ఉభయ దేశాల ప్రజలు పరస్పర అవిశ్వాసంతో ద్వేషంతో, నితిమితమై పోగలరు."

"క్షణక్షణం పెరిగిపోతున్న భారత ప్రమాదంనుంచి తెరుకోణలు వహించేందుకు మేము ఎప్పుడయినా కాస్త సైనికశక్తిని పెంపొందించునని సమాసంగా వుండాలని ప్రయత్నిస్తే ఇదంతా తమమీద ప్రయోగించేందుకేనని భారతనాయకులు పెద్దపెట్టున గోల మొదలెడుతున్నారు. ఇదంతా పాకిస్తాన్‌పై ప్రపంచ ప్రజలలో ద్వేషం రేకెత్తించడానికేనని నాఅభిప్రాయం."

"భారత నాయకులు రాజకీయ రంగంలో అడుతున్న ఈ నాటకాలు ఉభయులకు చాలా ప్రమాదకరమని నేను హెచ్చరిస్తున్నాను. వారుచేసే అసత్య ఆరోపణలు వారయినా నమ్ముతున్నారా? అని నా ప్రశ్న."

"ఇంతకూ అసలు సంగతేమిటంటే భారతి నాయకత్వం కాశ్మీరు సమస్యను పరిష్కరించి మాతో శాంతిస్నేహాలు పలుపుకోవాలని కోరుకోవడంలేదు. హామీలన్నీ బుట్టదాఖలు చేయడమే వారి లక్ష్యం. ఇవన్నీ కప్పివేసుకు నేందుకుగాను వారు ఈ ఆరోపణలు చేస్తున్నారు."

"ఆఫ్‌గనిస్తాన్ మన పొరుగున గల ముస్లిం దేశం. ఈ 20వ శతాబ్దంలో కాబూల్ పరిపాలకులు తమ సామ్రాజ్యాన్ని విస్తరింపజేసుకోవాలని చూస్తున్నారు అంగుకే పాకిస్తానులో ఆంతరంగికంగా విద్రోహములూను తయారుచేసి కార్యకలాపాలు సాగిస్తున్నారు తమ ఆత్మలను డబ్బుకు అమ్ముకునే హీనులు దేశంలో లేకపోలేదు. వీరిమద్దతుతోనే కాబూల్ దొరలు సైన్యంతో సహా తరుచు చొరబడుతున్నారు ఇరాన్, పాకిస్తాన్, ఆఫ్‌గనిస్తాన్ వంటి దేశాలచుట్టూ మహాశక్తివంతమయిన రాజ్యాలున్నాయి. కనుక ఈ చిన్న వాటిగతి ఏమవుతుందో చరిత్రను ఒక్కసారి చూడమని కాబూల్ పాలకులను కోరుతున్నాను. ఈ మూడూ కూడబలుక్కుని స్నేహంగా వుండి పరస్పర భద్రతకు తగుచర్యలు తీసుకోవాలి ఆఫ్‌గనిస్తాన్ తనవైఖరిని అవిధంగా మార్చుకోకపోతే, ప్రపంచ పరిహద్దులను, యావచ్ఛక్తినీ వినియోగించి రక్షించుకోగలం. అదే మన వ్యర్థకం'

గోపాలకు శిక్ష ఖాయం

కేరళ హైకోర్టు తీర్పు

ఎర్నాకులం, ఆగస్టు 13: ఒక పోలీసు అధికారిపై అక్రమ ఆరోపణచేసి పరువు నష్టం గావించినందుకు గాను లోక్‌సభ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్‌కు ఆలెప్పీ సబ్ డివిజనల్ మేజస్ట్రేటు విధించిన శిక్షను హైకోర్టు ఖాయపరచి పునర్విచారణ దరఖాస్తును త్రోసిపుచ్చింది.

మున్నార్ తోట కార్మికులపై కాల్పులు చేయడానికి శ్రీ వి. మరియార్ పుత్తెం అనే పోలీసు అధికారితోటయజమానులవద్ద లంచం పుచ్చుకున్నాడని శ్రీ గోపాలన్ ఒకసభలో ఆరోపించారు దానిపై ఆఅధికారి మేజస్ట్రేటు కోర్టులో పరువునష్టందావా వేశాడు. మేజస్ట్రేటు విచారించి, రు 500 జుల్మానా లేక 6 నెలల విడిక్షైదు అని భవించాలని తీర్పునిచ్చారు.

శ్రీ గోపాలన్ జుల్మానా కట్టివేసి సెషన్సుకు అప్పీలు చేయగా అక్కడ కూడా పోయింది. హైకోర్టు డివిజన్ బెంచుకూడా త్రోసిపుచ్చింది

స్వార్థపరుల స్వయోన్నతికి అవకాశ మివ్వని రాజ్యాంగం

రూపొందించేందుకు అయూబ్ ఖాన్ కృషి

కరాచీ, అక్టోబరు 13: స్వార్థపరులు స్వయోన్నతికి సులువుగా వినియోగించుకొనరాని రాజ్యాంగాన్ని రూపొందించేందుకే తాము నిరంతరం కృషిచేస్తున్నట్లు అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడుఅన్నారు.

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంలో దేశానికి ఒక సందేశంఇస్తూ అయూబ్ ఖాన్ ఇట్లా అన్నారు: పాకిస్తాన్ ఏర్పడినప్పటినుంచీ, ప్రభుత్వ అధ్వర్యంలోనుండి చివరివారు దేశాన్ని ఎన్నివిధాల తప్పుదారులు పట్టిస్తూవచ్చారో నేను గమనిస్తూనే వున్నాను. నేనుఅధికారం వహించినతర్వాత ఈ మూడేండ్లలో నేనుకజరిగిన లోపాలు ఇంకెన్నో నాకు తెలిశాయి. అందుచేతనే మనకు ఒక కొత్త రాజ్యాంగం కావాలని భావించాను. మన జాతి స్వభావానికీ, దేశ పరిస్థితులకూ, అనుగుణమై అందరికీ సులభగ్రాహ్యమై, ఆచరణయోగ్యమై వుండేటటువంటి రాజ్యాంగం మనకు వుండాలి. మన ఆలోచనలు, చేతలు ఇస్లాం సిద్ధాంతాలమీద ఆధారపడి వుండేటందుకు అదిదోహదంకావాలి. స్వార్థపరులు స్వీయోన్నతికి దానిని సులభంగా వినియోగించుకునే సావకాశం వుండరాదు. అటువంటి రాజ్యాంగాన్ని రూపొందించటానికి నేను నిరంతరం కృషి చేస్తున్నాను.

కౌలుదార్ల రక్షణ బిల్లు

శాసనసభ ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 11: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఇవాళ సాయంత్రము వ్యవసాయ కౌలుదార్ల సంరక్షణ సవరణబిల్లును ఆమోదించారు.

ఈ బిల్లుద్వారా పటాస్కరీ తీర్పు ననుసరించి మదరాసునుండి ఆంధ్రకు బదిలీ అయిన ప్రాంతాలలో 1960 సం॥ల వ్యవసాయ కౌలుదార్ల చట్టమును మరో సంవత్సరంపాటు పొడిగించారు. ఆచట చట్టము వ్యవధి ఈ సంవత్సరం సెప్టెంబరు 26 తో తీరిపోతున్నది. సమగ్రమైన శాసనము చేయదలచి నీని వ్యవధిని ఎప్పటికప్పుడు పొడిగించుకుంటూ వస్తున్నారు.

లైబేరియన్‌షిప్ పరీక్షఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 12: 1961 వ సంవత్సరం జూలై నెలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్వహించిన లైబ్రేరియన్‌షిప్ పరీక్షలో ఈ క్రింది నెంబర్గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ఒకటవడివిజను: నెం. 3. కె. పి. డానియెల్.

రెండవడివిజను: 2 4 14 17 18 22 23 24 27.

మూడవడివిజను: 1 5 6 8 10 11 12 15 19 20 21 25 26 28 29.

టౌన్‌హాం పద్ధతి అమలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 11: ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ పటాభి రామారావు ముఖ్యమంత్రి పట్టాన శ్రీ స్వర్ణ వేమయ్యకు సమాధానముగా పరిపాలనలో 'టౌన్‌హాం' పద్ధతి అమలు చేయవలెనని ప్రభుత్వము 1959 డిసెంబరు 26 న జారీ చేసిందనీ, ఇంతవరకు ఈ సందర్భంలో 17 శాఖాధిపతులు కార్యాలయాలు పర్యవేక్షింపబడినవనీ, పౌరుల సంఘములవారు ఈ పద్ధతి ప్రవేశపెట్టాలని చేసిన సూచనను ప్రభుత్వము అమలు చేసినదనీ, పరిపాలనలో సామరస్యము పెంచడానికే దీని వుద్దేశ్యమనీ అన్నారు. కొన్ని కార్యాలయములు సూచనలే చేసి పేస్తున్నారు తమ ఆత్మలను డబ్బుకు అమ్ముకునే హీనులు దేశంలో లేకపోలేదు. వీరిమద్దతుతోనే కాబూల్ దొరలు సైన్యంతో సహా తరుచు చొరబడుతున్నారు ఇరాన్, పాకిస్తాన్, ఆఫ్‌గనిస్తాన్ వంటి దేశాలచుట్టూ మహాశక్తివంతమయిన రాజ్యాలున్నాయి. కనుక ఈ చిన్నవాటిగతి ఏమవుతుందో చరిత్రను ఒక్కసారి చూడమని కాబూల్ పాలకులను కోరుతున్నాను. ఈ మూడూ కూడబలుక్కుని స్నేహంగా వుండి పరస్పర భద్రతకు తగుచర్యలు తీసుకోవాలి ఆఫ్‌గనిస్తాన్ తనవైఖరిని అవిధంగా మార్చుకోకపోతే, ప్రపంచ పరిహద్దులను, యావచ్ఛక్తినీ వినియోగించి రక్షించుకోగలం. అదే మన వ్యర్థకం'

ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల పేర్లు

మద్రాసు, ఆగస్టు 12: వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థిత్వం కోరుతూ అర్జీలు దాఖలుచేసిన వారి పేర్లలో కిందిమార్పులు కలవు.

కడపజిల్లా రాజంపేట నియోజకవర్గంలో అర్జీ వేసినది అరవ అమ్ముయ్యకోడు, ఆరెం అన్నయ్య, ప్రజామోర పత్రికా సంపాదకుడు.

చిత్తూరుజిల్లా పుంగనూరు నియోజకవర్గానికి అర్జీ వేసినది శ్రీ బి. రామిరెడ్డికోడు, శ్రీ బాలనాయని మునిరెడ్డి జిల్లాపరిషత్తు సభ్యులు.

పార్లమెంటుకు శ్రీ చాందా పోటీ

హైదరాబాద్, ఆగస్టు 10: మూడవ ఆర్థిక విచారణసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. కె. చాందా అస్సాంలోని సిల్చార్ నియోజకవర్గమునుండి పార్లమెంటుకు పోటీ చేస్తానని తెలుస్తున్నది.

ఉస్మానియా సిబ్బంది పదర్శనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 13: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పనిచేసే వారు దాదాపు అయిదువందలమంది 11వ తేదీన విశ్వవిద్యాలయం ఆవరణలో ప్రదర్శనము జరిపి కోర్కెల దినము పాటించారు.

విశ్వవిద్యాలయం మంజూరుసంఘం అధ్యక్షుడు శ్రీ బి. ఎన్. మహదేవ్ సింగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. గోవిందాచారి, నాయకత్వమున జరిగిన ఈ ప్రదర్శనము సిండికేటు తాలూకు ఆర్థిక సంఘం సమావేశము జరుగుతున్న ఆర్ట్సు కళాశాల భవనముపద్ద ముగిసింది. ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రెడ్డి నివాదాలు చేస్తున్న ప్రదర్శకులను కలుసుకొని వారి కోర్కెలను సానుభూతితో పరిశీలిస్తామని హామీయిచ్చారు.

మునిసిపల్ మార్కెట్ల నిర్మాణం

భీమునిపట్నం, మేడిచర్ల సంఘాల అభ్యర్థన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 13: భీమునిపట్నం మునిసిపాలిటీ రెండు మార్కెట్ల నిర్మాణానికిగాను రు. 30,000 లు ఋణముగా మంజూరు చేయవలసిందని రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది.

మేడిచర్ల మునిసిపాలిటీ మార్కెట్ నిర్మాణానికి రు. 5000 లు అప్పుగా మంజూరు చేయమని రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

ఆంధ్రప్రదేశ్ చేనేతశాఖ డైరెక్టరు పదవీ విరమణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 13: ఆంధ్రప్రదేశ్ చేనేతశాఖ డైరెక్టరు శ్రీ యం. గోపాలరావు పదవీ విరమణకుముందు శెలవుపెట్టారు.

వాణిజ్య పరిశ్రమలశాఖ స్పెషల్ డైరెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి చేనేతశాఖ డైరెక్టరుగా వుంటారు.

రాష్ట్రపతికి తిరిగి అస్వస్థత

పయంలేదని వైద్యుల వెలడి

న్యూఢిల్లీ, ఆగస్టు 13: ఇటీవలి బుగ్గతినుండి పంత్రప్రకరంగా కోలుకుంటున్న రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేటి హాయంత్రం వాంతిచేసుకున్నారు. తినిన ఆహారం వాంతిలో వెళ్ళిపోయింది. అయితే నెత్తురు పడలేదు. ఆ తరువాత ఆయనకు 102.4 డిగ్రీల జ్వరం వచ్చిందని ఈ సందర్భంగా వెలువడిన పత్రికా ప్రకటన వెల్లడించింది.

రాష్ట్రపతిని వైద్యులు క్షుణంగా పరీక్షచేసి ఆందోళన పడవలసిన పొసరం లేదని అభిప్రాయపడినట్లు పత్రికా ప్రకటన తెలియ చేసింది. అయినప్పటికీ రాష్ట్రపతి స్వంత వైద్యులు డాక్టర్ టి. ఎం. చెనర్జీ, డా॥ ఆర్. శరన్‌లను పాట్నానుండి పిలిపిస్తున్నారు. డాక్టర్ రఘునాథ్ శరన్ నేటిరాత్రి 11.35 గంటలకు ఒక భారత విమానదళానికి చెందిన డకోటాలో పాట్నానుండి ఢిల్లీకి బయలుదేరారు. అస్వస్థతగా ఉన్నందున డాక్టర్ చెనర్జీ బయలుదేరలేక పోయారు.

జ్వరం నెమ్మదించినట్లు వైద్యుల ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 14: రాష్ట్రపతి గతరాత్రి సుఖనిద్ర పొందినట్లు నేటి ఉదయం 6 గంటలకు వెలువడిన పత్రికా ప్రకటన వివరించింది. నేటి ఉదయం జ్వరం 99.6 డిగ్రీలకు తగ్గింది. రాష్ట్రపతి సాధారణ పరిస్థితి సంతృప్తికరంగా ఉంది. మళ్ళీ

శేఖర్ జ్యూలర్స్

బంగారు నగలు, వజ్రములు, తాపిన నగలు చిత్రపు నగిషీ పని గల వెండి సామగ్రి కొందుటకు నమ్మకమైన షాపు.

39, నేతాజీ సుబాస్‌చంద్రబోస్ రోడ్, మద్రాసు-1. ఫోన్ నెంబరు P C 3898

సుఖజీవిత సేవ

భారత "స్త్రీశక్తి మహిమ" మన దేశస్థుల పాటి లేనిదానికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు

ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ, ప్రమేహరోగ నివారిణి. భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మ నిచ్చు అద్భుత సంజీవ - మేహరోగ నివారిణ సూనె, జేయ్యము.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,
5/22 మేల్ మాయిల్, (P. O.) N. A. Dt. (S. India.)

ఎవెలా

ఫ్లాష్ లైట్ బ్యాటరీలు
టార్చిలు మరియు బల్బులు

నొప్పులను పోగొట్టుకొనుటకు

సారిడన్ వేసుకోండి



ఒకే ఒక బిళ్ల చాలును
ఒక బిళ్ల వెం 13 నయా పైసలు

సారిడన్ నొప్పులకు వెంటనే ఉపశమనము కలిగిస్తుంది. అది మూడు విధములుగా పని చేస్తుంది. నొప్పిని పోగొట్టుతుంది, నేదదేరుస్తుంది, నవోత్సాహము కలిగిస్తుంది. తలనొప్పి, ఒళ్లనొప్పి, పంటినొప్పి, జ్వరముగా ఉండుట. మామూలు అస్వస్థతలు మొదలగు వాటికి సారిడన్ వేసుకోండి. అది త్వరితముగా, నిరపాయముగా మరియు నిశ్చయముగా ఉపశమనము యిస్తుంది. ఒక బిళ్ల పెద్దవారికి పూర్తి మోతాదు. పిల్లలకు ½ నుండి ¼ బిళ్ల చాలును. 'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు : వాల్టాస్ లిమిటెడ్

WT-VT 2000

ప్రాంతీయ భాషలలో శాస్త్ర పదజాలం

(5 వ పేజి తరువాయి)

యూరపియన్ భాషలకు ఉమ్మడి శాస్త్ర పరిభాష లేదు.

అండర్ గ్రాడ్యుయేట్ దశలో పదజాలం ప్రాంతీయ భాషలలోనే ఉండాలి. శాస్త్ర పరిభాష ఆంగ్లంలో ఉండాలి ఈ రెండు పరిభాషలు కొన్ని సంవత్సరాల వరకూ అవసరము అవుతాయి. ఎందువల్లనంటే కళాశాల విద్యాదశలో పాఠ్యగ్రంథాలు ప్రాంతీయ భాషలలోనో, ఆంగ్లంలోనో అవసరమవుతాయి. ఇది స్థానికభాషల అభివృద్ధికి పరోక్షంగా తోడ్పడుతుంది.

పాఠశాల విద్యాదశలో మాతృభాషలో విద్యాభ్యాసం చేయడంవల్ల కలిగే విశేష ప్రయోజనం దృష్ట్యా ప్రధానమైన ప్రాంతీయ భాషలలో పేర్కొన శాస్త్ర పరిభాషను రూపొందించడం జరిగింది. నిపుణులు, కార్మికులు, వృత్తి మేస్త్రీలకుశిక్షణ, ప్రాంతీయ భాషలో సునాయాసంగా గరపవచ్చును. విజ్ఞానశాస్త్రం బహుళ ప్రచారంలోకి తేవడానికి ప్రాంతీయ భాషే ఉత్తమ సాధనం. వైజ్ఞానికయుగంలో విజ్ఞానశాస్త్ర విషయాలను నెల్లడించడానికి చాలినంత పదజాలం లేకపోతే ఆ భాషయొక్క శక్తి, విలువ రెండూ తగ్గుతాయి

భారతదేశంలో మార్గదర్శక కృషి

ఈవిషయంలో దేశంలోని అనేక సంస్థలూ, ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖకు చెందిన కేంద్ర హిందీ డైరెక్టరు కార్యాలయం ప్రశంసనీయమైన కృషిని నిర్వహించాయి. హయ్యర్, సెకండరీ విద్యాదశ వరకూ అవసరమయిన పారిభాషిక పదకోశాలు దాదాపు విజ్ఞానశాస్త్రానికి సంబంధించిన అన్ని విషయాలను గురించి దాదాపుగా పూర్తి అయ్యాయి. మనస్సుటికి యింకా చేయవలసినది ఎంతో ఉంది. అండర్ గ్రాడ్యుయేట్ దశ వరకూ అవసరమైన పారిభాషిక పదాలను మార్చడమే కాక విజ్ఞానశాస్త్రాన్ని బహుళ ప్రచారంలోకి తేవడానికి ఇంతవరకు జరిగిన కృషికి తుదిరూపం ఇచ్చి, కొత్త పారిభాషిక పదాలను వాడుకలోకి తేవడానికి ప్రయత్నించాలి.

పాఠ్యగ్రంథాల సమస్య దీనితో ముడిపడి ఉన్నది. పాఠశాల విద్యలో వైజ్ఞానికశాస్త్రం విషయంలో ప్రమాణీకరించబడిన పాఠ్యగ్రంథాల తయారీకి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అందుకు యోగ్యులైన రచయితలు శాస్త్రవేత్తలు, పాఠశాలలు, కళాశాలల అధ్యాపకులును జాతీయ ప్రాతిపదికపై ప్రమాణీకరించబడిన పాఠ్యగ్రంథాల తయారీకి ఆహ్వానించాలి. ఆ గ్రంథాలను వివిధ ప్రాంతీయభాషలలోకి అనువదించుకోవచ్చును.

విజ్ఞానశాస్త్రానికి సంబంధించిన పారిభాషికపదాలను భారతీయ భాషలలో రూపొందించడానికి, సలహా లివ్వడానికి, హిందీలో ప్రమాణబద్ధమైన పారిభాషిక పదాలను రూపొందించడానికి, భారతీయ భాషలలోని పారిభాషికపదాలను సమన్వయపరచడానికి, యీ కొత్త పరిభాష రూపొందడానికి, వాడుకలోకి రావడానికి మధ్య ఎక్కువ కాలం వృథా కాకుండా చూడడానికి, భారత ప్రభుత్వం కేంద్ర శాస్త్ర పరిభాషా సంఘాన్ని నెలకొల్పారు.

సాంకేతికపదాలకు హిందీ పర్యాయ పదాలను రూపొందించేటప్పుడు ఆచరణ సాధ్యమైనంతవరకూ వీలైనన్ని ప్రాంతీయ భాషలకు చెందిన సమానపదాలను అర్థం చేసుకుండా ఉండేలాగ తీసుకోవాలి. వివిధ భాషల వ్యాకరణ సూత్రాలకు భంగకరంగా ఉండకుండా ఉండేందుకు కొన్ని పదాలను యదాతథంగా తీసుకోవాలి. కొత్త హిందీ పదాలను సృష్టించేటప్పుడు ప్రస్తుతం వాడుకలో ఉన్న ఇంగ్లీషు పదాలను దృష్టిలో పెట్టుకోవాలి. సముచితమయిన ఆంగ్ల పదాలను తీసుకున్నందువల్ల భాష అభివృద్ధి చెందుతుంది. కొత్తమాటలను సృష్టించరాదు.

కొత్తగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో వైజ్ఞానిక పరిభాషను అభివృద్ధిచేయడం ఉజ్జ్వలమైన యత్నంగా భావించి శాస్త్రపులోభివృద్ధి, భావాభివృద్ధికి సంబంధించిన ప్రభావం దానిమీద ఉంటుందని గుర్తించాలి. సృజనాత్మకమూ, మహోజ్జ్వలమైన కృషిగా దానిని భావించాలి గాని శాశ్వతత్వాన్ని కల్పించాలన్న ధోరణిలో ఆ కృషి కొనసాగరాదు. వర్తమానం, సమీప భవిష్యత్తులో విజ్ఞానశాస్త్ర బోధనను సుగమం చేసేట్టుగా ఉండాలి. దేశంలో విజ్ఞానశాస్త్రం పట్ల అభిరుచి రోజురోజుకూ పెరిగేటందుకు అది దోహదకారి కావాలి.

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Regd)

పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును

డా. పిళ్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు

19, దక్షిణ మాడావీధి, మైలాపూరు, మద్రాసు-4. Phone : 71354 | బ్రాంచి: 7, సారంగపాణి కోవిల తూర్పువీధి, కుంభకోణం.

అన్ని మందుల షాపులలోను దొరుకును.

"మానవత్వపు మరుగోన్నత విలువలను ప్రపంచాని కెలుగెత్తి చాటిన బౌద్ధ ధర్మ సమ్మిళితమైన మహత్తర చారిత్రక గాథ"

తాయ్ ఇన్ఫర్మేషన్ సర్వీసు వారి

అంగుళిమాల

(పూర్తి రంగుల చిత్రం)

* భరత్‌భూషణ్ * నిమ్మి * జీవన్ * అనితాగుహ * ఉల్లాస్

దర్శకత్వం: విజయభట్

ది 17-8-61 గురువారం నుండి
విజయవాడ - శేష్‌మహల్‌లో

—శ్రీ కృష్ణా పిక్చర్సు విడుదల

ఆగస్టు పదిహేనవ తేదీన

స్వారంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

భారతదేశం సౌభాగ్యదేశం కావాలనని మన మందరం కలిసి యీ పవిత్రదిన మున ప్రమాణం స్వీకరించాలి!

సిండికేట్ బ్యాంకు

ది కెనరా ఇండస్ట్రియల్ & బ్యాంకింగ్ సిండికేట్ లిమిటెడ్,
రిజిస్టర్డు ఆఫీస్ : ఉడిపి. (మైసూరు స్టేట్)
(స్థాపితము - 1925)



జండు వారి

ముందడుగులు మరియు దీర్ఘ అంగలు

అత్యావశ్యకమైన వారికి అత్యంతగుణకరమైన ఔషధములను నిర్మించుటలో నిస్సందేహనవి.

కొత్త అగత్యతలకున్ను ఉత్తేజిత అభివృద్ధికిన్ను దినదిన ప్రవర్ధమాన మగుచున్నది.

ఈ మార్కును చీటీపై వెదుకుము.

జండు ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్
గోఖలె రోడ్, సౌత్, బొంబాయి-28.

యవ్వన ప్రాంగణంలో అడుగు పెట్టినప్పుడు...

....లోటివారి కంటే అందంగా వుండాలని వుంటుంది. ఆశా ఫేసు పౌడర్ మీకు అటువంటి అందం చేకూర్చగలదు. ఇది పరిమళముతో కూడి అనేక రంగులలో లభించును.

ఆశా

ఫేసు పౌడర్

సోల్ డిస్ట్రిబ్యూటర్సు :
మెస్సర్స్. జె. ఎల్. హారిసన్, నవ లండన్ హౌస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బెల్వార్డ్ స్టేట్, బొంబాయి-1

Pratibha-50-19 ret

11వ. వార్షికోత్సవసందర్భమున సగర్వముగా సమర్పించు చిత్రములు



బాలాజీ పిక్చర్స్
భారత స్వాతంత్ర్యసమరగాథ

ది భారత్ పిక్చర్స్
(స్థాపకులు, కీ. శే. జి. కృష్ణయ్యంగార్)
విజయవాడ-3, గుంటకల్.

మహోన్నత లక్ష్యం

పంచవర్ష ప్రణాళికలు ప్రజాభ్యుదయానికి ప్రాతిపదికలు. కాబట్టి అన్ని తరగతుల ప్రజలు వాటి ప్రాముఖ్యతను గుర్తెరిగి వాటి అమలులో పాల్గొని తద్వారా విభిన్న అభివృద్ధి రంగాలలో తలపెట్టిన బృహత్తర లక్ష్యాలను సాధించడం అవసరం.

ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన రెండు ప్రణాళికలు ఏమి సాధించాయి?

రాష్ట్రానికి గర్వకారణమైన నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణం శీఘ్రగతిని కొనసాగుతున్నది. ఆనకట్ట రాతిపని దాదాపు మూడింట ఒకవంతు పూర్తయింది. ఇంకా అనేక ఇతర భారీ, మధ్యరకం, చిన్నరకం నీటి పారుదల పథకాల పని పూర్తి అయింది లేదా పూర్తి కావచ్చింది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరుగుతూ ఉంది. రెండవ ప్రణాళిక ఆరంభంలో రాష్ట్రంలో 700 గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సౌకర్యం ఉండగా ఇప్పుడు 3,281 గ్రామాలకు ఈ సౌకర్యం విస్తరించినది. ఎగువ సీలేరు ప్రాజెక్టు, శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు పనులు పూర్తయినప్పుడు రాష్ట్రంలో విద్యుదుత్పాదన శక్తి మరింత హెచ్చుతుంది.

నల్లగొండ జిల్లాలో అత్యుత్తమగ్రామంగా పరిగణింపబడిన ముంగోడు గ్రామంలో కొత్తగా నిర్మించిన త్రాగునీటి బావి

ఆహార ధాన్యాల ఉత్పత్తి ద్వితీయ ప్రణాళికా రంభంలో 55.37 లక్షల టన్నులుండగా ఇప్పుడు65.54లక్షల టన్నులకు పెరిగింది.

సుమారు 220.68 మంది ప్రజలు నివసిస్తున్న 352 బ్లాకులలో యీనాడు సమాజాభివృద్ధికార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నది. పంచాయతీ రాజ్య పథకం ప్రవేశపెట్టబడిన తరువాత ఇప్పుడు రాష్ట్రంలో 293 బ్లాకులలో పంచాయితీ సమితులు, ఇరవై జిల్లాలలోనూ జిల్లా పరిషత్తులు పని చేస్తున్నాయి. దీనితో ప్రజాస్వామిక వికేంద్రీకరణలో ఒక ముఖ్యఘట్టం ఆరంభమైంది.

అన్నిరకాల విద్యాసంస్థల సంఖ్య గణనీయంగా పెరిగింది. 6 - 11 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలకొరకు నిర్బంధ ప్రాథమిక విద్యాపథకం గత జూన్ 1 వ తేదీనుంచి అమలు జరుగుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన ప్రణాళికలు సాధించిన విజయాలలో ఇవి కొన్ని మాత్రమే. ప్రస్తుత ప్రణాళికలో రు. 305 కోట్ల ఖర్చుతో మనం మహోన్నతమైన లక్ష్యాలను తలపెట్టాము. మన మందరమూ ఏకదీక్షతో కృషి సల్పినట్లయితే ఈ లక్ష్యాలను అవశ్యం సాధించి తీరుతాము.

సమాచార పౌర సంబంధములశాఖ, ఆంధ్రప్రదేశ్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...

విజయా పిక్చర్సు

గాంధీనగర్, విజయవాడ.3. బ్రాంచి..గుంటకల్.

విజయవంతముగా ఇచ్చుటకు ప్రదర్శింపబడుతూంది

విజయా వారి జగదేకవీరుని కథ

డైరెక్షన్.....కె. వి. రెడ్డి, B.Sc (HONS)

పద్మినీ పిక్చర్సువారి త్వరలో విడుదల మహేశ్వరీ వారి

రాజి చెన్నమ్మ (తెలుగు) బి.సరోజాదేవి.. ఎం.వి.రాజమ్మ..రాజకుమార్ డైరెక్షన్... టి.ఆర్.పంతులు

అమూల్య కానుక (తెలుగు) పద్మిని.. ఎం.వి.రాజమ్మ

1961-62 సంవత్సరములలో మా రాబోవు తెలుగు చిత్రములు.....

విజయా వారి **గుండమ్మకథ** డైరెక్షన్ కె.కామేశ్వరరావు	ఏ.వి.యం. వారి ప్రొడక్షన్ నెం.43 భానుమతి, జానకి, రంగారావు. డైరెక్షన్.. కృష్ణన్.పంజు	మురుగన్ వారి ప్రొడక్షన్ నెం,1 డైరెక్షన్.. త్రిలోక చందర్
జి.కె. ప్రొడక్షన్స్ వారి ? శివాజీ గణేశన్..జెమిని గణేశన్..సావిత్రి డైరెక్షన్.... ఎ. భీమ్‌సింగ్	పద్మిని పిక్చర్సు వారి ప్రొడక్షన్ నెం 23 డైరెక్షన్... టి.ఆర్.పంతులు	పద్మిని పిక్చర్సు వారి ప్రొడక్షన్ నెం. 25 డైరెక్షన్... టి.ఆర్. పంతులు
యన్.ఏ.టి. వారి **అల్లూరి సీతారామరాజు** నిర్మాత నందమూరి త్రివిక్రమరావు	యన్.ఏ.టి. వారి **శ్రీరామ పాదుక** నిర్మాత నందమూరి త్రివిక్రమరావు	పద్మశ్రీ వారి ? నాగేశ్వరరావు.. రేలంగి.సావిత్రి డైరెక్షన్... పి పుల్లయ్య

రాయలసీమకు మాత్రమే

యన్.ఏ.టి. వారి **గులేబకావలి కథ** నిర్మాత నందమూరి త్రివిక్రమరావు

భాస్కర్ వారి **మోహినీ రుక్మాంగద** జమున.. బాలయ్య డైరెక్షన్... త్రికాశరావు..

హిందీ చిత్రములు

ఎ.వి.యం.వారి **ఛాయా** అశాపరేఖ్, సునీల్ దత్ డైరెక్షన్.. ప్రాణ్‌కేశ్ ముఖర్జి సంగీతం.. సలిల్ చౌదరి	రాజకమల్ కళామందిర్ వారి **ఫూల్ అర్ కల్యాణ్** పిల్లలచిత్రములలో ఉత్తమమైనదిగా ప్రధానమంత్రి రజతపతకమును పొందినది డైరెక్షన్.. రామ్ గుజాపే
రాజకమల్ కళామందిర్ **శకుంతల** (టెక్నికలర్) సంధ్య..శాంతారామ్ డైరెక్షన్...శాంతారాం	రామ్స్ ప్రొడక్షన్సువారి **జ్వాలా**. టెక్నికలర్.. మధుబాల. సునీల్ దత్ డైరెక్షన్... ఎం.వి.రామన్ సంగీతం.. శంకర్.జైకిషన్
వాసు ప్రొడక్షన్సు వారి **ఝూలా** వైజయంతి మాల..సునీల్ దత్ డైరెక్షన్... శంకర్	చంద్రామూవీస్ వారి **బహుదూరీయా** వైజయంతి మాలా, రాజ్‌కపూర్ డైరెక్షన్...నందలాల్..జస్వంతలాల్..

ఉక్కు

భారత

పారిశ్రామిక

అభ్యున్నతికి

మూలసాధనం

దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం మీకు ఎక్కువగా భవనాలు, వంతెనల నిర్మాణానికి, వ్యవసాయ సరుకరాల ఉత్పత్తికి, రైల్వేలకు స్లీపర్లు, ఫిష్‌ప్లేట్లు, చక్రాలను ఉత్పత్తిచేయడానికి ఉక్కును సరఫరా చేయగలదు.

ఇస్కాన్

ఇండియన్ స్టీల్‌వర్క్స్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిడ్.

సైమన్ - కార్వ్స్ లిమిటెడ్. ది వెల్మన్ స్మిత్ ఓవెన్ ఇంజనీరింగ్ కార్పొ. లిమిటెడ్. హెడ్ రైట్‌మన్ & కంపెనీ లిమిటెడ్. రేపీ & యునైటెడ్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్. ది సిమింట్‌డన్ కంపెనీ లిమిటెడ్. లోనీయేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (రగ్బీ) లిమిటెడ్. ది ఇంగ్లీష్ ఎలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్. ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్. అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (మాంచెస్టర్) లిమిటెడ్. నర్ విలియం అర్రో & కంపెనీ లిమిటెడ్. క్లీవ్‌లాండ్ బ్రిడ్జి & ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్. డార్మన్‌లాంగ్ (బ్రిడ్జి & ఇంజనీరింగ్) లిమిటెడ్. జోసెఫ్ పార్క్స్ & సన్ లిమిటెడ్. ఇస్కాన్ కేబుల్ గ్రూప్.

భారతదేశంలో పనిచేస్తున్న బ్రిటిష్ కంపెనీలు

ISCON 39-78



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Sambhu Prasad. Phone: Madras 2544 & 21747 Hyderabad 5703